ఆదృశ్యం చాల జుగుప్సాకరంగా ఉంది నేను లోపలకువెళ్ళి పేషెంట్లనుచూచి డాక్టరుతో చెప్పాను చూస్తానన్నారు కాని సరిగా వైద్యం చేయలేదు. ఆ టీచరు ఒక వంద రూపాయలు చెల్లించుకున్న తరువాత మాత్రమే వైద్యంజరిగింది ఈ విషయాలన్నీ మంత్రిగారికి లెటరులో వ్రాయడం జరిగింది. ఆ డాక్టరంటే అక్కడ చదువుకున్నవారిలో కూడ మంచి అభిప్రాయంలేదు. బార్ అసోషియేషన్ వంటివాటిలో ఫంక్షన్స్ జరిగితే అప్పుడప్పుడు డాక్టరును ఆహ్వానించడం కద్దు ఈయన వచ్చిన తరువాత యీాయన ప్రవర్తనచూచి ఫంక్షన్స్‌కు ఆ డాక్టరును ఆహ్వానిస్తే మేము ఫంక్షన్స్‌కు హాజరుకాము అని కొంతమంది లాయర్సు తెలియచేయడం జరిగింది. ఏ ఫంక్షనుకుకూడ వీరిని ఎవరూ ఆహ్వానించడంలేదు చదువుకున్నవారితోగాని, సామాన్య ప్రజలలోగాని యీాయనంటే ఉండే అభిప్రాయం అది ప్రభుత్వం అంగీకరించక పోవచ్చు కాని డి ఎం.ఓ. కూడ డాక్టరంటే దడుస్తున్నాడని చెప్పవలసి ఉ టుంది డి ఎం ఓ. ఎంక్వయిరీకివస్తే ఎంక్వయిరి అయిపోయిన తరువాత అయిపోయిందికదా లే పోదాం అని ఆయన చేయి పట్టుకొని తెసుకువెళ్ళాడు పిటీషనుదారులు అక్కడ ఉండగానే యీ ఘటన జరిగింది. దీనిని గురించి గట్టిచర్య తీసుకోవాలని కోరుతున్నామ ఇటీవల జరిగిన హత్యా కేసులో మాఫీ చేయడానికి యీ డాక్టరు పాత్రవహించి పనిచేస్తు న్నట్లు వినికిడి. వెంటనే యీాయనమీద చర్యతీసుకొని అక్కడనుంచి ట్రాన్స్ఫరు చేయించాలని కోరుతున్నాను

Sri Y Sivarama Prasad·- Dr. V. Gopalakrishna Murthy, L M P., Civil Assistant Surgeon has been working at Government Hospital, Narasapur, West Godavari District from 19th June 1961.

One Komanapalli Ananda Raju, put in a petition in December, 1963 in which it was alleged that his mother's sari caught fire while cooking, that she was taken to the house of the Medical Officer at 6-30 a. m. as she sustained severe burns, that she was taken to the hospital from there as per advice of the Medical Officer, that the Medical Officer attended the hospital at about 10 a.m. only and gave some injections and that on account of the delay made by the Medical Officer in giving treatment to her, she expired. On 18-12-63, the D. M. O. West Godavari was asked by the D.M.S. to conduct an enquiry

into the matter and send a report. The report of the D.M.O. is awaited.

Another representation was received from Nalli Suryakantamma, wife of Nalli Krishnamurthy of Sakinetipalli, Razole Taluk, East Godavari District on 17-3-1964, in which it was alleged that the dead body of Nalli Krishnamurthy was kept in the store-room of the dead bodies of the Government Hospital, that the Medical Officer was said to have taken Rs. 4,500/- for keeping it there for some days and to prepare a false document to the effect that a destitute by name Subbaiah was dead. On this also, the D.M.S. asked the D.M.O. West Godavari to enquire into the matter and send a report. The report of the D.M.O. is still awaited

The above two representations were received by the D.M.S. He took prompt action in asking the D.M.O. West Godavari to conduct enquiries and send reports. No representations have been received by Government in the matter.

On 24-3-64, the Chairman, Municipal Council, Narasapur, West Godavari District addressed the D.M S. demi-officially stating that the council passed a resolution No 595 dated 22-1-64 resolving to move for the transfer of the present Medical Officer of the Government Hospital, Narasapur and for posting of a substitute in his place.

The D.M.O. or the A.D.M O. West Godavari could not be contacted on phone by the D.M.S. to ascertain the present stage of enquiries on the representations referred to. The D.M S. will be asked to obtain the enquiry reports quickly and take suitable action as may be considered necessary.

Mr. Deputy Speaker:— Please instruct the officers to get reports early because Hon'ble Speaker felt that reply should be sent to the member concerned.

Sri Y. Sivarama Prasad:— The reports are awaited Sir.

Mr. Deputy Speaker :— Give instructions and take action accordingly.

శ్రీ వి సత్యనారాయణ — అధ్యక్షా, మునిసిపల్ కౌన్సిలు తీర్మానం కూడ ప్రభుత్వదృష్టికి వచ్చింది పైఅధికారుల నే ఆయన కంట్రోలు చేస్తున్నప్పుడు......

Mr. Deputy Speaker :— No discussion please.

re: the extension of the period of supply of Mohwa flower by the Excise Commissioner.

శ్రీ ఎ నారాయణరెడ్డి (బుగారం) —అధ్యక్షా, ఎక్సైజు కమీషనరుగారు నారాయణగూడ డిస్టిలరిలోకి 63–64 కి 1330 టన్నుల మోవాఫ్లవర్—విప్ప పువ్వు—అవసరంఉంటే నవంబరులో టెండరులు కాల్ ఫర్ చేశారు మన రాష్ట్రంలో విప్పపువ్వు తక్కువగా ఉన్నదని బయట రాష్ట్రాల నుంచి తేవడానికి టెండర్సు పిలిస్తేమూడు కంపెనీలు ఆఫర్ చేశాయి. అందులో ఒకకంపెనీకి టన్నుకు 439 రు లు చొప్పున కాంట్రాక్టు ఇవ్వబడింది మార్చి 31 వ తే 1964 కు సప్లయి చేయవలసిఉంది కాని మూడు మాసాలు ఎక్‌స్టెన్షన్ ఇచ్చారు, నవంబరు మాసం అవుటాఫ్ సీజను ఆ సీజనులో బయట రాష్ట్రాలనుంచి తేవాలంటే ఎక్కువ రేటు ఇవ్వవలసివస్తోంది వారికి మూడు మాసాలు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు ఇప్పుడు సీజను వచ్చింది కనుక టన్నుకు 250, 200 రు. లకు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారు కొంతమంది కంట్రాక్టరులు మూడు మాసాలు ఎక్స్‌టెన్షను ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి లక్షరూపాయలు నష్టంవస్తోంది. ఆ కాంట్రాక్టు వెంటనే కాన్సిలుచేసి, ఇప్పుడు తక్కువ ధరకు వస్తుంది కనుక ఆ ఎక్స్‌టెన్షను ఇవ్వకుండా ఆపుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri M. R Appa Rao :— Mr. Speaker, Sir, The Board of Revenue had called for tenders for the supply of Gulmohwa from outside the State for the year 1963–64 in the month of November 1963. Three tenders were received, details of which are as follows :

Name of the tenderer.	Quantity tendered in M. Tons.	Rate of M ton. Rs. nP.
1. Sri Kalva Suryanarayana & Co	1330	511-00
2. ,, Narsa Reddy & Co.	600	448-80
3. ,, Jayantilal Goel	300	441-00

Though the rate of Sri Jayantilal was the lowest, he had agreed to supply only 300 tons as against 1330 M. tons required by the Government Distillery, Narayanguda till the local flower was available from June 1964, Since the terms and conditions in respect of both the quantities and costs were not favourable, the Board called the three parties to negotiate with them with regard to the rate and quantity-out of the three, only Sri Kalva Suryanarayana and Sri Jayantilal approached the Board within the prescribed time and gave their revised terms. Sri Kalva Suryanarayana agreed to supply the entire quantity for Rs 439-00 per M. ton i e. at Rs. 2/- less than the lowest tender and promised to supply the entire quantity required. Sri Jayantilal also offered to supply the entire quantity at Rs. 441-00 per M. ton on certain conditions. The Board, therefore accepted the Kalva Suryanarayana's offer. According to the tender conditions the suppliers are required to supply half of the quantity i e. in this case 665 M. Ton by the end of February 1964 and the remaining of the end of March 1964. Sri Kalva Suryanarayana supplied about 598 tons by the end of February 1964 and applied for extension of time till the end of June 1964 for the following reasons :

(i) The General Manager, Government Distilleries is not in a position to pay the cost of Gulmohwa supplied so far for want of funds and it would be difficult for him to further supply mohwa flower as the money invested by him is locked up.

(ii) There is no sufficient accommodation or storage facilities at the Government Distilleries, Narayanguda to store the remaining mohwa flower.

(iii) There is adequate stock of gulmohwa with the General Manager which will suffice for the need of distillery till the end of September 1964 and the distillery will not undergo any loss if extension of time is given.

The Board satisfied itself that reasons 1 and 3 were correct. The Board felt that supply of gulmohva from the State is purely a seasonal-affair and the average supply from Telangana is only 52% of the guaranteed quantity. The Government Distilleries, Narayanguda uses rectified spirit and gulmohwa liquor for manufacture of potable country liquor. The supply position of the Government Power Alcohol Factory, Bodhan in respect of rectified spirit had become very acute and it was not possible even to get half the quantity from the Government Power Alcohol Factory, Bodhan. Since this would result in the consumption of gulmohwa going up and since there was every possibility that if rectified spirit is not supplied to the Government Distilleries Narayanguda, from other sources, the gulmohawa would hardly suffice for another 4 to 5 months. The Excise Commissioner decided after examining the case in great detail, that the present contractors should be given a chance to supply the remaining quantity also within a further period of three months. Calling fresh tenders woul have taken another five months for the new tenderers to supply the quantity as against the three months extension given by the Board. The rate also quoted by the new tenderers revealed that in certain districts like Adilabad and Karimnagar the rates are higher this year than those of last year and further the gulmohva from outside the State would be required in addition to the local flower.

In the above circumstances, the only course was to extend the tenure of supply rather than calling for fresh tenders to see that the distilleries do not run short of raw materials.

re: The Scholarships to the Backward class students of the Osmania College Hostel, Kurnool.

శ్రీ పి. సుబ్బయ్య — అధ్యక్షా. ఇది గౌరవనీయులైన మంత్రిగారు సాను భూతితో చూడవలసిన విషయం నల్భైమంది విద్యార్థులు కర్నూలు ఉస్మానియా కాలేజి హాస్టలులో స్కాలరు షిప్పులకై దరఖాస్తులు పెట్టుకున్నారు, వాటిని మంజూరుచేయలేదు. రేపు 30వ తారీఖు నుంచి వారు పరీక్షలకు కూర్చోవాలి హాస్టల్ dues clear చేస్తేనే కాని హాలుటికెట్లు ఇవ్వరు. మంత్రిగారు వెంటనే శ్రద్ధ తీసుకుని boakward classes కు సంబంధించిన funds release చేయాలి నేను ఆఫీసర్లను కలిసాను Backward classes; christians కు సంబంధించిన funds release కాలేదని చెప్పారు. ఈ funds release కాక, ఆ విద్యార్థులు examinations కు కూర్చోలేక పోయినట్లయితే ఆ విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంత బాధగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించి వారికి స్కాలర్ షిప్పులు మంజూరు చేయాలని కోరుతున్నాను రాష్ట్రం మొత్తంలో backward classes కు ఈ విధంగానే జరుగుతున్నదని తెలుస్తున్నది. మంత్రిగారు ఉచితరీతిగా స్టేటుమెంటు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

Shri M. R. Appa Rao :— Mr. Speaker, Sir, the details of the State scholarships (fresh, renewal and Revalidations) received from the students of the Osmania College, Kurnool in the Directorate of Social Welfare are given below :

Caste.	Fresh.			Renewals.			Revalidations		
	No. recd.	No. sanctioned by the Collector.	No rejected.	No. recd.	No. sanctioned.	No. rejected.	No. recd.	No sanctioned.	No. rejected.
Backward classes	135	15	120	3	3	—	—	—	—
Scheduled Castes and Tribes	29	19	10	4	4	—	2	2	—
Harijan converts	32	4	28	38	36	2	6	6	—
Total	196	38	158	45	43	2	8	8	

As the Collectors have been authorised by the Government to sanction all the State scholarships from the current year in G O. Ms. No 2522, Education (S.W) department, dated 26-9-1963, all the fresh applications received by the Director of Social Welfare have been forwarded to the Collector, Kurnool along with the applications of other institutions of Kurnool District, details of which are appended.

BACKWARD CLASSES AND HARIJAN CONVERTS ·

All the applications received could not be sanctioned by the Collector, Kurnool as the minimum of marks fixed for the sanction of scholarships to College students at 56% and 53% for backward classes and Harijan converts respectively taking into consideration the funds allotted to his district upto 17-3-1963, could not be secured by those who were not granted scholarships. On 26-3-1964, additional funds have been released as follows taking into consideration the additional funds sanctioned by Government and the demand received from all the districts :

Backward classes	2,008-31
Harijan converts	1,200-00

Ten scholarship applications of scheduled tribes and scheduled castes have been rejected by the Collector as the Government of India scholarships have been granted to those students by the Director of Social Welfare.

Renewal scholarships of 2 students have been rejected. One for the reason that the income of his parents exceeded the limited of Rs. 3,600/- per annum and the other as the candidate has failed in B.Sc. as no failures are allowed in Art-courses.

The details of allotment made to the district, caste-wise for the sanction of scholarships are given below:—

Scheduled tribes	7,000-00
Scheduled castes	35,560-00
Denotified tribes (R.S.S.)	4,390-00
Denotified Tribes (mid-Wifery)	700-00
Harijan Converts	12,700-00
Backward Classes	34,963-50
Backward Classes (Exam fees)	250-00
Total	95,563-50

Government of India scholarships.

The details of fresh and renewal proposals received for the sanction of Government of India scholarships from this College are given below :

Caste.	Fresh.			Renewals.		
	No. recd.	No. sanctioned.	No. rejected.	No. Recd.	No. sanctioned.	No. rejected.
Scheduled Castes and Scheduled tribes	28	28	—	6	6	—
Other backward classes economically poor)	108	7	101	1	1	—

As per the latest instructions of the Government of India vide letter No. 5-2-/63-Sch 4 dated 29-6-1964, Ministry of Education Scholarships in regard to economically poor students, shall be sanctioned subject to certain income limits i e. Rs. 2000/- per annum for all post matric courses of study except engineering and medicine where the income limit is Rs. 2,400/- per annum

During the current academic year 1963-64, a sum of Rs. 8 89 lakhs was spent on renewals out of the total allotment of Rs 13,29,800 out of the balance of Rs 4,40,700- a sum of Rs. 64,044/- has been spent for sanctioning scholarships to all denotified tribe applicants. The remaining amount of Rs. 3,76,656 was granted to the applicants who belong to income group of Rs. 30/- per month and below As the allotment was not sufficient to consider all the applications of Rs. 30/- per month group, sanctions were accorded in the order of merit (i.e. no. of marks scored by the students) as per Government of India instructions.

Such being the position, only 7 applicants of Osmania College, Kurnool who have come up within the criterion fixed, were sanctioned scholarships and six defective applications within Rs. 30/- income group are rejected and the rest 95 left out The reasons for rejection of the 6 applications are given below:

1. i Applicants have not singned on declaration form of the application form

   ii. parent's singnature not available.

2. Forwarding certificate not signed by the Principal.

3. and 4. Over-writings in the income certificate.

5. i. Overwriting in the income certificate.

   ii. Guardian's occupation and income particulars not furnished.

6. Conflicting income certificates by Tahsildar etc.

re: The increase of buses on Pulivendula Dorigallu Road.

శ్రీ సి బాలిరెడ్డి,— అధ్యక్షా, క్రింద మాకు నష్టం కలిగితే ఇక్కడైనా న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో call attention notice ఇస్తాము మంత్రి గారు అక్కడ జరిగినదానినే right అని అంటే లాభంఉండదు అనుకుంటాను. వేసవికాలం వచ్చింది. రాయలసీమలో పులివెందల అనేచోట గొప్పసంత జరుగుతుంది. పులివెందల నుంచి దొరిగల్లు పోయేరోడ్డు దాదాపు 16 మైళ్ళు బస్సు పోతోంది. దారిలో 20 పల్లెలున్నాయి ఇప్పుడు ఒకేబస్సు సాయంత్రం అక్కడ 5 గంటలకు బయలుదేరి వెడుతున్నది అనంతపురంజిల్లా నుంచికూడా చాలామంది పులివెందల వస్తూంటారు, కనీసం మరొకబస్సు మధ్యాహ్నం అక్కడ వుంటే సౌకర్యంగా వుంటుందని నేను చెప్పడమే కాకుండా ప్రజలందరు పిటిషన్ల ద్వారా కలెక్టరుగారికి ఆక్కడ బోర్డునకు విన్నవించుకున్నారు. నేను డి.వో వ్రాయడమే కాకుండా కలెక్టరుగారితో చెప్పుకున్నాను. ఆబస్సుమ ఫలానా వారికి ఇవ్వాలని కూడా నేను సిఫార్సుచేయడంలేదు. ఎవరికైనా ఇవ్వండి అక్కడవుండే నాన్ ఆఫీషియల్ మెంబరుకు కూడా విన్నవించుకున్నాను నేను కాంగ్రెస్ పార్టీ వాణి కాకపోయినా గాంధీ కాంగ్రెసు వాణ్ని, బస్సు ఇవ్వాలనికోరాను బసు ఓనర్లకు నష్టంఅంటున్నారు. ప్రజాసౌకర్యం ముఖ్యమా, బస్సు ఓనర్లకు నష్టంఅనేది ముఖ్యమా అని అడుగుతున్నాను మంత్రిగారు ప్రజల కోరికలను మన్నించి మధ్యాహ్నం బస్సు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

Sri B.V. Gurumurthy:– The hon' ble Member has sought to draw the attention of Government to the increase in the number of buses plying on Pulivendula - Dorigallu road in Cuddapah District.

There is no bus route like Pulivendula to Dorigallu as such. Pulivendula is in Cuddapah District and Dorigallu is in Anantapur District It may however be stated that two buses are authorised to run from Pulivendula to Ambakepalle which lies between Pulivendula to Dorigallu. Of these two buses one has been stopped for over one year and no one has applied even for a temporary permit to run a bus in its place. Further, the road condition between Anbakapalle and Dorigallu is reported to be unfit for bus traffic.

The Regional Transport Officer, Cuddapah inspected the route personally on 17-3-1964. The road is about 14 miles of

which 11 miles lie in Cuddapah District and the remaining 3 miles in Anantapur District. This road is intervened by a ghat through which no motorable road is in existence. Even Jeeps cannot go for more than two furlongs in that ghat and Dorigallu is still about 3 miles away from that point. Hence, the questson of opening a new route from Pulivendula to Dorigallu does not arise.

The Regional Transport Officer, Cuddapah appears to have contacted the Hon'ble Member at Pulivendula on 17-3-1964 and ascertained from him that his intention in giving this call attention notice is only to see that a portion of the route i e. from Pulivendula to Ambakapalle should be provided with one more bus in the morning or afternoon as both the buses that are running now on this portion are authorised to go to Ambakepalle in the evening and come back to Pulivendula the next morning

In this connection it may be pointed out that one Sri K Bali Reddy, Bus Owner, Muddanur who is running his bus on the route Palur to Pulivendula had applied to the Regional Transport Authority for extension upto Ambakapalle with afternoon timings. While the matter was under consideration, the Hon'ble Member addressed a D O Letter to the Collector, Cuddapah for sanction of one more bus to start from Pulivendula The proposal regarding variation was considered by the Regional Transport Authority, Cuddapah on 18-2-1964 and it was rejected on the ground that the sector Pulivendula to Ambakapalle of 8 miles, for which the variation was sought for is adequately served.

It is reported that Sri V. Ramireddy one of the operators on the sector has applied for revision of timings in respect of his bus APD. 986 and that proposal will be taken up by the Regional Transport Authority, shortly.

Statement by the Minister for Municipal Administration

re: The postponement of elections to all Municipalities in the State.

శ్రీ ఎ వెంకటరామయ్య — అధ్యక్షా, మామూలుగా తెలంగాణా ప్రాంతములోని సిటీమ్యునిసిపాలిటీలకు 1964 సంవత్సరము మేలోను, ఆంధ్ర ప్రాంతమున మ్యునిసిపల్ కౌన్సిళ్ళకు 1964 సంవత్సరపు జూన్‌లోను ఎన్నికలు జరపవలసి ఉన్నవి. ఏకీకృత జిల్లా మునిసిపాలిటీల బిల్లు ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ శాసనమండలి యొక్క జాయింటు సెలెక్టు కమిటీవారి పరిశీలనలో ఉంది అందులో పరిపాలనా వ్యవస్థ అధికారాలు మొదలైన వాటిల్లో పెద్దమార్పులు తలపెట్టబడినవి 1956 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ప్రాంతపుజిల్లా మ్యునిసిపాలిటీల చట్టము క్రింద, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మ్యునిసిపాలిటీ చట్టము క్రింద తెలంగాణా ప్రాంతములోని మ్యునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపినట్లయితే తెలంగాణా ప్రజలు ఏకీకృతజిల్లాలోని కొత్త నిబంధనల ప్రయోజనాలను వినియోగించుకోలేరని ప్రాంతీయసంఘాధ్యక్షులువ్యక్త ముచేశారు. అందువల్ల పంచాయతీ ఎన్నికల విషయములో చేసిన విధముగానే ఏకీకృత చట్టము చేసేటంత వరకు మ్యునిసిపాలిటీల ఎన్నికలు వాయిదావేయాలని ఆయన సూచించారు. అదే విధముగా ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘఅధ్యక్షుల మండలి కూడ పురపాలక సంఘముల ఎన్నికలను క్రొత్త ఏకీకృత చట్టము క్రిందనే జరపవలసినదని ప్రభుత్వాన్ని కోరుటకు 27-1-64 తేదీన తీర్మానించినది. ఆంధ్రప్రాంతములో 81 పురపాలక సంఘముల ప్రస్తుత పదవీకాలము 30-6-64 తేదీన మిగతా పురపాలక సంఘముల పదవీకాలము ఆతరువాత అంతము అవుతుంది అదేవిధముగా తెలంగాణా ప్రాంతములో 14 మ్యునిసిపల్ కమిటీల పదవీకాలము 21-5-64 తేదీతో మిగతా వాటి పదవీకాలము ఆతరువాత అంతమగును. రాష్ట్రములోని వివిధ పురపాలక సంఘముల ఎన్నికలను వాయిదా వేసే సమస్యను ప్రభుత్వము పరిశీలించినది. ప్రస్తుతము సభవారి పరిశీలనలో ఉన్న ఏకీకృత మ్యునిసిపాలిటీలబిల్లు అమలులోకి వచ్చిన తరువాత ఎన్నికలను జరపడానికి వీలుపడేవరకు ఈ ఎన్నికలను వాయిదా వేయాలని నిశ్చయించబడింది. ఆప్రకారమే 30-6-64 తేదీన అంతమయ్యే పదవీకాలాన్ని 1920 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రాంతపు జిల్లా మ్యునిసిపాలిటీల చట్టము 8-1 (A) విభాగము క్రింద గరిష్టముగా అనుమతించతగిన 3 నెలల పాటు మొదలు పొడిగించాలని, అవసరమయితే ప్రభుత్వానికి ఏకీకృత మ్యునిసిపాలిటీ చట్టముక్రింద ఎన్నికలు జరుపుటకు అధికారమువచ్చే వరకు ఎన్నికలు వాయిదావేయాలని నిశ్చయించడము జరిగింది. తెలంగాణా ప్రాంతములోని

మ్యునిసిపల్ కమిటీల విషయములో కూడ ప్రభుత్వము క్రొత్త చట్టము క్రింద ఎన్నికలు జరిపించడానికి వీలు కలుగచేసే నిమిత్తము అవసరమైనంతకాలము ఈ కమిటీల పదవీకాలాన్ని పొడగించడానికి ప్రభుత్వము నిశ్చయించినది.

Mr. Deputy Speaker No discussion on that please.

Business of the House

శ్రీ తెన్నేటి విశ్వనాథం:– లేపరు మంత్రిగారు ఉండగా ఒక స్టేటుమెంటు విషయం అడిగాను. వివరాలు యిస్తాం అన్నారు.

Mr. Deputy Speaker:- Have you (addressing the Hon'ble Minister for Transport) given that statement - the statement that you said you will place on the Table of the House. Shri Sundarayya asked for copies of the Statement and you said you will place it on the Table of the House.

Sri B. V. Gurumurthi:- I have not said.

Mr. Deputy Speaker:- What does it do if it is not placed before 1-30 P.M. to-day. If you have already asked for copies, let copies come and let the Members have it

Sri B. V. Gurumurthy.- I have asked the Department and I will find out and let you know as soon as the papers are laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

The Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1961-62.

Sri A. C Subba Reddy.- Sir, I beg to lay on the Table under sub-section 1-A of Section 75 of the Electricity (Supply) Act, 1948 (Central Act 54 of 1948), a copy of the Administration Report of the Andhra Pradesh' State Electricity Board for the year 1961-62.

Mr. Deputy Speaker.- Report laid on the Table.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఇంత తొందరగా మా ముందు పెట్టారేమిటి?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి,— చాలా ఆలస్యం అయినది. అప్పుడు బోర్డు సెక్రటరీ, ఆఫీసర్ల క్రింద ఉండేది, ఈమారు non-official ను ప్రెసిడెంటుగా వేశాము. ఇక మీదట త్వరగా వస్తాయి.

Business of the House

శ్రీ వి విశ్వేశ్వరరావు.— మ్యునిసిపాలిటీల మంత్రిగారు ముఖ్యమైన ప్రకటన చేశారు శాసనసభ సమావేశం పూర్తయ్యే సందర్భంలో చేశారు ఈ రోజున ఇంటిగంటన్నరకు disburse అవుతాము మూడు నెలలు ఎన్నికలను పొడిగించామన్నారు అవసరమైతే ఏకీకృత మ్యునిసిపాలిటీ చట్టం అనుసరించి అవసరమైనంత కాలం పొడిగిస్తామన్నారు ప్రభుత్వం ఎంతకాలంలో చట్టం తీసుకవస్తుందో చెప్పకుండా ఆఖరురోజున మంత్రిగారు స్టేటుమెంటు చేశారు

Mr Deputy Speaker: As soon as possible.

శ్రీ వి విశ్వేశ్వరరావు — చర్చకు అవకాశం లేదు దీనిపై సభ్యులు అభిప్రాయం వెల్లడించడం అవసరం ఆఖరు రోజున ప్రకటన చేయటం సరియైనదా?

Mr Speaker·— Could you give some exact or possible date?

شری سلطان صلاح الدین اویسی (پتھرگٹھی) کیا اِس میں حیدر آباد کارپوریشن بھی شامل ہے ؟

శ్రీ ఎ వెంకటరామయ్యా:— ఇందులో కార్పొరేషన్ గురించి లేదు.

مسٹر ڈپٹی اسپیکر۔ اس میں مینوسپالٹیز کے بارے میں ہے کہ رہے ہیں-

శ్రీ ఎ వెంకటరామయ్యా:— ఇప్పుడు డేటు చెప్పాలంటే కష్టం. వచ్చే సెషనులో వస్తుంది గౌరవ సభ్యులు పాసు చేసిన తరువాత పెట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యా — అధ్యక్షా, మంత్రిగారు ఒక స్టేటుమెంటు యిస్తే ఆస్టేటుమెంటు మీద డిస్కషన్ చేయడానికి అవకాశం యధార్థంగా లేదు! కాని క్రిందటి తడవ చెన్నారెడ్డిగారు పంచాయతీ ఎన్నికలపైన స్టేటుమెంటు యిచ్చినప్పుడు డిస్కషనుకు అవకాశం ఇచ్చారు. అందుచేత దీనిపైనకూడా ఒకగంట చర్చకు అవకాశం యివ్వాలి

మిస్టర్ డిప్యూటీస్పీకరు: — ఇప్పుడు సమయం ఎక్కడుంది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యా — ఉన్నదానిలోనే చూడండి.

Mr. Deputy Speaker: He has said that he will take necessary action.

Shri Vavilala Gopalakrishnayya: They want to take the opportunity of time factor.

సుబ్బారెడ్డిగారు ఒకరిపోర్టు టేబులుమీద పెట్టారు. అది చాల పాతది. ఆల స్యానికి కారణం చెబుతూ అప్పుడు ఆఫీసర్లు ఉన్నారు కనుక అలస్యమయిందన్నారు అప్పుడైనా ఇప్పుడైనా ఆఫీసర్లే తయారుచేసేది శ్రీ జె.వి నరసింగరావు గారు కాదు. అందువల్ల ఆఫీసర్లను explanation అడగవలసిఉంది.

Mr Deputy Speaker: Well, I do not think we can have any discussion now. He has given the reasons for the delay and he has said that he will take necessary action against those that have... .

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య,— దీని మీద డిస్కషనుకి అవకాశం ఎప్పుడిస్తారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — అవసరమైతే జూలైలో చూస్తాం వ్రాసి ఇవ్వండి We will arrange it in the month of July or in the next session.

PAPERS LAID ON THE TABLE

Annual Report and Accounts of the A P. State Financial Corporation for the year ended 31-3-63 and the Audit Report for 1962-63.

The Minister for Industries (Dr. M. N. Lakshminarasayya):- I beg to lay on the Table under Section 38 (3) of the State Financial Corporations Act, 1951 a copy of the Annual report and Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year ended 31-3-1963 along with the Audit report of the Accountant General, Andhra Pradesh, on the working of the Andhra Pradesh State Financial Corporation for the year 1962-'63.

Mr. Deputy Speaker: Papers laid on the Table

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఇది ఇప్పుడు తీసుకొని రావడము చాల అన్యాయము. వారి బడ్జెటు స్పీచ్‌లో దీనిని గురించి mention చేయలేదు. నిన్న raise చేశాను మొన్న raise చేశాను. క్రిందటి సంవత్సరము raise చేశాను. Undertakings క్రింద దీనిని లెఖ్ఖకట్టలేదు. ఈ రిపోర్టులు చివరి

రోజున తీసుకొని వచ్చి discussion కు అవకాశము లేకుండా చేయడము న్యాయము కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఇప్పుడు ఏమి చేయమంటారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అది disallow చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker: How can it be disallowed?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — చివరిరోజున తీసుకొని వచ్చి పెడితే మాకు చర్చకు అవకాశం పోతోంది.

Mr. Deputy Speaker: Action will be taken against those reponsible for the delay in laying the papers.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆ action ఏమిటో చెబుతారా?

Mr. Deputy Speaker: ఆలస్యము కాకుండా వారికి instructions ఇచ్చే ఏర్పాటు చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— We are thankful to the Dy Speaker for his vigilance. మాకు అవకాశాన్ని ఎట్లా Create చేస్తారో చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— Discussion కు అవకాశము కావాలని కోరితే వచ్చే సెషన్‌లో ఏర్పాటు చేస్తాము.

Rules regulating the payment of conveyance Allowance to the councillors of the Municipal Corporation of Hyderabad:

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— అధ్యక్షా, 1955 సంవత్సరపు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 585వ సెక్షన్ యొక్క 3వ సబ్–సెక్షన్ అనుసరించి, అదే చట్టములోనే 174 సెక్షన్ యొక్క క్లాజు (హెచ్)తో చదువబడిన 585వ సెక్షన్‌లోని 2వ సబ్–సెక్షన్ క్రింద రూపొందించబడిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుల యొక్క కన్వేయన్సు అలవెన్సు చెల్లింపును క్రమబద్ధముచేయు నిబంధన ప్రతులను ఈ సభముందు మీ అనుమతితో పెట్టుచున్నాను.

Accounts of the A. P. Road Transport Corporation for the year 1962-63 and the Audit Report thereon.

The Minister for Labour and Transport (Sri B.V. Gurumurthy): I beg to lay on the Table a copy of the Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 1962-'63, as certified by the Accountant General, Andhra Pradesh, together with the Audit Report thereon, as required under sub-section (4) of section 33 of the Road Transport Corporation Act 64 of 1950.

Amendments to the Motor Vehicles Rules, 1956

Sri B. V. Gurumurthy: I beg to lay on the Table a copy of G O Ms No. 75, Home (Transport - I) Department, dated the 1?th January, '64 containing amendments to the Hyderabad Motor Vehicles Rules, 1956, as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act 4 of 1939).

Mr. Deputy Speaker:- Papers laid on the Table.

Presentation of the Fourth Report of the Committee on Estimates.

Sri T. V. Raghavulu:- I beg to present the Report of the Committee on Estimates (Fourth Report) on the Andhra Pradesh Mining Corporation Ltd.,

Mr. Deputy Speaker:- Report presented.

Government Bills

The Andhra Pradesh Appropriation Bill, 1964.

The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1964.

Sri K. Brahmananda Reddy:- Sir, I move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1964 be read a first time."

Sir, I also move :

"That the Andhra Pradesh Appropriation Bill No. 2 of 1964 be read a first time."

Mr. Deputy Speaker:– Motions moved.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అధ్యక్షా, బడ్జెటు చర్చల సందర్భములో అనేక విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము. సభ్యులు ఏమి చెప్పినా చూస్తాము అని అంటారు ఎందుకు ఈ ప్రశ్నలు అని ఒకసారి స్పీకర్ గారు అన్నారు, అవాళ ముఖ్యమంత్రిగారు ఇక్కడ వున్నారో లేదో, ఆ Remarkని విన్నారో లేదో తెలియదు. కనీసము వచ్చే బడ్జెటు సెషనుకయినా ఈ ధోరణిని మంత్రివర్గము మార్చుకొంటుందని ఆశిస్తున్నాను. చురుకుగా, జాప్యము లేకుండా పని చేయడము పైన ప్రభుత్వము యొక్క ప్రతిష్ట ఆధారపడి వుంటుంది. దానివల్ల అనేక దోషాలు పోతాయి. సూర్యరశ్మికి అనేక దోషాలు జబ్బులు కుదురునట్లే చురుకుతనము, తొందర అనే వేడికి ప్రభుత్వములో వున్న అనేక దోషాలు పోతాయి అని మనవి చేస్తున్నాను. Administrationకి సంబంధించిన ఏవో కమిటీలు వేస్తాము అని చెబుతున్నారు, ఇదివరకు అనేక కమిటీలను వేశారు. వాటి Recommendtions వున్నవి. వాటిని implement చేస్తున్నాము అని అన్నారు. 1962 మార్చిలో అలాగే చెప్పారు. 1963 మార్చిలో అలాగే చెప్పారు. 1964 మార్చిలో అలాగే చెబుతున్నారు. మేము ప్రశ్నలు వేస్తూ వున్నపుడు సరిగా 2 సంవత్సరాల క్రితము ఇచ్చిన జవాబులు ఇస్తూ వుండడముకన్న ఆలస్యము కాలేదు, తొందరగా చేస్తున్నాము అని చెప్పి మా అందరికి సంతృప్తి కలుగచేసినట్లయితే సంతోషిస్తాను. ఇక్కడ నవంబరు సెషన్‌లో కొన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వవలసివుండె, కాని ఇప్పుడయినా ఇచ్చిన జవాబులు ఏమి అంటే no information అని. ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే ఆమోదించరని నా ఆశ. ఆ విధముగా కొంచెము జాగ్రత్త పడడము అవసరము. Land revenue విషయంలో బ్రహ్మాండమైన చర్చలు జరిగినవి. సత్యాగ్రహము జరుగుతున్నది. ఈ రోజున అసెంబ్లీ ఎదుట సత్యాగ్రహము చేయడానికి 4గురు వచ్చారు. ఒకరు చాల ముసలివారు, ఆ వచ్చిన 4 గురిని 25 మంది కానిస్టేబుల్సు అడ్డవలసిన అగత్యము ఏమి వచ్చింది? ఏమైనా Law break చేస్తే arrest చేయండి. 25 కానిస్టేబుల్సు, 4, 5 సర్కిల్ ఇనస్పెక్టర్సు వారి టైము అంతా waste చేసుకొని ఎందుకు ఇక్కడకు రావాలి? మినిష్టర్లు యొక్క కార్లను అడ్డడానికి

వస్తే వెంటనే arrest చేయవచ్చు. ఆ arrest ను resist చేసేవారు ఎవ్వరూ వుండరు. Arrest చేయడానికి ఒక కాన్‌స్టేబుల్, ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ వుంటే చాలు. అవతల ఒక సైన్యము వస్తున్నట్లుగా వీరందరిని రెండు వరుసలలో నిల బెట్టడము ఎమీ బాగాలేదు. Foot paths పైన ఎవ్వరినీ నిలబడనివ్వరు. వికృతమైన కార్యము ప్రభుత్వమువారు నడిపిస్తున్నట్లయితే Foot paths పైన జనము చూడడానికి నిలబడతారు. Foot paths పైన నిలబడడానికి వీలులేదని అందరిని తరిమివేస్తున్నారు. ఇది అంతా Prohibited area అని Lawని Pass చేశారా? అదేమీలేదు. ఒక సత్యాగ్రహి తన చేతిలో వున్న కాగితాన్ని సైకిలు రిక్షావానికి ఇవ్వడానికి వెడుతూ వుంటే ఆ కాగితము రిక్షావానికి ఇస్తారేమో అని ముగ్గురు కాన్‌స్టేబుల్సు అతనిని అడ్డి ఇవతలకు లాగారు. సత్యాగ్రహి కానివ్వండి కానివ్వక పోనివ్వండి, ప్రభుత్వము Prohibit చేయనిillegal అని declare చేయని ఒక కాగితాన్ని రోడ్డుపైన పోయే వారికి ఇవ్వడములో ఏమి తప్పువుందో ఆలోచించాలి ఈ విధముగా land revenue కి సంబంధించిన సమస్యను పరిష్కారము చేసుకొంటున్నాము అని ముఖ్యమంత్రిగారు ఆలోచించినట్లయితే అది ప్రజల దురదృష్టమని మనవి చేస్తున్నాను. రెవెన్యూ డిమాండు సందర్భములో assessment ఎంత arrears ఎంత అని అంటే మంత్రిగారు జవాబు చెప్పలేక పోయారు ముఖ్యమంత్రిగారి జవాబులేదు. 1956-57లో 6 కోట్లు వసూలు చేస్తూ వుంటే ఈ సంవత్సరము 18 కోట్లవరకు భారము పడినది కదా! ఇందులో assessment ఎంత, arrears ఎంత అనేది తెలియదు. ఇందులో arrears ఎంత అంటే అంతా వుండవచ్చు. కొంతవుండవచ్చు Assessment ఎంత అంటే అంతా వుండవచ్చు కొంత వుండవచ్చు అనే మోస్తరుగాను land revenue బాగా హెచ్చు అయిపోయిందని ప్రజలు ఆందోళన చేస్తూ వుంటే ఏమీలేదు ప్రభుత్వానికి ఇంతకు తప్ప ఏమీరాదు అంటే ఎట్లా? ఇంతకంటె ఎక్కువ రాదని దేనిని బట్టి చెబుతారు? ఆ అంకెలు వారికే తెలియదు. Assessment ఎంతో తెలియదు, arrears ఎంతో తెలియదు 1956-57 లో వున్నది ఎంతో తెలియదు కొత్తయాక్టు క్రింద ఏ category క్రింద ఎంత land వుంది assessment ఎంత అంటే దానికి figures లేవు. ఇవన్నీ కొంతవరకు సర్దుకోవాలని మనవి చేస్తున్నాను సత్యాగ్రహులను ఈ విధముగా treat చేయడము వల్ల అది పరిష్కారము కాదని మనవి చేస్తున్నాను. రైతులు, ప్రజలు అందరిలోను అసంతృప్తి చాలా పెరిగిపోయి వుంది. ఈ పోలీసు సిబ్బంది కూడా సరిపోకపోతే మిలిటరీ

వారిని తీసుకొని వచ్చి కొంతవరకు అణచవచ్చు, కాని ఆ అణగబడ్డటు వంటిది వేసంగి కాలములో కన్పించకుండా, వర్షము వచ్చేసరికి బాగా పైకి లేచినగడ్డి మోస్తరుగా ప్రజల అసంతృప్తిని పోలీసువారిని ఉపయోగించి అడ్డగలము అనేది ఎప్పుడూ నమ్మవద్దని మనవి చేస్తున్నాను.

లాండ్ రెవెన్యూ విషయంలో చాలకాలం నుండి అనాగరికమైన పద్ధతి వుంది కాని మనం గమనించలేదు ఎట్టాచ్‌మెంట్ ఆఫ్ మూవబుల్స్ అనేది చాలా ప్రిమిటివ్ కోయిర్‌సివ్ మెథడ్ అని మనవి చేస్తున్నాను మిగిలిన దేశాలలో ఎలా వున్నా మన దేశంలో దీనిగురించి ఫ్రెష్‌థింకింగ్ చేయాలని మనవి చేస్తున్నాను. ఫస్ట్‌ఛార్జ్ లాండ్‌వుంది లాండ్‌వాల్యూలో పదోవంతు ఇరవయ్యోవంతు కంటె ఎక్కువగా బాకీ వుండదు. ఒకప్పుడు అంతకన్నా కూడా తక్కువే వుంటుంది. అందువల్ల పుస్తెలు లాక్కోవటం, పాలు ఇచ్చే ఆవులను తీసుకెళ్ళటం ఇతర వస్తువులను, మూవబుల్స్‌ను ఎట్టాచ్‌చేయటం మానుకోవాలి. ఇదివరకు మనం దీనికి అలవాటు పడ్డాము. బ్రిటిష్‌రైమ్‌లో పుట్టాము, పుట్టినప్పటినుండి అది చేస్తున్నాము, ఇదంతా సజావుగా వున్న వ్యవహారం అన్నట్లు. ఇది అనాగరికమైన పద్ధతిగా కన్పిస్తోంది. మలబార్ రెబిలియన్‌లో నాకు జ్ఞాపకం వుంది. ఇద్దరు సోల్జర్స్ మన వాడిని తీసుకెళ్ళి గోడకు నిలబెట్టి ఒక మాటను ఒప్పుకో మన్నారు మేము చెప్పిన మాటను చెప్పమన్నారు. వాడు చెప్పనంటే అతడికి వున్న పది సంవత్సరాల కూతురిని తీసుకువచ్చి ఎదురుగా నిలబెట్టి పీక నొక్కటం మొదలు పెట్టారు ఒప్పుకొనే వరకూ నొక్కుతూనే వుంటామన్నారు. రెబిలియన్ అయిన తరువాత వారంరోజులకు నేను ప్రకాశంగారు వెళ్ళి ఇది విన్నాము ఆ మోస్తరుగా వుంది ఇది పంటలుపోయి బాధ పడుతున్నాడు, శిస్తు కట్టలేక పోతున్నాడు, లేదా ఇంకా కారణాలు వున్నాయనుకోండి, పొలిటికల్ రీజన్స్ వున్నాయనుకోండి, పరీజన్స్ అయినా పాలు ఇచ్చే ఆవును, లేదా ఎడ్లజత వుంటే ఒకటి తీసుకువెళ్ళి కాటిల్ కాంపౌండులో పెట్టటం, ఇంట్లో వున్న వస్తువులు తీసుకువెళ్ళటం పిల్లలు తాలూకు మెడలో వస్తువులు తీసుకువెళ్ళటం, ఇవన్నీ అన్‌సివిలైజ్డుగా కన్పిస్తున్నది. నేను బడ్జెటు స్పీచ్‌లోనే పేపర్లో కొన్ని సంఘటనలు చదివి వినిపించాను డబ్బు ఏ విధంగానైనా రావచ్చు పీక నొక్కినా రావచ్చు. ఉప్పు రోజుల్లో సంఘటన నాకు జ్ఞాపకం వుంది. పోలీసు వచ్చి ఉప్పు ఇవ్వమని అడిగాడు భారి అయిన మనిషి కాబట్టి పీకమీద నొక్కటం మొదలు పెట్టాడు కళ్ళు పైకిపోయే పరిస్థితి వచ్చింది. లాండు రెవెన్యూ వసూలు కాక

పోతే, బాకీవుంటే లాండు అమ్మవచ్చు. కాని మూవబుల్స్ ఎట్టాచ్ అనేది తీసి వేయాలి లాండ్ రికవరి యాక్టులో ఇది వుండటం వల్ల మిగిలిన డిపార్టుమెంట్స్ దీనిని ఎడ్వాన్స్‌గా తీసుకొని ఏ బాకీ వున్నా ఇట్ మె బి కలెక్టడ్ యాజ్ లాండ్ రెవెన్యూ అని వ్రాస్తున్నారు. కనుక దీనిని తాత్కాలికంగా మానేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తారని, ఎడ్మినిస్ట్రేషన్‌ను సివిలైజ్డు స్టేజ్‌లోనికి తీసుకు రావాలని ప్రార్థిస్తున్నాను

ఎక్సయిజు మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటు బట్టి అబ్కారి కంట్రాక్టు విషయంలో బాకీలు వుంటున్నాయి ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని దఖలు పరచుకోవాలి. బాకీదార్లు హెచ్చు అయ్యారు, వారు పవర్‌ఫుల్ పీపుల్ అవుతున్నారు అక్కడ ఉన్న ఎడ్మినిస్ట్రేషన్ రన్‌చేయటంలో రూలూ లేదు, రయిమూ లేదు. నిమిషానికి ఒక రూల్ పాస్‌చేస్తారు, ఒకర్ని రానిస్తానంటాడు. మరొకడ్ని రానివ్వండంటాడు. ఈ విధంగా పంపిణీ జరిగినట్లయితే డబ్బురాదు, పాతబాకీలు ఉన్నాయి. ప్రతి పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి రిపోర్టులో, ఆడిట్ రిపోర్టులోనూ విమర్శలు వస్తున్నాయి .

ఇక మోటార్ వెహికల్స్ గురించి ఒక విషయం మనవి చేస్తాను. మేము ఇతర ప్రాంతాలనుండి ఎసెంబ్లీ సమావేశాలకు వస్తూఉంటాము. లెజిస్లేటర్సుకు స్టాఫ్ కార్ పెడితే బాగానేఉంటుంది. మేము డబ్బుఇచ్చుకొంటాము అటువంటి ఎరేంజ్ మెంట్స్ చేయలేనప్పుడు టాక్సీస్‌ను అయినా కొంతవరకు మేనేజ్ చేయాలి సికింద్రాబాద్ స్టేషన్‌లో టాక్సీలుదొరకవు ఎందుకు ఉండవని అడిగితే 5 కన్నా ఎక్కువ ఉండకూడదని అంటారు హైదరాబాద్ స్టేషన్‌లో పరిస్థితికూడా అంతే. మెంబర్స్‌కేఇంత ఇబ్బంది కలుగుతుంటే ఇతరుల పరిస్థితి ఎలాఉంటుందో ఆలోచించండి. ఉన్నవారుకూడ తమ కిష్టమయితే వస్తామంటారు, లేకపోతే రామంటారు టాక్సీనెంబరు ఇంక్రీజ్ చేయటానికి అయినా ప్రయత్నించాలి.

సేల్స్‌టాక్సుయాక్టును రెండుసార్లు రివైజ్ చేసినప్పటికి హెరాస్‌మెంట్‌కు స్కోప్ ఎక్కువ అవుతున్నదని కంప్లయింట్స్ వస్తున్నాయి. ఏమైనా విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బుట్టదాఖలు చేయకుండా చదివి దానిలోని విషయాలను కొంతవరకు గ్రహించి ప్రాపర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూ ఉండాలని మనవిచేస్తున్నాను

రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో లోన్స్ వసూలు చేసేటప్పుడు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ అని, ప్లానింగ్ సర్టిఫికేట్స్ అని ఇంక్లూడ్ చేస్తున్నారు. డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషనుకు వెడితే నువ్వు ఇంతకడితే రిజిస్ట్రేషన్ అని అంటున్నారు అటువంటిది నావరకు వచ్చింది నాది ఒక చిన్న డాక్యుమెంటు రిజిష్టర్ చేయవలసివచ్చి మార్కర్ను పంపితే మరో అంకె చేర్చి వ్రాసుకువచ్చాడు. అది ఏమిటని అడిగితే మీరు ఇవ్వాలిట అని చెప్పాడు నేను ఇవ్వను అని అంటే రిజిస్ట్రేషన్ జరుగదు అని అన్నాడు. అయితే నా పేరుచెప్పు అని చెప్పి పంపితే విని ఈయన తగాదా మనిషి అనుకొని నావద్ద వసూలుచేయడం మానేశాడు పల్లెటూర్లనుండి ఎంతోమంది వస్తూఉంటారు డాక్యుమెంట్ రైటర్స్ తెలివిగా ఉంటారు కాని పార్టీలకు ఆ సంగతులు తెలియవు వారి నుండి ఈ సర్టిఫికేట్లకు పది రూపాయలు వసూలు చేస్తారు గవర్నమెంటు ఉద్యోగస్తులను ఇటువంటి పర్పసెస్‌కు వినియోగించ వద్దు, దానికి కావాలంటె వేరే డిపార్టుమెంటు పెట్టు కోండి కాని వీటినే సైడ్ బిజినెస్‌గా చేస్తే పబ్లిక్‌కు కష్టంగా ఉంటుంది. వారు ఇల్లీగల్ ప్రాఫిట్స్ చేసుకొనటానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను

ఇక స్టేట్ లెజిస్లేచర్ ఉంది. ఇదివరకు దీనికి వాచ్ అండ్ వార్డ్ స్టాఫ్‌ను ఎప్పాయింట్ చేయలేదు 25—26 వ సంవత్సరంలో విఠల్ భాయ్ పటేల్ ఎసంబ్లి స్పీకర్ గా ఉన్నప్పుడు పోలీసువారు కన్పించారు. ఆయన వెంటనే వారిని పంపించి వేశాడు. పూర్వాధికారాలుఉన్న బ్రిటిష్ గవర్నమెంటు ఆ రోజు జంకి పోయి వాచ్ స్పెషల్ వాచ్ అండ్ వార్డును ఏర్పాటు చేశారు మనం ఇక్కడ ఎందుకు పోలీసు ఉంచాలో నాకు తెలియటంలేదు. లెజిస్లేటర్స్‌కు ద్వారంవద్ద అడ్డు తగులుతూ ఉంటారు. స్పెషల్ బ్రాంచివారు అక్కడ ఎందుకు ఉండాలి ? స్టేట్ లెజిస్లేచర్ డిగ్నిటికి స్పెషల్ వాచ్ అండ్ వార్డ్ స్టాఫ్‌ను వేయండి. తగిన వారినే రిక్రూట్ చేయండి ఎక్స్ సిపాయిలున్నారు, మిలిటరీవారున్నారు, గుర్ఖాలు ఉన్నారు. స్పెషల్ బ్రాంచివారు ఉండి రెండు సంవత్సరాలు అయినా మెంబర్ ఎవరో తెలియకుండా నువ్వు లోపలకు వెళ్ళకూడదు అనే స్పెషల్ బ్రాంచి వారిని మరో చోటికి ట్రాన్స్ఫర్ చేయండి. అసలు ఇక్కడకు రానివ్వ వద్దు. అసలు ఉన్న [illegible] వచ్చేటటువంటి మనిషి మోస్తరుగా కనుపించడంలేదు నాకు. [illegible] హాస్టల్ ఉన్నది. మరి ఆ హాస్టల్ [illegible] యమై మంత్రులువాళ్లు [illegible] చేస్తున్నట్లు కనిపించదు. దానికి ఒక meeting hall ఉన్నది. ఆ meeting hall అసెంబ్లీ—హాల్ అంతా [illegible]. కాంట్రాక్టర్

ఎలాగైతే కట్టి ఇచ్చాడో అలాగనే ఉన్నది. 4 గోడలు, కిటికీలు, అక్కడ ఒక కుర్చీలేదు, ఒక బల్లలేదు, దానికి ఏ విధమైనటువంటి Equipment కూడాను లేదు. ఇదికొంచం దఖలు పుచ్చుకోండి. మేము legislators మేము అంతాకూడ meet అవడానికి అనేకపర్యాయములు అవసరాలు వస్తూఉంటాయి అక్కడ reading room కు చేసినటువంటి ఏర్పాట్లుకూడ అలాగే బాగా చిదంబర ఆకాశం లాగ గోడలుతప్ప అక్కడ ఏమిన్నీకూడను ఏర్పాటులేవిన్నీకూడాలేవు. అందు చేత దానివిషయమైకొంచం మీరు దఖలు పుచ్చుకోవలసినదనిచెప్పి నేను మనవి చేస్తున్నాను. మొన్న పెద్ద, బోలెడంత అల్లరిఅయిపోయింది. ఇక్కడ మనకు time ప్రకారంగాను మెజిస్ట్రేటులు వాళ్లు ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారాలేదా అని. ఆరోజున ఏదో Weak momentలో మేము అంతమందికూడ సరే అపాలజీ-అపాలజీకాదు ఏదో ఛీఫ్ మినిష్టరుగారు ఏదో ఎష్యూరెన్స్ ఇచ్చారు, action తీసుకుంటా నన్నారు. అనేసరికి ఇది ప్రివిలేజస్ కమిటీకి వెళ్ళక్కరలేకుండాను, పోనివ్వండి drop చేయండి అన్నాము. దానియొక్క net effect ఏమయింది ? వెంకటేశ్వర్లు అనేటటువంటివారు, మన పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారిని విడిచిపెట్టడం జరిగింది. వచ్చాడు, ఆదినము ఇక్కడ speech ఇవ్వడం జరిగింది. ఆయన వెళ్లిపోవడం జరిగింది ఈవాళ వచ్చింది information ఇది అందుచేతను మన ముఖ్య మంత్రిగారు కొంచం గట్టిగా serious గాను serious view తీసుకుంటారు ముఖ్య మంత్రిగారు అనేటటువంటిది, ఆ వాతావరణం సృష్టించకపోయినట్లయితే మనకు ఈ సబ్ మేజస్ట్రేటులేకాదు-ఎవరుకూడ కొట్టకొనకు సబ్ మేజస్ట్రేటు దగ్గరనుంచి కూడ మనమాట వినడం మానివేస్తారని చెప్పినేను ఇది మనవి చేస్తున్నా. దానితరువాత separation of staff విషయమై అనేకపర్యాయాలు ఇక్కడ ప్రశ్నలు వస్తుంటే గోపాలకృష్ణయ్యగారు మొన్న ఏదో అన్నారు. 'I am helpless' అని స్పీకర్ గారుకూడ ఒకమాటు అన్నారనిఅంటే, స్పీకర్ గారు ఎప్పుడు అనలేదు, స్పీకర్ గారు నాతోఏమీ అనలేదు అన్నారు. ఈప్రశ్నలు చాలపర్యాయాలు వచ్చాయి. మీరు ఇప్పుడు కూడాను వెంటనే అప్పుడే ఈ 2 ఏండ్లు అయిపోయినాయి కాబట్టి దీనికి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతీసుకొని ఇందు కని constitution లో ఉన్నటువంటి position ను అమలుచేయడం అనేటటువంటిది మనధర్మము క్రింద మనం ఊహించుకోవాలి ఒక ఇందులోనే కాదు, అసలు అనేకమైన వాటిలో ఉన్నది Subject to any law made by the State Legislator అని, debts పరిమితిచేయడంలో కాని మిగిలినవాటిలో కాని లేక

పోతే privileges విషయమైకాని మనంచేసేటటువంటి laws కు subject అయేవి. అలా ఎప్పుడూ మనం చేయం-మనకు అందులో ఉన్నదికాన మనము చేయాలాఅని, నేను అనేది constitution లో ఎప్పుడైనా ఇది చేయాలని అన్నప్పుడు అది చేయ వలసినటువంటి విధి ఉన్నదనిచెప్పి మనంఅర్థం చేసుకోవాలి అంతేకాని ఇది మాఇష్టంఅనికాదు. ఇప్పుడు ఎందుచేతనంటె 'there shall be a Governor' అని ఉన్నది. అయితే గవర్నరును appoint చేయకుండా వస్తుందా state. There shall be an Advocate General; Advocate General shall be appointed 15 రోజులై, 20 రోజులై ఎన్నాళ్ళై కాళీగాఉన్నదో నాకు సరిగా జ్ఞాపకంలేదు. ఇన్నాళ్లు కాళీగా ఉంచుకోవడమేనా, అందులో ఇక్కడ సెషన్ అంటున్నదాయె, Advocate General ex-officio member ఆయె, అనేక మైనటువంటి local problems అన్నీకూడ arise అవుతాయి అంతే లేదే. ఏదీలేదు నేను ఒక ఆ appointment విషయమే కాదు. ఇదివరకేమో విన్నాము, డాక్టర్ లేనటువంటి hospitals చాలాఉన్నాయని. Advocate-General లేనటువంటి గవర్నమెంటు కూడ ఇన్నాళ్ళు ఉన్నదని చెప్పి ఇప్పుడు విన్నాను ఇప్పుడైనా కొంచం తొందర పడి ఎవరినో ఒకరిని వెంటనేవేసెయ్యవలసినదే-తగినటువంటి వాళ్ళుచాలామంది ఉన్నారు మన High Court లో. మీరు ఎవరిని వేసినప్పటికినికూడాను సంతోష మేను. కాని తొందరగా decision తీసుకోక పోయినట్లయితేమాత్రం అవన్నీ మరిగి తేలిపోనటువంటి ప్రశ్నలు, తేలిపోనటువంటి వాదులు అపవాదులు కూడ వస్తాయనిచెప్పి నేను మనవి చేస్తున్నాను. ప్రజలందరకు ధర్మదర్శనం ఇవ్వవలసి వచ్చి చెబితే నేను ఇవ్వడంలేదా నాదగ్గరకు opposition party ల వాళ్లు వస్తు న్నారు, member లు వస్తున్నారు నేను ఎప్పుడూ 10 గంటలసేపు ఎప్పుడూ చూస్తున్నాను అన్నారు. నేను అనేది అదికాదు మాఅందరికి ధర్మదర్శనమే, ఇప్పుకున్నాము జరిగేదేమంటే, ప్రజలు మామూలుగా ప్రజాబాహుళ్యం అంత మందికూడా—మాకు meetings లో, ఏమయ్యా మంత్రిగారికి మీరు ఎప్పుడైనా చెప్పుకున్నారా ఈ విషయం అని మేము అడిగితే, మమ్మల్ని ఎవరు రానిస్తారు బాబు, పోలీసువాళ్ళు కొడతారు అంటారు ఇది invariable గా నేను దేవరకొండ meeting లో అడిగితే ఇదే వచ్చింది. ఎక్కడనో నూజివీడులో అడిగినప్పటికికూడ మంత్రులు వచ్చినప్పుడు మీరు అంతమందికూడాను వారికి చెప్పారా ? ఎందుకు చెప్పుకోరండి మీకు ఈ కష్టాలు భారము, పొచ్చు అయినవని. అంతే వాళ్ళందరు మమ్ముల్ని ఎక్కడకు రానిస్తారు పోలీసువాళ్ళు కొడతారు అంటున్నారు. నేను

అందుచేత అనేది వారు కొట్టారో లేదో, కొట్టినంత పనిజరిగి ఉంటుంది నేను మనవిచేసేది ఇప్పుడు మంత్రుల దగ్గరకు వచ్చేటటువంటివారు ఎవరు అన్నట్లయితే పలుకుబడి ఉన్నటువంటి నావంటివారు, లేకపోతే మిత్రులైనటువంటి లెజిస్లేటర్సు లేకపోయినట్లయితే వారుతెచ్చేటటువంటి మనుష్యులు, మిగిలినటువంటి సాధారణులకు వరికికూడాను అవకాశం లేదు. అనేటటువంటి విషయం నేను మీదృష్టికి తీసుకొస్తున్నా ఢిల్లీలో పండిట్ నెహ్రూగారు ఒకవారం వారానికి ఒకరోజు ఏమో చూస్తారండి ఆయన, gates తెరిచేస్తారు Agriculturists ఎంతమంది వచ్చినప్పటికిన్నీ గూడాను వారు ఎంతమంది కూడాను అక్కడ వచ్చి కూర్చొని ఒక గంటసేపో, 3/4 గంటో వారికి time ఇచ్చివారు చెప్పుకోవలసిన విషయాలు అన్నీ చెప్పుకొనేందుకు వారు—నెహ్రూగారు కూడాను, ఎంతపని ఉన్నప్పటికీ కూడాను—నెహ్రూగారు కూడాను ఆ పని చేస్తున్నారు. నేను అనేది మీరు ప్రత్యేకంగా వాటికి ఏర్పాట్లు ఏమీ చేయనక్కర లేదు ఇప్పుడు నేను మనవి చేసేది మీరు ఎక్కడెక్కడకో tours లో వెళుతున్నారో, పోయినప్పుడు కొంత time- వాళ్లువరు? సాధారణులు, అసలు చెప్పుకొనేందుకు భయపడుతుంటారు, మంత్రుల దగ్గరకు రావడానికి.ముఖ్యంగాను మంత్రులు సాత్వికంగా కనిపిస్తారు అక్కడ దగ్గర ఉన్నటువంటి ఉద్యోగస్తులు, ఉద్యోగస్తుల దగ్గర ఉన్నటువంటి పోలీస్ వారిని చూసేసరికి హడలి పోతూఉంటారు. అటువంటి వారందరికీకూడ నిర్భయం కల్పించవచ్చే, ఇప్పుడు మొన్న రెవిన్యూ మినిష్టరుగారు వెళ్ళినప్పుడు పోలీసు వాళ్ళు పట్టుకొని కొట్టారట వాళ్ళని వరంగల్ నుండి వస్తూఉంటే ఎందుకు రావాలి అని. వారువచ్చి ఏమి చెబుతారు వారు ఎవరికి హాని చేస్తారు, ఏమీ హాని చెయ్యరు శిస్తులభారం హెచ్చుగా ఉన్నదని చెప్పినవాడు కూడ హాని చెయ్యడు అంతా వస్తారు, వింటారు అంతేకాని పోలీసు వాళ్ళువాళ్ళ మీద రెచ్చగొట్టడం ఎందుకు? మరి వచ్చేవాళ్ళందరకు ఈ అడ్డు ఎందుకు. నేనుఅనేటటువంటిది ఒక నూతనమైనటువంటి దృక్పధముతో మీరు కొంతటైమ్ వారికి ఇచ్చినట్లయితే నిస్పృహ యులైనటువంటివారు, చెప్పుకోటానికి ఉన్నటువంటివారు—అందులో Public Works Ministerగారువెళితే చెప్పుకోవలసినటువంటి కాలవల విషయమై చెరువులవిషయమై వంతలు వేలుముంది కూడ చెప్పుకొనేందుకు ఎప్పుడుకూడవస్తారు Revenue Minister గారు వస్తే రెమిషన్ విషయమై పంటపోయింది దానివిషయమై ఈ విధముగా కూడవస్తూఉంటారు. ముఖ్యమంత్రిగారు వస్తే సర్వ విషయాలు చెప్పుకోవడానికి ప్రజలు అంతాకూడ వస్తారు మీరు వాళ్ళకు అవకాశం ఇవ్వవలసినదని చెప్పి నేను ప్రార్థిస్తున్నాను. దానినేనేను ధర్మదర్శనం అన్నాను.

ఈ సందర్భంలోనే నేను మొన్న Information Department విషయమై చెప్పాను. ఏరోజునే క్రిందటి మీరుకూడ చెప్పారు. ఇది బాగాలేనటువంటి మాగజైన్ ఏమిటది—ఆంధ్ర ప్రదేశ్—ఏదో అప్పుడప్పుడు పొరబాటు వ్రాస్తుందనుకోండి. November న తప్పు ఒకటి వ్రాసింది ఏమని, ఆంధ్ర పేపరు మిల్లును అమ్మేశారని. 6 నెలలు దెబ్బలాడారు, 6 నెలలు ఇప్పుడు అయితేనేగాని ఇప్పుడు దానికి మరోమోస్తరు రూపం వచ్చింది ఏదో అట్లాంటి తప్పు information ఎప్పుడెప్పుడైనా ఉండినా-ఎదో పెద్ద వాళ్ళకు కూడ తప్పులుచేయడం అలవాటు కనుక ఎప్పుడైనా ప్రమాదం వస్తుంది. కాని నేను మనవిచేసేది అది improve అయినదన్నారు Improve అయితే improve చేసినటువంటి వాణ్ని ఉద్యోగంలోనుంచి తీసివేయవలసిన అవసరం ఏమి వచ్చింది ఎవరో పెర్మెనెంటు employee ఒకడు ఉన్నారు Permanent employee అతనికి అంతకన్నా మరో ఉద్యోగం ఏదైనా ఇవ్వకూడదా, ఉన్న వాణ్ని తప్పించేయడ మెందుకు, అకస్మాత్తుగా అతనికి లీవ్ ఉంటుంది కాబోలు, డిపార్టుమెంటులో ఉన్నట్లయితే అతనికి డిప్యూటీ డైరెక్టరుకు ఏదో పోస్టు కాళీగా ఉన్నదని మొన్ననే నేనుచెప్పాను కాబట్టి ఖాళీవచ్చినప్పుడు అతనిని appear కానివ్వకూడదా? తగినట్లయితే promotion చేయకూడదా? ఉన్న వాళ్ళను అనవసరంగా disturb చేయడం వల్ల ఏమవుతున్నదంటే కడుపులో మండుకోవడం వాళ్ళు 10 మందితో చెప్పుకోవడం ఇది అలాగే కొంతవరకు కూడాను ఎంత టెంపరరీ బేసిస్ పైన చేసినప్పటికికూడ అకస్మాత్తుగా ఆ temporary period కైనా అది ఏడాది అయితే ఏడాది అవుతుంది, 2 ఏళ్ళు అయితే 2 ఏళ్ళు అవుతుంది 3 ఏళ్ళు అయితే 3 ఏళ్ళు అవుతుంది, అంతేకాని 3 ఏళ్ళ 6 నెళలు, 2 ఏళ్ళ 3 రోజులు ఇలా శ్రీ బసివిరెడ్డిగారి appointment order మొత్తంగా terminate చేయడం అనేటటువంటిది న్యాయం కాదని చెప్పి నేను మనవి చేస్తున్నాను చదువుకున్నటువంటి వాళ్ళు ఉన్నప్పుడు సామర్థ్యం ఉన్నటువంటి వాళ్ళు, కవితా శక్తి, పాండిత్యశక్తి ఉన్నటువంటి వాళ్ళను మనం వినియోగించుకోనేటటువంటి మోస్తరుగాను కొంచెం రూల్సు అనులుచేయవలసినదని నేను చెబుతున్నాను. కాని ప్రత్యేకంగా ఇది ఒక పెద్ద complaint క్రింద నేనేమిన్నీ చెప్పడంలేదు. కాని ఇద్దరు పనికి వచ్చిన వాళ్ళు ఉన్నప్పుడు ఇద్దరిని use చేసుకోనేటటువంటి పద్ధతిని మన యొక్క రూల్సు అన్నికూడ ఏర్పాటు చేసుకోవాలని చెప్పినేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఏమి time అయిపోయిందేమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అవునండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇంకా చాల ఉండిపోయింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—తరువాత మళ్ళీ ఎప్పుడైనా సమయం వచ్చినప్పుడు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —మరో సమయంవచ్చినప్పుడు చెప్పగలను. మొత్తంమీద అదీ బాగానే ఉన్నది. Corruption విషయమై చెప్పినప్పుడు, ఏదో పోనీయండి అది అంతా మళ్ళా ఎందుకు, చెప్పను. చెప్పారు ఏదో చేస్తామని అన్నారు కాని మొన్న చెప్పినది మాకు అంత సంతృప్తిగాలేదు ఇక్కడమీరు ఇచ్చినటువంటి answer వల్ల అది ఇలా పైకి పడేటప్పటికి 24 hours లో ఉన్నటువంటి యావత్తు సిబ్బందికి కూడ ఒక భయ పుట్టాలి. ఇప్పుడుగాని మనం ఏదైనా తప్పుచేసేటట్లయితే ఇది ఊరుకునేటటువంటి గవర్నమెంటు కాదు అనేటటువంటి వాతావరణం మీరు సృష్టించాలి కాని మీకు తోచినట్లు ఏదో మాతో ఏదో పారియింగ్ వర్డ్స్ క్రింద wit for wit క్రింద చెప్పినట్లయితే అందులో ఇటువంటి వాటిలో, corruption విషయంలో discipline విషయంలో ఏదో మేము అడుగుతాము. అదికూడ witty answer క్రిందగానే మీరు చెప్పేనట్లయితే మన విట్టే మిగులుతుందికాని corruption పెరిగిపోతుంది, indiscipline పెరిగిపోతుంది అందుచేత ముఖ్యంగా ఈ విషయంలో శ్రద్ధ, భయము, గవర్నమెంటు మీద శ్రద్ధకావాలి, భక్తి కావాలి వీటన్నిటికంటె కూడాను భయం కూడాను వారికి వచ్చేమోస్తరుగాను, మేము అంటుచేతను ఇక్కడినుండి ప్రశ్న వేసేటప్పుడు ఇప్పుడు ఏదో రిజిస్ట్రార్ అనుకోండి, కో ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ అనుకోండి లేకపోతే ఎవరో తహశీల్ దార్ దుర్వినియోగం అనుకోండి, లేకపోతే Sub Inspector fortune అనుకోండి, లేకపోతే ఫలానావాడి corruption చార్జీ అనుకోండి ఏదైనప్పటికికూడ-లేకపోతే ఈవాళ గాంబ్లింగ్ విషయం వచ్చింది—గాంబ్లింగ్ది వస్తే I have no information అని చెప్పేస్తే ఇక్కడ ఏమన్నమాట. గాంబ్లింగ్ ప్రతిచోటకూడ జరుగుతున్నది. హైస్టేక్స్లో జరుగుతున్నది, రాత్రి 12 వరకు, 1 గంట వరకు, 2 గంటల వరకు పెద్దలుఅంతా ఆడుతున్నారు. అందులో police officers చాలచోట్ల participate చేస్తున్నారు. చేస్తుంటే I have no information మీరు I have no information అంటే ఈ రాత్రినుండి కూడాను ఎలా పెరిగిపోతుందో, అది ఉట్టి పేకాటకాదు, ఉట్టి high stacks కాదు, 10

వేలు, 12 వేలు, 30 వేలు ఒక్కొక్క రాత్రిపోతూఉన్నట్లయితే ఇంటిలో వాళ్ళంతా ఏమైపోతూ ఉంటారు. ఇది అంతా గట్టిగా ఆలోచించి మనం ఏమైనా గవర్నమెంటు కొంతవరకుకూడ దీని విషయమై జాగ్రత్తగా ఉండాలికాని I have no information అని—specific information question లో వేస్తున్నారు I have no information, I have no information అంటే ఏమి పోయింది? ఇది అంతా కూడ హెచ్చుఅవుతుంది. అందుకనే నేను మనవి చేస్తున్నాను ఈమోస్తరుగా చాలఉన్నాయి. Pensioners విషయమై ఒకమాట నేను చెప్పదలుచుకున్నాను. వారికి కాస్త, ఇప్పుడు ఉన్నటువంటి high cost ఆన్నిన్యూట్రలైజ్ చేయడానికి వారికికూడ ఏదైనా డియర్ నెస్ ఎలవెన్స్, central scheme మోస్తరుగానె మీరు చేసినట్లయితే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. మన స్టేషనరీ అండ్ ప్రింటింగ్ మోస్ట్ వోఫుల్. మనకు ఏమున్నా most defective machinery కొట్టకొనకు మనం ఆంధ్రప్రదేశ్ జర్నల్ అచ్చువేసుకోనేందుకు కూడాను మనకు చాలదు పైవాడికి లక్ష రూపాయలు contract మరి రెండేళ్ళ వరకుకూడా ఇచ్చి వేశారు ఇది ఏమిన్నీ న్యాయంగాలేదు మన గవర్నమెంటు ప్రెస్ కంప్లీట్ గా మీకు అన్ని విధాలా మీరు దానిని improve చేసి దానిని expand చెయవలసినదని మనవి చేస్తున్నాను. Municipal administration విషయంలో drinking water విషయమై నేను మనవి చేశాను. ఏవో కొన్నికొన్ని పెద్దపట్టణాలకు ఏర్పాటు చేస్తున్నారు కాని మొన్న చూచాను కృష్ణకాలువలు గోదావరి కాలువలు వెడుతున్నటువంటి ఆ ప్రక్కన వెళ్ళుతున్నటువంటి గ్రామాలకు కూడామన్నా వాళ్ళకు protected water supply ఎక్కడా లేదు.

ఇది చాలా అన్యాయంగా ఉన్నది. protected water supply కు special scheme వేయండి కాని మేము ఏదో ఒక programme arrange చేస్తామన్నారు. మద్రాసు గవర్నమెంటులో ఉండగా, ఈ ముఖ్యమంత్రిగారు కూడా అప్పుడు అక్కడ మెంబరుగా ఉండేవారు. వారు ఒకమారు ఒక scheme publish చేశారు, ఆ scheme ప్రకారం two thousand years వరకు కూడాను ఏ పట్టణానికి కూడా protected water supply రాకుండా ఉంటుంది. Scheme అలాగు ప్రకారం, మనకు 87 పట్టణాలు ఉంటే వాటికి 87 సంవత్సరాలు తరువాత మరచిపోతూ వస్తాయి. ఈ 87 సంవత్సరాలు వాళ్ళు ఆగాలి, ఆ programme ప్రకారం చేసినట్లయితే అందుచేత, ఇప్పుడేదో Water Boards అలాంటివి ఏదో వేస్తామని అంటున్నారు. వాటికి statutory authority ఇవ్వండి. పూర్వము

Railways కు ఎలాగైతేవాళ్లు private charter పుచ్చుకొనివాళ్ళు import చేశారో, telephone improve చేశారో అలాగే water కూడా improve చేయండి Private డబ్బు చాలా వస్తుంది Private engineering skill చాలా వస్తుంది; తొందర తొందరగా పనులు జరుగుతాయి.అదేమో step తీసుకొన్నారు. నావంటి వాడికి అది ఇష్టమే కాని అది ఒక racket మాదిరిగా చేయండి సవ్యంగా జరిగే లాగు అదిమీరు చూడవలసిందని నేను మనవి చేస్తున్నాను. Emergency వచ్చిన తరువాత, దాని లాభము మాత్రము నాకు ఒకటి కనిపిస్తున్నది. రవీంద్ర భారతి అనే దానియొక్క ప్రాముఖ్యత అంతా కూడా హెచ్చు అయిపోయింది. ఇక్కడ ఏదైనా పని చేయాలంటే emergency గనుక డబ్బులేదని చెప్పడం జరుగుతున్నదిగాని సాయంత్రం అయ్యేసరికి రవీంద్రభారతిలో మనకు నాట్య నృత్య, సంగీత గాన, వగైరా ప్రదర్శనలు జరుగుతూఉంటాయి. ఈమోస్తరుగా వెళ్ళుతున్నది. కొంతవరకు అది తగ్గించండి. అది తగ్గించినట్లయితే, ఇందులో మన కేమి ఇబ్బందిలేదు గవర్నమెంటు దానిలో ప్రత్యేకంగా జోక్యం కలుగజేసుకో కండి, ఆ నృత్యాలతో, నాట్యాలతో వాటన్నింటితో గవర్నమెంటు కల్పించుకో కండి. ఒక పత్రికలో వ్రాశారు. అది ప్రభుత్వం మీద complaint క్రింద చెప్పడంలేదు వాళ్లు సంతోషముతో చేశారు అనుకొండి మంత్రులకు పూలదండలు వేయడానికి 72 నిముషాలు పట్టిందని ఒక news paper లో వ్రాశారు. వాళ్ళు అంతమంది సినిమాతారలు వచ్చి పూలదండలు వేయడానికి 72నిమిషాలు పట్టిందని paperలో వ్రాస్తూఉన్నట్లయితే వాళ్లు జలదరిస్తుంది వేసుకొన్నప్పుడు సంతోషంగా ఉండ వచ్చును. కాని ఎప్పటికైనా అది చాలా bad impression create చేస్తుంది. మనము ఏమో ఇప్పుడు చాలా కష్టమైన దశలో ఉన్నాము. మంచినీళ్లు లేక, బాధపడుతున్నారు ఇళ్లులేక బాధపడుతున్నారు అనేక చోట్ల రోడ్లులేక బాధపడు తున్నారు. ఈ మోస్తరుగా అనేక విధములుగా బాధపడుతున్నటువంటి సమ యంలో ఒక వేళ ఆవిధంగా జరిగినప్పటికికూడా paper లలో రాకుండ చూడ వలసిందని నేను మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. రాజమల్లు: — అధ్యక్షా, ఇదివరకు ఎన్నోసార్లు, ఈ తెలంగాణా ఉద్యోగస్తులు, ఆఫీసర్లు, non-gazetted officers మొదలగు అందరి ఉద్యోగస్తుల విషయంలో, వారికి ఉద్యోగాలలోను, promotions లోను, ఇతర విషయాల లోను అన్యాయం జరుగుతున్నట్లు చెప్పబడింది. "ఈ ఉద్యోగాల విషయంలోనే కాకుండ, ఇతర విషయాలతో కూడా వారికి అన్యాయం జరుగుతున్నది. ఇప్పుడు

ప్రభుత్వము ఇళ్ళు కట్టించినారు, C.I.B Housing Board ఇంకా అనేక రకాలుగా ఇళ్లు కట్టించినారు. కాని ఏమి జరుగుతున్నదంటె ఎవరైతే 10,15 సంవత్సరాలు నుంచి ఇక్కడ పని చేస్తున్నారో. వాళ్ళను పూర్తిగా neglect చేసి ఆంధ్రా వాళ్ళకు ఇవ్వడము తటస్థించింది. నా ఉద్దేశం ఏదో ఆంధ్ర తెలంగాణా feeling తీసుకురావడంలేదు. కాని అది తప్పనిసరి అవుతున్నది. చూస్తున్నకొద్దీ, రోజులు గడిచే కొద్దీ అవి ఎక్కువ అవుతున్నవి. తెలిసిఉండి కూడా ఇళ్లువీళ్ళకు allot చేయకపోవడం, వాళ్ళకు allot చేయడం జరుగుతున్నది. అందుకొరకు నేను చెప్పడం అవసరంఅనిపిస్తున్నది. ఒక పర్యాయము ఈ తెలంగాణా ఉద్యోగులకు మొదట ఒక circular issue చేశారు' అందరు applications పెట్టుకోవాలని 1956 నుంచి 1959 వరకు applications పెట్టుకోవాలని ఒక circular issue చేశారు. తెలంగాణా ఉద్యోగస్తులకు officers సంబంధించి అన్ని డిపార్టుమెంట్సుకు ఇచ్చారు. కాని ఈ information వాళ్ళకు తెలియనే తెలియదు. ఆ తరువాత 1959 తరువాత వీళ్ళకు information వచ్చింది అప్పుడు వాళ్లు applications పెట్టుకొంటె, ఎవరి applications అయితే ముందు వస్తాయో ఆ order ప్రకారం ఆ basis మీద ఇస్తామని అన్నారు. ఆలాగు చూచేటట్లయితే తెలంగాణా ఆఫీసర్లకు retire అయిన తరువాత కూడా వాళ్ళకు ఇళ్లువచ్చే అవకాశములేదు, ఎందుకంటె ఈ allotment చేసేపద్ధతి అంతపతుపాత విధానముతోటి చేస్తున్నట్లు, తెలుస్తున్నది. అందుచేత ఈ పద్ధతిని పూర్తిగా మాన్పించి అందరికి న్యాయం జరిగేటట్లు చేయకపోతే ఈ feeling ఏదైతే ఉన్నదో అది పోదు అని మనవి చేస్తున్నాను. కొందరు దుర్వినియోగము చేస్తున్నారు. కొంత మంది పాపము application ఏమో పెట్టుకుంటారు. కాని పైరవీలు మొదలైనవి చేయలేక ఊరికే ఉంటారు పెద్ద influence ఏమీ ఉపయోగించే స్థితిలో లేరు కాని కొన్నిచోట్ల ఇచ్చిన వాళ్ళకే మరి వాళ్లకు స్వంతం ఇళ్లు ఉన్నప్పటికీ కూడా వాళ్లకే మళ్ళీ మళ్ళీ ఇవ్వడం జరుగుతున్నది. వాళ్లు ఆవిధంగా 4,5 quarters తీసుకొని వాటిని rents కు ఇచ్చి డబ్బు సంపాదించుకొంటున్నారు. ఏ విధంగా ఈ quarters యొక్క దుర్వినియోగం చేసుకొంటున్నారో ఒక ఉదాహరణ చెప్పుతాను. Recent గానే, శ్రీమతి R.S. Joacob, Head Nurse in the Osmania General Hospital. ఆమెకు 6-3-2 R.T చందులాల్ బర్దారి, ఒక quarter ఆమె పేరిట ఎప్పుడో ఇచ్చినారు. చాలా కాలం క్రిందట తరువాత ఇల్లుకొక రెండు వేల రూపాయలు loan కూడా grant చేసినారు. ఆ interest డబ్బు కట్టడానికి

period అయిపోయింది. ఆమె husband పేరట No. 11-2 R.T Bapalli Hussain Alam 1958 లో ఇచ్చినారు ఆ ఇల్లుకు కూడా ఆ instalments డబ్బు అంతా కూడా కట్టేసినారు. ఈ విధంగా husband and wife కు వేరువేరుగా ఇళ్లుఇచ్చినారు. They must live only in one house, if there is any meaning between husband and wife కనుక ఆ విధంగా ఇళ్ళను దుర్వినియోగం చేసుకొంటున్నారు అంటె వారిద్దరు ఒక యింటిలో ఉండి, ఇంకొకటి కిరాయికి ఇచ్చుకొంటున్నారు. Political party influenuces తో ఈ విధంగా చాలా మంది దుర్వినియోగం చేసుకోవడం జరుగుతున్నది. అందుకొరకే నేను మనవి చేసేది దీనికి ఒక కమిటీని appoint చేసి, ఆయా quarters లో అసలు అర్హత గలవాళ్లు ఉన్నారోలేదో, ఎన్ని quarters misuse అవుతున్నాయో చూచి, తప్పనిసరిగా ఈ తెలంగాణా వాళ్ళకు ఉండేటటువంటి feeling లేకుండా చేసేందుకు ప్రభుత్వము ఆలోచించి, వీరి quota కు ఎన్ని ఇళ్ళయితే ఇవ్వాలో, అన్ని ఇళ్లు వీరికి ఇచ్చేదానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

సరే, లంచగొండి తనము గురించి ఎంతోమంది చెప్పారు. నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు దానికి హద్దూపొద్దూ లేకుండా ఉన్నది. దాని నుంచి ఎట్లా మనకు రక్షించుకోవాలో నాకు బోధపడడంలేదు. ఉదాహరణకు పోలీసువాళ్ళు తమ ఇష్టం వచ్చినట్లు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో ఒక్క చిన్న ఉదాహరణ చెప్పుతాను నా constituency లో ఒక గ్రామంలో జరిగినటువంటిది. ఆ ఊరిలో ఎక్కువ కోమట్లు ఉంటారు. అక్కడ ఈ gold control rules వచ్చిన తరువాత, ఎక్కువ దొంగతనం చేస్తున్నారు. అసలు బంగారు తీసుకొనిపోయి వాళ్లకు అమ్ముతున్నారు. వాళ్ళు దొంగబంగారం కొంటున్నారు, అనే నెపముచేత ఆ పోలీసులు Sub Inspector పోయి పాపము వాళ్లను విపరీతంగా కొట్టారు వాళ్లు పాపము నిరపరాధులు, వాళ్ళు అటువంటిది ఏమి చేయలేదు కాని వాళ్ళకు కాస్తోకుస్తో డబ్బుఉన్నది కోమట్లు గనుక ధైర్యంగా ఎదిరించేది వాళ్ళకు చేతకాదు. కనుక నీవు దొంగ బంగారము కొన్నావు అని రాత్రి పగలు ఆయనను కొట్టితే, 18 వందల రూపాయలు ఇచ్చినాడు. ఇంకా ఆయన వద్ద కాస్త బంగారము ఉంటె అది కూడా ఆయనవద్ద వసూలు చేసినారు. ఈవిధంగా ఏమి నేరము ఎరగని వాళ్ళను, అన్యాయంగా, అక్రమంగా ఈవిధంగా చేసినారంటే, ఆ complaint తీసుకొని మొత్తం జనాభా అంతా ఇక్కడికి వచ్చినారు. ఇక్కడ direct గా Minister తో చెప్పుకొంటె బాగుండదు, ఆఫీసర్లకు

కోపము వస్తుందని ఆదిలాబాదుకుపోయి నేను S.P. తో చెప్పినాను. నాకు వాళ్ళ అంతా తెలుసు దాంట్లోని అవకతవకలు అంతా నాకు తెలుసు ఈ డబ్బు వచ్చిన దంతా వారు పంచుకొంటారు అందుకొరకు S P. దగ్గరపోయి నేను చెప్పినాను, మీరు direct గా పోయి enquiry చేయండి, 1800 రూపాయలు మీ S.I. constables తీసుకొన్నారు వాళ్ళపాపము చాలా అమాయకులు అని చెప్పాను. కాని దానిపై ఏమీ action తీసుకోకుండా అదే మాదిరి అయిపోయింది. అక్కడ ఈ రోజువరకు కూడా ఈ పోలీసు Sub Inspector contables అక్కడ ఉన్న వారికి చాలా ఇబ్బందులు పెడుతున్నారు. అందుకొరకు Home Department కు సంబంధించిన Chief Minister గారు ఈ రకంగా అవకతవకలు అక్రమాలు అన్యాయాలు జరుగకుండా, వాటిని వెంటనే అరికట్టడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ఎవరైతే అధికారములో ఉంటారో, ఎవరైతే ఈ democracy విషయాలు చెప్పుతూ ఉంటారో, వారిలో కూడా కాస్తా మంచి పద్ధతులు ఉండాలి. ఎందుకంటే, మనము ఇతరులకు ఒక విధంగా చెప్పి మనము ఇంకొక విధంగా చేస్తే, మన మాటలు వినే వాళ్లు లేరు. ఉదహారణకు, ఇది వరకు question hour లో ఏదో ఇళ్లు కట్టుకోడానికి చాలామంది Ministers డబ్బు తీసుకొన్నారు, అది తీసుకొన్నారు, ఇది తీసుకొన్నారు అని చాలా మంది చెప్పినారు. ఆ information నాకు కూడా వచ్చింది అది నిజమైతే, సరి అయినపని కాదు. ఒక Minister 20 వేల రూపాయలు తీసుకొన్నారని, ఒక మినిస్టరు 32 వేల రూపాయలు తీసుకొన్నారని, ఒక మినిస్టరు 28 వేలు తీసుకున్నారని, government houses ఇవ్వబడినటువంటి వారు, అసలు గవర్నమెంటు ఇళ్లలో లేరు. తమ స్వంత ఇళ్లలోనే ఉన్నారు. తమ స్వంత ఇళ్లలో ఉంటూ, వాటిని rent కు ఇస్తారు కాని ఈ మాదిరిగా 28 వేలు, 32 వేలు, 20 వేలు ఇవ్వడం అంటే, ప్రత్యేకంగా కొత్త ఇళ్లే కట్టవచ్చు. కాని ఈ విధంగా దుర్వినియోగం చేయడం సరి అయినది కాదు. ఇది చాలా సహించరాని విషయము, ఇది నిజమే అయితే, ఆ డబ్బును వాళ్ల salaries నుంచి recover చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటె, ఇతరులను, చిన్న ఉద్యోగులను మనము ఏ మాత్రం అనడానికి వీలు ఉండదు. అందుచేత ప్రభుత్వము దీనిని ఖచ్చితంగా ఆలోచించి అటువంటి పనులు చేయడానికి వీలులేదని ఆ తరువాత ఈ డబ్బు నిజంగా ఖర్చుపెట్టి ఉన్నట్లయితే, ఆ డబ్బు వాళ్ల salaries నుంచి recover చేయాలని నేను మనవి చేస్తున్నాను. [illegible] ఎట్లా జరుగుతుంది?

Practical గా మొన్న జరిగిన విషయం ఒకటి చెబుతాను ఎగ్జామినేషన్సు అయినవి M B B S, సీటుకోసం పేదవారు చాలా బాధపడుతున్నారు ఎగ్జామినేషన్సు అయిన తరువాత ముందుగా ఆ క్లార్కు వద్దకుపోయి ఆ పేపర్సు ఎక్కడికి పోతాయో రు 20, 30, 40 లు డబ్బు ఇచ్చి information తీసుకుంటారు. బొంబాయికి పేపర్సు పోతే అక్కడ ఆ concerned paper ఎవరివద్ద ఉన్నదో తెలుసుకొని ప్లేనులోపోయి మార్కులు వేయించుకుంటున్నారు మద్రాసుకు పోతే అక్కడకు వెళ్లి మార్కులు వేయించుకొంటున్నారు ఒక friend చెప్పాడు— డబ్బు పెట్టి మార్కులు సంపాయించుకొంటున్నారు M. B. B S, సీటుకోసం, మనం ఏమిచేయాలి అన్నారు ఆయన daughter paper లోకల్‌గా ఒక హెడ్ మిస్ట్రెస్ దగ్గరకు పోయింది. ఆమెను పాపం, చాలా వత్తిడిచేశారు ఆమె ఎవరు చెప్పినా వినలేదు— 10 మార్కులు ఎక్కువ వేయమని, M B B S, సీటువచ్చేట్లు ఉందని చెప్పారు ఆమె మదరు వద్దకు సిస్టరు వద్దకు కూడ పోయి చెప్పించినా వినలేదు. చివరకు ఎవరు చెప్పితె వింటుందని ఆలోచించి ఆమె డార్లింగ్ ఫ్రెండ్ అసిస్టెంట్ కమిషనర్ ఉంటే (సమయం వచ్చినప్పుడు పేర్లు చెబుతాను) ఆయనచేత చెప్పిస్తే ఆమె లొంగి పోయింది ఆమె తల్లి మరి ఎవరు చెప్పినా వినలేదు ఆయనను తీసుకుపోయి 5,6. మార్కులు ఎక్కువ వేయించుకున్నారు అసలు ఆ అమ్మాయి మెట్రిక్యులేషన్‌లో ఏళ్లోసార్లు fail అయినది చాలకష్టం మీద 3rd class లో ప్యాసయినది. కాని మొన్న పరీక్షలో బయలాజికల్ సబ్జెక్ట్సులో 85%, 85%, వచ్చినవి ఈ మాదిరిగా జరుగుతుంది అందువల్ల అక్కడ information ఇచ్చే వారు ఉన్నారు దానిని ఆపుచేయాలి ఈ మాదిరి ప్రతి డిపార్టుమెంటులో లంచగొండితనం జరుగుతోంది బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కొత్త పద్ధతులో అడ్మినిస్ట్రేషన్ చేస్తారను కొన్నాము కనుక అడ్మినిస్ట్రేషన్‌లో తప్పక మార్పులు తేవాలి. లేక పోతే ఎక్కడకు పోతామో, ఏ మవుతామో, అనే భయంగా ఉన్నదని మనవి చేస్తూ విరమిస్తున్నాను

శ్రీ యల్ లక్ష్మణదాసు (పాతపట్నం) :– అధ్యక్షా ఈ అప్రోప్రియేషన్ బిల్లును బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు మనవిచేస్తాను. విశ్వనాథం గారు సత్యాగ్రహం గురించి చాల చెప్పారు. ఒక్కొక్క సత్యాగ్రహి ఉన్నా ఎంతో మంది పోలీసులు రావటం ఎంతో ఖర్చు అవటం జరుగుతోందని చెప్పారు అసలు ఈనాటి దేశపరిస్థితులలో సత్యాగ్రహం చేయవలసిన అవసరంలేదు.

పెద్దలు విశ్వనాథంగారికి ఈనాటి పరిస్థితులు తెలుసు ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై పరిపాలన చేసికొంటున్నప్పుడు ఏమైనా మార్పులు కావాలంటే చర్చలద్వారా చేసుకోవచ్చునని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కష్టాలుఉంటే సవరించటానికి అనంత రామన్ కమిటీ ఒకటి ఉన్నదని చెప్పారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఏదో కష్టాలు కాదు, ఆ అట్టే పెద్దకష్టము.

శ్రీ ఎల్ లక్ష్మణదాసు:— మన దేశాన్ని అభివృద్ధి చేసుకొనుటకు ప్రయత్నం చేసేటప్పుడు కొన్ని పన్నులు వేసుకొంటాము. రైతులకు కష్టములేదని ఎవరూ చెప్పటానికి వీలులేదు కష్టాలుపడుతున్నారు వాటిని సవరించటానికి అనంతరామన్ కమిటీ ఉన్నదన్నారు అందుకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు అర్పిస్తున్నాను ఈ పన్నుల విషయంలో వచ్చిన అన్యాయాల గురించియే కాదు విశ్వనాథంగారు చెప్పారు. వసూళ్లసైములో రైతుల పశువులను, ఇండ్లవద్ద ఉన్న వస్తువులను జప్తులు చేస్తున్నారన్నారు యివన్నీకూడ పరిశీలన చేయాలి కరువుకాటకాలు వచ్చినప్పుడు పరిస్థితులు ఏమిటి? మూడణాలు, అయిదణాలు, ఎనిమిదణాలు, పంటమాత్రమే పండింది. మిగతాదంతాపోయిందని తెలుసుకొన్న తరువాత వారివద్ద ఏ విధంగా వసూలు చేయాలి, రైతుల పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి—అనేది ముఖ్యంగా గమనించి ధరలు విపరీతంగా పెరిగాయని పేపర్సులో చూస్తున్నామని కాని రైతులకు ఎంతవరకు ఈధర వెళ్ళిందనిచూస్తే అతనికేమీ లాభరలేకుండాఉన్నది. పట్టణాలకువచ్చి సినిమాహాలువద్దనో కిళ్ళీషాపుపెట్టుకుంటే అతడు పదిపదిహేను ఎకరాలున్న రైతుకంటెబాగుంటున్నాడు ఇటువంటివి పరిశీలించడానికి ఆకమిటీకి మరికొన్ని అధికారాలుఇచ్చి పరిశీలించిరైతులకష్టాలను తీర్చుటకు(వెంటనేతీర్చగలమని కాదు) అటువంటి ప్రయత్నాల చేసివ్యవసాయం లాభదాయకమైనవృత్తిగాచేసుకొన్ననాడు దేశం బాగుపడుతుంది ఇప్పుడు వ్యవసాయంచేస్తున్నారు ఆవృత్తి తాతలనుంచి వస్తునది. ఏదో చేస్తున్నారుగాని ఇవాళ వ్యవసాయం గిట్టుబాటు కావటంలేదు. దానికి మార్గాలు అన్వేషించాలి. అనంతరామన్ కమిటీద్వారా అన్ని పరిస్థితులు పరిశీలన చేయాలి, రైతుయొక్క క్షేమానికి శాశ్వతమైన మార్గాలు అన్వేషించి, వ్యవసాయం అన్ని వృత్తులకంటే ముఖ్యమైనదనే దృష్టిలోకి రైతును తీసుకురాకపోతే దేశం అధోగతి పాలవుతుంది. రెండేళ్ళు వరుసగా పంటపోయేటప్పటికి ఆఉన్న ఒకటి రెండెకరాలు అమ్ముకొని పట్టణాలాగటానికో, కూలికో పోతున్నారు. పల్లెటూళ్ళల్లో ఏమీ సౌకర్యాలులేవు. [illegible]

పెట్టుతూ పట్టణాలలోని ప్రజలను సంతృప్తి పరచటానికి ప్రయత్నిస్తే ఎక్కువ జనాభాగల పల్లెప్రాంతాలు ఆర్థికంగా ఇంకా దెబ్బతింటాయి. హెచ్చు మొత్తాలు పల్లెటూళ్ళకు ఖర్చుపెట్టి వారికి కనీస సౌకర్యాలు కలుగజేయాలి అక్కడివారు తారురోడ్లు, సిమెంటురోడ్లు కావాలని కోరడంలేదు కనీసం వ్యవసాయానికి తగు వసతులు కల్పించాలి పెద్దలు విశ్వనాథంగారికి హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాటి దేశ పరిస్థితులలో సత్యాగ్రహం చేయుట న్యాయంకాదు, దేశంలో ఒక అసంతృప్తి కలిగించుట న్యాయం కాదనేది వారు ఆలోచించగలరని ఆశిస్తున్నాను దేశంయొక్క అభివృద్ధి కొఱకే పన్నులు వేసుకొన్నాము. ఒక విధంగా చూస్తే విశ్వనాథంగారివంటి పెద్దల యొక్క త్యాగాల వల్లనే ఈ స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాము ఇప్పుడు మన మందరం త్యాగాలు చేయక పోతే మన ముందుతరాల వారికి సౌకర్యాలు కలుగవని వారికి హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను కనుక ఈ సత్యాగ్రహం విరమించుకొనుట దేశానికి మంచిది.

మరొకసారి ముఖ్యమంత్రిగారికి ఒక విషయమై అభివందనాలు తెలుపు తున్నాను. ఈ బడ్జెటు సెషన్‌లో ప్రధానమైన విషయం ఒకటి సాధించు కొన్నాము ఈ పరిపాలనా విధానంలో ఎక్కువ ఆలస్యం జరుగుతోందనేది గత 10 ఏండ్లనుంచి ప్రతిఒక్కరూ చెబుతున్నారు. ఈ ఆలస్యం లేకుండా చేయుటకు ఒక కమిటీని వేసి 6 మాసాల్లో ఒక నూతన మార్గాన్ని తీసుకురావటానికి ప్రయత్నం చేస్తామన్నందుకు ముఖ్యమంత్రిగారిని అభినందించాలి, ఈ ఆలస్యం ఎంత తగ్గించుకుంటే అంత ఈ కరప్షన్ మొదలైన జబ్బులు తగ్గుతాయి రెండేండ్లలో ఈ కరప్షన్ చాల వరకు తొలగించటానికి ప్రయత్నం చేస్తామని ఢిల్లీలో నందా గారు శపథం చేశారు ఈ విషయమై రాష్ట్రప్రభుత్వాలు కూడా పట్టుదల వహిస్తున్నాయి అందరూ సహకరించాలి. దేశంలో ఉన్న డెమాక్రసీని రక్షించు కోవాలి. ఒకప్పుడు బీదతనంలో అయినా వుండవచ్చును గాని డెమాక్రసీ పోయిన తరువాత ప్రమాదం. మన ప్రక్క దేశాల్లో, పాకిస్తాన్‌లో చూస్తున్నాము, వారికి వయోజన వోటింగు హక్కు పోయింది. నియంతృత్వం పెరిగిపోతోంది. ప్రక్క రాజ్యాలు ఆ విధంగా ఉండుట మనకు క్షేమం కాదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితు లున్నప్పుడు ఇంకా అశాంతిని రెచ్చగొట్టడం మంచిదికాదు. కనుక పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా ఆలస్యం జరగకుండా

చేయడానికి తగు చర్యలు తీసుకుంటారని హృదయ పూర్వకంగా మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు అర్పిస్తున్నాను.

శ్రీ ఎం. పిచ్చయ్య:—అధ్యక్షా మహాశయా, పిశాఖజిల్లాలో అతివృష్టి అనావృష్టివల్ల మెట్టపైరులు, మాగాణీపైరులు పూర్తిగా దెబ్బతిన్నవని మంత్రిగారికి గత సమావేశములో మేము చెప్పటం జరిగింది పంచాయితీ బోర్డులు, సమితులు, గ్రామాలలో ఉన్నటువంటి రైతాంగం— వారియొక్క పరిస్థితులను పిటీషన్స్ ద్వారా కలెక్టరుకు, రెవిన్యూ అధికారులకు మంత్రులకు తెలియజేయటం జరిగింది. అక్కడ మెట్ట మాగాణి భూములకు శిస్తు రెమిషన్ పూర్తిగా ఇవ్వవలెనని కోరినప్పటికీ ఈ రోజువరకు రెమిషన్ ఇవ్వటం జరగలేదు సరికదా పైపెచ్చు ప్రభుత్వం స్పెషల్‌స్టాఫ్‌ను వేసి పన్నులు వసూలు చేస్తూ, రైతాంగాన్ని బెదరగొట్టి గ్రామాలలో బీభత్స పరిస్థితులు కలుగజేస్తున్నది. రైతాంగం తమవద్ద నున్న పశువులు, ధాన్యం, స్త్రీల మెడలోని బంగారం అమ్మి, తాకట్టు పెట్టి—ప్రభుత్వ బెదరింపులకు జడిసి—శిస్తులు కట్టవలసి వస్తున్నది. ఎలమంచిలి తాలూకాలో ఉన్నటువంటి పరిస్థితి— అక్కడి శాసన సభ్యులు, పంచాయితీబోర్డు అధ్యక్షులు, సమితులు, అక్కడి పెద్దలు ప్రభుత్వానికి నివేదించిన తర్వాత కూడ అక్కడ శిస్తువసూళ్లు వాయిదా వేయటానికి బదులు స్పెషల్‌స్టాఫ్‌ను వేసి రైతాంగాన్ని హెరాష్ చేయటం ఏమి న్యాయమని అడుగుతున్నాను గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడ అక్కడ ఉన్న రెవిన్యూ అధికారులు దారుణంగా, దుర్మార్గంగా రైతాంగాన్ని బెదరగొట్టి తక్కావిలోన్స్, పాత బకాయిలు, కరెంట్ శిస్తులు వసూలు చేస్తున్నారు. ఆ విషయం మంత్రిగారు తీవ్రంగా ఆలోచించి, ఆ పద్ధతులు సరిచేయాలని కోరుతున్నాను గత ఐదారు సంవత్సరాలుగా వరుసగా ఆ తాలూకా కరువు పరిస్థితులకు గురిఅవుతున్నది. పల్లపుపంట పోయి, మెట్టపంట బాగుండటం కాదు, వరుసగా రెండు పంటలు పూర్తిగా దెబ్బతిన్నవని మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొన్నప్పటికీ, అక్కడ చౌకడిపోలు తెరవమని, కరువుపనులు ప్రారంభించమని కోరినప్పటికినీ, యీ రోజున్నరకు చౌకడిపోలు తెరవటంగాని కరువుపనులు ప్రారంభించటంగాని జరగలేదు. గ్రామాలలో 20, 30 ఎకరాలు ఉన్న రైతాంగంకూడ ఏజన్సీ ప్రాంతాలకు, ఇతర ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రాంతాలకు వలస వెడుతున్నారంటే, అది ఎంత దారుణమైన విషయమో గమనించండి అక్కడ ఉన్న తీవ్రపరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలి. వ్యవసాయ కార్మికుల పద్ధతి మరీ అధ్వాన్నంగా ఉంది.

ఒక పూటతిని, ఒక పూట తినక వారు కడుపులు కాల్చుకోవటం జరుగుతున్నది. సమాజంలో ఉన్న నూటికి 80 మంది పరిస్థితి ఇంత దారుణంగా, నికృష్టంగా ఉంటే, ప్రభుత్వం యీ రోజువరకు కదలలేదు. అక్కడ చౌకడిపోలు తెరవమని, కరువు పనులు ప్రారంభించమని శాసన సభ్యులు కలెక్టర్‌కు వ్రాసినా, ఇంతవరకు వారినుండి సమాధానం రాని దుస్థితి ఏర్పడింది. 15 సంవత్సరాలుగా మరమతులు లేకుండా పడిఉన్న చెరువులను ప్రభుత్వం వెంటనే మరమతులు చేయించి, ఆ చెరువులక్రింద పాత ఆయకట్టుకు నీరు వచ్చెయి ఆయ్యేటట్లుచేసి, రైతుల పరిస్థితి బాగు చేయటానికి పూనుకోవాలి లోయర్ వరహా ప్రాజెక్టుకు— ఏటికొప్పాక దగ్గర— 60 లక్షలు 70 లక్షలు రు లు ఖర్చుపెట్టి మీడియమ్ సైజ్ ప్రాజెక్టు కడితే వరద నివారించవచ్చును అంతేగాక యీరోజు మెట్టగా ఉన్న ప్రాంతం మాగాణిగా మార్చటానికి వీలుగా వుంటుంది. ఆ తాలూకాలో ఉన్న ప్రజలు ఏ పరిస్థితుల లోను కరువు వాతబడకుండా రక్షించటానికి వీలుంటుంది, అని చెప్పినప్పటికీ, ప్రభుత్వం ఆ ప్రాజెక్టు కట్టడంలేదు ఈ ప్రాజెక్టుగురించి ఇవాళ మేము కొత్తగా చెబుతున్నదికాదు. ప్రకాశంగారి టైమ్‌లో దీనికి ఎస్టిమేట్స్ చేయటం, టెండర్స్ పిలవటం జరిగింది. కాని, కాంగ్రెస్ పార్టీలో ముఖ్యులుగా ఉన్న వ్యక్తుల యొక్క స్వార్థప్రయోజనాలు సాధించుకొనుట కొరకు యీ ప్రాజెక్టును వాయిదా వేస్తున్నారు అసలు ఆ ప్రాజెక్టు గురించి ఇన్‌వెస్టుగేషన్ చేయించ టానికి గాని, ఆ ప్రాజెక్టును నిర్మించటంలోగల మంచిచెడులను ప్రజలకు, స్థానిక శాసన సభ్యులకు తెలియజేయటానికిగాని ప్రభుత్వం పూనుకోకపోవటం విచారించ తగ్గ విషయము

ఇప్పటికైనా ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకడితే, ఒకటి రెండు తాలూకాలకు చాలా లాభదాయకంగా ఉంటుంది కాబట్టి, ఆ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించి పూనుకోవాలని నేను కోరుతున్నాను. ఆ ప్రాంతంలోని పేదరైతులు విపరీతమైన అప్పులకు గురౌతున్నారు వారు మనీలెండర్స్ దగ్గర తెచ్చిన అప్పులు ఉన్నవి పెద్దపెద్ద భూస్వాముల దగ్గర తమ పొలమును, తమకున్న కొద్దిపాటి ఆస్తులను తాకట్టుపెట్టి వడ్డీలకు తెచ్చిన అప్పులు ఉన్నవి ఈనాడు వారు వడ్డీలు కూడ తీర్చగలిగిన స్థితిలోలేరు. వడ్డీలు విపరీతంగా పెరుగుతున్నవి. కాబట్టి ప్రభుత్వం మధ్యతరగతి వర్గాలకు ఉన్న అప్పులపైన మారిటోరియమ్ ప్రకటించటం తప్ప మరొక మార్గంలేదు. లేకపోతే రైతాంగానికి ఉన్న కొద్ది భూమి మనీలెండర్స్, భూస్వాముల చేతుల్లోకి వెళ్ళిపోయి వారంతా వ్యవసాయ

కార్మికులుగా మారిపోతారు ప్రభుత్వం గతంలోని తక్కావి లోన్స్, శిస్తు బకాయిలు రద్దుచేయటంతో పాటు, యీ అప్పులపైన మారిటోరియమ్ ప్రకటిస్తే తప్ప, అక్కడ ఉన్న రైతాంగం బ్రతకటానికి అవకాశంలేదు లేకపోతే వారు వలస వెళ్లిపోవటం, వ్యవసాయ కార్మికులుగా మారటం జరుగుతుంది. ప్రభుత్వం ఆ విషయం పూర్తిగా పరిశీలించమని కోరుతున్నాను. వ్యవసాయ కార్మిక వర్గానికి మే, జూన్, జులై, ఆగస్టు—యీ నాలుగు నెలలలో పనులు దొరకవు. ఈనాడు ధాన్యం బస్తా ధర ఎంత విపరీతంగా పెరిగిందో మనకందరకు తెలుసు. అటువంటి పరిస్థితిలో వారికి పనులుకూడ దొరకని స్థితి ఏర్పడితే వారెట్లా బ్రతకాలి? కాబట్టి ఆ నాలుగు నెలలు వారికి పనులు చూపించటానికి, చౌకడిపోలు పెట్టి వారికి ధాన్యం సరఫరా చేయటానికి ప్రభుత్వం దగ్గర ఒక ప్లాను, ఒక పద్ధతి ఉన్నదా అంటే లేదు. జనాభాలో నూటికి 70 మందికి యీ నాలుగు నెలలు పనులులేక, తినటానికి తిండిలేని పరిస్థితి ఉన్నదని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినప్పటికీ, అందుకు ఒక కార్యక్రమం ప్రభుత్వంవద్ద లేదంటే, ఇంతకన్నా ఇన్‌హ్యూమన్ వ్యవహారం ప్రపంచంలో ఇంకెక్కడా ఉండదని అనుకొంటున్నాను. నేను స్పష్టంగా రెండు సూచనలు ప్రభుత్వానికి చేస్తున్నాను. ఈ వ్యవసాయ కార్మికుల దారిద్ర్యం పోగొట్టటానికి భూసంస్కరణలు అమలు జరపండి. ఖాళీగా ఉన్న బంజరు భూములను వ్యవసాయ కార్మికులకు ఇవ్వండి. మేము యీ విషయం ఎన్ని పర్యాయాలు చెప్పినా ప్రభుత్వం ఆ పని చేయటానికి సిద్ధంగాలేదు వ్యవసాయ కార్మికులలో అధిక సంఖ్యాకులుగా ఉన్న అంటరాని వారికి ప్రణాళికలో 15 పర్సెంట్ ఖర్చు పెట్టాలని ఉన్నప్పటికీ, యీ మూడవ ప్రణాళికలో గడచిన మూడు సంవత్సరాలలో 15 పర్సెంట్ కేటాయించిన డబ్బు ఖర్చుపెట్టబడలేదు నూటికి 60 మంది ఉన్న అంటరాని ప్రజలకు వృత్తులు లేకుండా, పనులులేకుండా తినటానికి తిండిలేకుండా ఉన్నారని ఒకవైపున మనం అంగీకరిస్తూనే రెండవవైపున వారికొరకు కేటాయించిన 15 పర్సెంట్ డబ్బును యీ మూడవ ప్రణాళిక కాలంలో ఖర్చుపెట్టలేక పోయామంటే— అది యీ ప్రభుత్వం యొక్క ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నటువంటి ఇంపోటెంట్‌కు ప్రబల తార్కాణమని మనవి చేస్తున్నాను. విశాఖజిల్లాలో ఉన్న మైనర్, మీడియమ్ సైజు ప్రాజెక్టులకు ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇవ్వక పోవటంవల్ల ఆ జిల్లాలోని ఆర్థిక పరిస్థితులు చాలా తీవ్రరూపం దాల్చుతున్నవి. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ వర్క్స్, చెరువుల మరమ్మతు చేయించటం చాలా అవసరము.

కొన్ని వేల రు. లు ఖర్చుపెట్టి అక్కడ గడ్డలకు కొన్ని కట్టలు కడితే ఏజన్సీ ప్రాంతాల్లో, చెఱుకు పండించే ప్రాంతాల్లో సారవంతమైన కొన్ని వేల ఎకరాల భూమిని యీ రోజున సాగులోకి తేవటానికి అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం అందుకు పూనుకోవాలని కోరుతున్నాను తాండవ నదిమీద రిజర్వాయర్‌ను యీ రోజువరకు పూర్తిచేయలేదు తాండవ నదిమీద ఉన్న యీ మీడియమ్ సైజ్ ప్రాజెక్టును పూర్తి చేసినట్లయితే విశాఖజిల్లాలో ఇంకా కొన్ని లక్షల ఎకరాలు అదనంగా సాగుచేయటానికి వీలుఉన్నది. అంతేగాక దీనివల్ల విశాఖ జిల్లాలో శాశ్వతంగా కరువు నివారణ చేయటానికి, అదనంగా ధాన్యం ఉత్పత్తి చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయటానికి అవకాశం ఉంటుంది అందువల్ల ప్రభుత్వం వెంటనే యీ మైనర్ మీడియమ్ సైజ్ ప్రాజెక్టులను నిర్మించటానికి పూనుకొని, ఇవాళ రైతాంగానికి ఉన్న అప్పులపై మారిటోరియమ్ ప్రకటించి, ప్రభుత్వానికి రైతులు ఇవ్వవలసిన అప్పులు వసూలు చేయటంకూడ మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి (బద్వేల్) :—అధ్యక్షా, అధిక భూమిశిస్తులు—సత్యాగ్రహం అనేవిషయం రోజు చర్చించుకుంటూనే ఉన్నాము ముఖ్యమంత్రిగారు కొంతవరకు సమాధానంకూడ తెలియపరిచినారు. ప్రతిపక్షంలో సత్యాగ్రహాన్ని అంగీకరించే వారందరు రైతులకు చాల కష్టంగా ఉన్నదని అది అని, యిది అని చెబుతున్నారు. ఈ శిస్తుకూడ కష్టంగానే ఉంటూ ఉన్నది. ఒకవేళ రైతులకు పంటలు పండినప్పుడు అది అంత ఎక్కువ అని చెప్పలేము మొత్తంపైన 5, 6 సంవత్సరముల నుంచి ఋణాలు తీసుకోవడం, అధిక శిస్తులు క్రమక్రమంగా హెచ్చిపోవడం ఇవన్నీ ఒకసారే చెల్లించాలి అనేటప్పటికి ఎక్కువ బాధ అయింది. ఈ సమయంలో రైతుల క్షేమంరీత్యా అయినప్పటికి, సత్యాగ్రహం విరమింప చేసుకొని అందరము కలయికగా చూసుకొని ఎంతవరకు వీలుఉంటుందో అంత వరకు వాళ్ళకు సహాయంచేస్తే బాగాఉంటుందని ప్రత్యేకంగా సత్యాగ్రహులకు నేను మనవి చేస్తున్నాను. వీరుచేసే సత్యాగ్రహంలో రైతులను భాగస్వాములు కాకుండా చేస్తే దేశానికి క్షేమకరమని నా మనవి శిస్తుల విషయం అట్లా ఉండగా తక్కావి loan విషయంలో ప్రతి సంవత్సరం వారికి పైరులు తక్కువై మా బోటి ప్రతినిధుల ద్వారానో, ఎట్లనో కొన్ని కారణాలవల్ల అప్పుడప్పుడు వాయిదాలు వేసుకుంటూ నిలుపుదలచేస్తూ వచ్చినాము. అదంతా ఒక్కసారే చెల్లించుకోవాలంటే, వడ్డీలకు ప్రతివడ్డీ వేస్తే మరింత భారం అయింది. వీటైనంత

వరకు ప్రభుత్వం వడ్డీమాత్రమే తీసుకొని వడ్డీకి ప్రతివడ్డీ వదులుకుంటే చాలబాగా ఉంటుందని వినయపూర్వకంగా మనవిచేస్తూ ఉన్నాను. బంజరు భూముల విషయంలో కొంతపని జరుగుతూనే ఉన్నది ముఖ్యంగా భూమిమీద పనిచేసే మనిషి యితర వృత్తులులేని మనిషి, భూమిలేనివాడు, అనేక సంవత్సరములనుంచి శ్రమపడి చేసుకుంటూ ఉన్నవారికి బాగా విచారించి బంజరు భూములను వారికి ఖాయం చేస్తే బాగా ఉంటుంది వ్యవసాయదారులను కూడ దేశసైనికుల క్రిందనే లెక్కాచారం చేసుకోవలసియున్నది. దేశంలో ఇంతమంది ప్రజానీకానికి ఆహారం ఉత్పత్తి చేసే వ్యవసాయదారులను నిరంతరం దేశరక్షణం సైనికులుగానే భావించాలని మనవిచేస్తూ, అట్టివారిని దేశసైనికులతో పాటు సమాన దృష్టితో చూడవలసిందని నేను మనవిచేస్తున్నాను అనేక వర్గాలకు సంఘాలు ఉంటూ వచ్చినాయి. వాళ్ళు ఆసంఘాలద్వారా వాళ్ళ విషయాలు అంతా తెలియ పరచుకుంటున్నారు. పల్లెటూరులలో కాయకష్టంచేసి, ఏమీతెలియకుండా ఉండే రైతాంగానికి సంఘాలు అనేవి బొత్తిగాలేవు అందుచేత ప్రభుత్వానికి వాళ్ళయొక్క కష్టనష్టాలను తెలుసుకొనేదానికి అవకాశంలేదు. కనుక ప్రభుత్వమే ఏదైనా ఒక అవకాశం కల్పిస్తే క్షేమకరంగా ఉంటుందని నేను మనవి చేస్తూ ఉన్నాను ఎక్కువ మాట్లాడేదానికి మా విప్‌గారు (whip) గారు ఒప్పుకోరు. కొద్దిపాటి మాట్లాడాలి. హరిజనులకు యిండ్లస్థలాలు, సొసైటీలు కట్టించడం, ఒక్కొక్క ఇంటికి 750 రూపాయిలు ఇవ్వడం కొన్నిచోట్ల జరుగుతున్నాయి అది వాస్తవంగా successful కాలేదు. వాళ్ళుకూడ ఆదాయం పొందలేదు. ప్రభుత్వానికి నష్టం అవుతూనే ఉన్నది. పైగా హరిజనులకు రు 300, 200 లు. వ్యవసాయానికి ఎద్దులకు ఇస్తాము అనేదికూడ ఒక స్కీము ఉన్నది అటువంటివన్నీ వదలి, general గా అందరికీ, సమిష్టిగా ఏది ఉపయోగ పడుతుందో దానినే ఎక్కువ అయినప్పటికినీ చేస్తే బాగాఉంటుందని నేను మనవి చేస్తున్నాను ఎవరెవరికి యిబ్బంది ఉందో వాళ్ళకు ఇళ్ళ స్థలాలు అవసరం అని మనకు తోస్తుందో, వాళ్ళు అర్జీలు పెట్టుకోకుండానే ప్రభుత్వమే విచారించి జనాభానుబట్టి, అక్కడ ఉండే ఇండ్ల విస్తీర్ణాన్ని బట్టి ఈయనకు అవసరమని దానిని ముందుగానే ఏర్పాటు చేసిపెట్టిఉంటే చాల బాగా ఉంటుంది. ఇండ్లస్థలాలు ఇవ్వడమే కాకుండా ఆ స్థలాలలో ఒకచోట ఉన్నయిండ్లను ఎత్తి ఇంకొకచోట కట్టుకునే సందర్భంలో అటువంటి హరిజనులకు కనీసం రు. 50 కి తక్కువ కాకుండా ఏదైనా ఉచిత వేతనం ఇస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. మానియోజకవర్గంలో ఉండే కష్టసుఖాలు మీ

ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను నాని యోజకవర్గంలో పెన్నానది, సగిలేరు, చెయ్యేరు మున్నగునదులు, దేశంలో ఉండే బ్రహ్మాండమైన కొండలు అన్నీ మా తాలూకాలోనే ఉన్నాయి కొండలమధ్యలో గ్రామాలు, భూములు ఉన్నాయి తగువైన వసతులులేవు. దానికి ప్రభుత్వం కట్టదలచిన గొప్ప ప్రాజెక్టులు ఏవైన అన్వయిస్తాయా అంటే ఎప్పటికి వచ్చేదానికి వీలులేదు. అటువంటి పరిస్థితిలో కొండ సెలయేరులు, ఈ నదు... వసతులు కల్పించడానికి 46 నుంచి ప్రయత్నం జరుగుతూనే వున్నది అవి అంచనాలు సంపూర్ణంగా తయారైనాయి. అవన్నీ minor irrigation schems. అది మంత్రిగారి దృష్టికి తెచ్చివున్నాము. అవి ఆలస్యం జరగకుండా సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలని మనవి చేస్తున్నాను నదులవద్దనుంచిపోయే దానిలో కనీసం రు 50 అయినా ఎకరాకు మా రైతులు ఇస్తారు జాస్తి ఇవ్వలేరు వాటన్నిటికి వీలువున్నచోట్ల పంపింగ్ స్కీములు పెట్టాలని మనవిచేస్తున్నాను. పంపింగ్ స్కీముకు 4, 5 చోట్ల అంచనాలు తయారై వాళ్ళ rules కు రైతులకు అదంతా సమన్వయం కాకుండా ఆలస్యం జరుగుతూ వున్నది ఆ విషయం ప్రత్యేక దృష్టితో తీసుకురావాలని మనవిచేస్తున్నాను ఏ విధమైన వసతులులేని మాధవరం వగైరా గ్రామాలకు electricity తప్ప ఏమీలేదు అది estimate అయి, అంచనాలన్నీ తయారై ready గా వుంది నగిలి ప్రాంతానికి మాధవరం ప్రాంతానికి poles కూడ నాటినారు. ఆ పైన యుద్ధం వచ్చినందువల్ల ఆర్థిక పరిస్థితినిబట్టి నిలుపుదల చేసినట్లు వున్నది సాధ్యమైనంత త్వరలో చేయించాలని మనవి చేస్తున్నాను నెల్లూరునుంచి మా తాలూకాలోకి, రెండు జిల్లాలకు సమగ్రమైన వసతులు గలిగే 9 మైళ్ళ చిన్న రోడ్డు వున్నది. అది పూర్తిగా పాడైపోయింది. దానిలో 20 వేల జనాభాకు-అండమాన్ దీవుల మాదిరిగా వున్నది నెల్లూరు జిల్లా. కలవాయి, బంగాళా సరిహద్దులో నుంచి మాసరిహద్దువరకు 11 మైళ్ళ రోడ్డువేసినట్లయితే రెండు జిల్లాలకు దగ్గర ప్రాంతంలో కొంచం వసతి కలుగుతుంది ఆ ప్రాంతానికి మేలు కలుగుతుంది అది ఇదివరకే అనేక రికార్డులు వున్నాయి అదికూడ చూడవలసిందని మనవిచేస్తూ ఈ అవకాశం లభింపజేసినందుకు సంతోషిస్తున్నాను.

శ్రీ సి బాలిరెడ్డి — అధ్యక్షా మహాశయా, దాదాపు 40 రోజులనుంచి ఇక్కడ సమావేశాలు జరిగినాయి. ఈరోజు అందరూ వారినియోజకవర్గాలకు వెడితే ప్రజానీకం అంతాఅడుగుతారు. ఇన్నిరోజుల నుంచి ఇంత డబ్బు sanction చేశారు. మాకు ఏమైనా సౌకర్యాలుచేశారా అని మొట్టమొదటగా అడుగుతారు.

వారుచెప్పినటువంటివన్నీ దాదాపు ఒక మాసం నుంచి విన్నవించుకుంటున్నాము. చెరువులు కావాలి అన్నాము కరెంటు కావాలి అన్నాము బస్సులు లేకుంటే బస్సులు కావాలి అన్నాము రోడ్లువేయాలి అన్నాము. ఇన్నికోరినప్పటికి, కడపటికి అందరికి రిక్తహస్తం చూపించారు. ఇంతడబ్బు ఖర్చుపెడుతూ ఏమైనా అభివృద్ధి పనులు చేశారా అంటే మేము విన్నవించుకున్న వాటికి యింతవరకు ఒక్కదానికికూడ జవాబులేదు ఏదో చూస్తాము, చేస్తాము అని తప్ప, ఇంక ఎక్కువ మాట్లాడితే కోస్తాము అనేదితప్ప ఇంతకన్న ఎక్కువలేదని విచారంగా ఉన్నదే కాకుండా నిస్పృహతో మా ప్రజానీకానికి చెప్పకోవలసి వచ్చినందుకు చాల బాధపడుతున్నాము అక్కడ ఉన్నటువంటి చిన్న ఉద్యోగస్తులు, గుమాస్తాలుగాని ఇంకెవరైనాగాని ఏదైనా తప్పులు చేసినారు ఈ విధంగా మా కోరికలు ఉన్నాయని చెపితే, మంత్రులు files చూసి ఈసభ్యుడు ఏమి చెబుతున్నాడు అక్కడ జరుగుతున్న పనులు ఏమిటి? ఉద్యోగస్తులు ఏమిచేసినారు? వారిపైన చెపుతున్నారా అనే విచారణ ఏమాత్రంకూడ లేదని నేను అనుకుంటున్నాను. ఉదాహరణకు కొన్నిచెపుతున్నాను మా తాలూకాలో నాయుడుచెరువు అనేది కట్టాలి అని చెప్పితిని ఎప్పుడో 57 వ సంవత్సరంలో ఒక ఇంజినీరు అక్కడికి పోయి చూడకుండానే ఒక G O. pass చేసినాడు ఇక్కడ నీళ్ళునిలవవు అనో నీళ్ళు ఉంటే నష్టం వస్తుందనో ఏదో వ్రాశాడు నేను లాలూచి అనడంలేదుగాని పెద్దభూస్వాములు ఆచెరువును ఆక్రమించుకొని ఉంటే వారు ఆ ఇంజినీరుతో షరీక్ అయి ఈవిధంగా వ్రాయమని చెపితే ఆయనవ్రాస్తే ఈరోజుకుకూడ, నేను దాదాపు 10 తూరులు విన్నవించుకున్నప్పటికి 1957 వ సంవత్సరంలో జారీచేసిన G.O. చూపిస్తారు ఈ సభ్యుడు 10, 15 తూరులు చెపుతున్నాడని ఇంతవరకు మరల ఇంజనీరును పంపి విచారించిన పాపాన పోలేదు రాష్ట్రంలో electricity లేనటువంటి తాలూకా ఏదైనా ఉన్నదాఅంటే అది ఒక్క పులివెందల తాలూకా అని మాత్రమే చెపుతున్నాను. ఇన్ని కోట్లు ఖర్చుపెడుతున్నాము ఒక గ్రామం నుంచి ఇంకో గ్రామానికి వేసినారా? వేసేదానికి ప్రయత్నం అయినా చేస్తారా అంటే అది ఇప్పుడు వీలుకాదు అంటున్నారు

ఇంక బస్సులను గూర్చి చెబుతాను. అక్కడ నానఫిషియల్ మెంబర్ని కూడ ఒకరిని వేశారు. ఇంతకుముందు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చెబుతూ కమిటీలలో అపోజిషన్ పార్టీ వానిని వేస్తేమంచిదని అన్నారు. ఎవరినో ఇప్పుడు వేస్తున్నారు. సంతోషమే. అక్కడ R.T.A. Board వుంటుంది. ప్రతినిధింగుతు

మమ్మల్ని సలహాలు పంపమంటారు మేము ఇప్పుడు సలహాలు పంపడంలేదు కారణం, వినేవారు ఎవరూ లేరు. ఎప్పుడైనా కష్టపడి పంపితే ఇది అపోజిషన్ పార్టీవాడు పంపినాడా, కాంగ్రెసువాడు పంపినాడా అనిచూస్తారు. బస్సులువాటి ఇష్టంవచ్చినట్లు అవి నడుస్తున్నాయి ప్రొద్దున్న వెళ్ళి సాయంత్రంవస్తాయి ఇక్కడ ప్రశ్న అడిగితే రోడ్డుబాగుండ లేదుఅని సమాధానం చెబుతారు. అక్కడ బస్సులు నడుస్తూనే ఉంటాయి. ఇక్కడమాత్రం జవాబు ఆవిధంగా వస్తుంది అందువలన వీరికిచ్చే సూచనలకు ఇక్కడ విలువలేకుండా పోతున్నది. ఇదొక్కటేకాదు, ప్రతి విషయమూ అలాగే ఉన్నది. కర్నూలు జిల్లాలో హాస్పిటల్ ఉన్నది. రాయలసీమ అంతటికి అది పెద్ద హాస్పిటల్. సభ్యులు చెప్పినట్లుగా చేయు కమిటి లేకపోవడంచేత ఆపరేషన్స్ చేయడం కష్టమవుతున్నది. మూడు మాసాలయినది మామూలుగా చెప్పుకోవడమేగాక వ్రాతపూర్వకంగా మంత్రిగారికి తెలుపుకోనడం జరిగింది చూస్తాం, చేస్తాం అనడంతప్ప ఏమాత్రం ప్రయత్నించక పోవడము విచారకరం. ఈ ప్రభుత్వం మనం చెబితే చేస్తుంది. క్రింది ఉద్యోగస్తులు వ్రాస్తే అవుతుంది, మనకు తప్పకుండా సౌకర్యం చేకూరుతుంది అని ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా చేయవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ —అధ్యక్షా, ఈ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. 1936 నుంచి హరిజనులకు భూములు ఇచ్చే కార్యక్రమం పరిష్కారం కాకుండా ఉంది. ఇంతవరకు సర్వే సెటిల్మెంటు నిర్ణయంకాలేదు. అలాగే 1933 నుండి టాంకు పోరంబోకులున్నవి. చెరువు కట్టలు, రైతు ఆయకట్టుకు పోగా మిగిలిన భూములు ఉన్నవి. హరిజనులు ఇతర పేదవారు సాగుచేసుకుంటూ ఉన్నారు గత సంవత్సరం ఉద్యోగులు వారిని తొలగించారు. వారెంతో suffer అవుతున్నారు. ఇది మంచిదికాదు. వారి విజ్ఞప్తిని ఆలకించవలసినదిగా కోరుతున్నాను.

ఇళ్ల స్థలాలగూర్చి సోషల్ వెల్ఫేర్ డిమాండులో నేను మాట్లాడలేదు. ఈ విషయంలో చాలా జాప్యం జరుగుతున్నది కోర్టుల్లో రిట్ వేయడంవల్ల కొంత ఆలస్యం జరుగుతున్నది ఖాళీ స్థలాలు అనేకం ఉన్నాయి. హరిజనులకు ఈ స్థలాలు ఇస్తూ వారు ఇళ్ళు కట్టుకునేట్లు చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను,

గ్రామాధికారులకు జీతాలు ఎక్కువ ఇవ్వడం విషయం వుంది. గ్రామాధికారుల డెప్యూటేషను సందర్భంలో మంత్రిగారు చెప్పారు గ్రామాధికారులకు చాలీచాలని జీతాలుండి, ఏమీ ఆధారం లేకుండా ఉంటున్నారు, విలేజ్ పోలీసు కూడ సఫర్ అవుతున్నాడు. వారు అన్ని డిపార్టుమెంటులకు సంబంధించి పని చేయాలి హెల్తు డిపార్టుమెంటు, రెవెన్యూ అన్నీను వారి కష్టానికి తగిన ఫలితం రావాలని కోరుతున్నాను ధరలు దినదినానికి పెరిగిపోతున్నాయి జీతాలు పెంచినా ధరలు కంట్రోలు చెయ్యకపోతే జనము కష్టపడుతున్నారు ముతక బియ్యం ధర 8 అణాలని నిన్ననే పేపర్లో ప్రకటించారు. ఇంకా కొన్ని రకాలిచ్చారు స్టేటు మొత్తంమీద గ్రామాలలో కూడ అది జరగాలి. సకాలంలో వర్షాలులేక పంటలు పోయాయి. తిండిగింజల అవసరం అందరికిఉంది. ధరలు నిర్ణయించి తక్కువ ధరకు పేదప్రజానీకానికి అందజేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణం జిల్లాలో పది లక్షల రూపాయల లోన్సు తెచ్చాము మార్చి 8 న యిచ్చారు, మార్చి నెలాఖరుకు పూర్తిచేయకపోతే రద్దుచేస్తామంటున్నారు ఈ లోపున పూర్తికావడం అసంభవం. అసలు అవ్వదు. రెండు, మూడు మాసాలు ముందుగానైనా ఇచ్చి మార్చి నెలాఖరుకు కంప్లీట్ చెయ్యాలంటే బాగుండేది. ఇప్పుడు ఈ డబ్బు లాప్సు అయిపోతుంది. జూన్ వరకు వర్షాలురావు కాబట్టి అంత వరకు టైమిచ్చి పూర్తిచేయాలంటే నిజంగా సహాయం చేసినవారమవుతాము, దేశంలో నీటి సరఫరా బాగావుంటే అభివృద్ధికి దారితీస్తుంది కాబట్టి అక్కడ టైము ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ప్రతి గ్రామంలోను నూటికి 25—30 కుటుంబాలవారు చేపలు పట్టే బలిజీలు, జాలర్లు వుంటున్నారు. నా గ్రామంలో అటువంటి వారివి 1500 కుటుంబములు ఉన్నాయి వారు ఇదివరకు చెరువులలోను గడ్డలలోను చేపలు పట్టుకొని జీవించేవారు. మత్స్య పరిశ్రమ ప్రభుత్వమే తీసుకోవడంవల్ల వారికి వృత్తులు లేకుండా పోతున్నాయి పంచాయతి రాజ్యంలో— చెరువులు వేలంపాటలు వేస్తున్నారు. వారు వారి ఇష్టం వచ్చిన వారికి ఇస్తున్నారు. ఆ కుటుంబాలవారు చాలా సఫర్ అవుతున్నారు: ప్రభుత్వం ఈ విషయాన్ని దూరదృష్టితో ఆలోచించి వృత్తులు పోయినవారికి సహాయం చేస్తే బాగుంటుంది. చేపల పరిశ్రమకు సంబంధించినవారు అనేక గడ్డుసమస్యలు ఎదుర్కొంటున్నారు పూర్వం వారికి ఉండే చెరువులు వారికి వదిలిపెట్టితే వారి జీవితానికి ఉపయోగపడుతుంది అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ వేళతో బడ్జటు డిస్కషన్ పూర్తి అయిపోతోంది. ఒంగా ప్రెసిడెంటు, మొత్తం దేశానికి యిక్కడ జరిగే కార్యక్రమం ఇస్తున్న ప్రెస్సుకు, ఈ స్టాఫ్ కు—పూర్తి సహకారం చేస్తున్న వారందరికి మొట్టమొదట థాంక్సు చెప్పడం నా బాధ్యత. బడ్జటు తయారు చేయడంలో మనం యింకా పాత పద్ధతులలోనే వున్నాము. ఇది మార్పు చేయకపోతే బాగుండదు. ఖర్చుకు ఆడిట్ ఉన్నది కాని, ఆదాయానికి సంబంధించి ఇంతవరకు ఆడిట్ లేదు. సెంట్రలు గవర్నమెంటులో రెవిన్యూ ఆడిట్ అని ఒకభాగం ప్రారంభిస్తున్నారు. అదికూడ సమగ్రంగా తీసుకోలేదు. ఇన్ కంటాక్సుకు సంబంధించి సంవత్సరకు ఆడిట్ తీసుకుంటామన్నారు, ఇంగ్లండ్ లో హాల్డెన్ అనే ఆయన— ఇంగ్లాండును మదర్ ఆఫ్ పార్లమెంట్ అంటాము.—ఒకమాట వ్రాశారు. "Where administration merges into policy, the danger of wastage inevitably grows, for the action at each stage always presents itself as a choice between difficult and in many cases expensive course" దీని ఉద్దేశమేమంటే అడ్మినిస్ట్రేటివ్ పాలసీ ఒకేవిధంగా ఉంటే చిక్కు వస్తుంది కనుక అడ్మినిస్ట్రేటివ్ వింగ్ వేరు, పాలసీ వింగ్ వేరుగా వుండవలసిన పరిస్థితివుంది. అడ్మినిస్ట్రేటివ్ గా లెక్కలు తీసేది పాలసీలోకి రాకుండా వుండాలి. కలెక్షన్సు విషయంలో ప్రభుత్వ పాలసీమాత్రం కాకుండా—వీరిదగ్గర వసూలు చేయవచ్చు, వారి దగ్గర వసూలు చేయవద్దు అనే పద్ధతి తప్పుగా ఉంది. హాల్డెన్ గారు చెప్పినట్లు అడ్మినిస్ట్రేటివ్ గా వసూలుచేసే బాధ్యత ఆఫీసరులకు అప్పచెప్పవలసిన అవసరం ఉందని చెబుతున్నాను.

(Mr. Speaker in the Chair.)

లాండ్ రెవిన్యూ, సేల్సుటాక్సు—ఇన్ కం ఆడిట్ పెట్టవలసిన అవసరం ఉంది. పెద్దలంతా తప్పించుకు పోతున్నారు. చిన్నవారంతా ఇరుక్కుంటున్నారు ఇదిచాల ప్రమాదమైన స్థితి. హెరాస్ మెంటు చిన్న ప్రజలమీద చేయడం జరుగుతోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం లాండ్ రెవిన్యూ 12 కోట్లు, ఎక్సైజు 5 కోట్లు సేల్సుటాక్సు 3 కోట్లు మొత్తం 20 కోట్లు అరియర్స్ ఉంటున్నది. దీనికి కారణ మేమంటే ఇది పెరినియల్ గా వస్తున్నది, ఇప్పటిదికాదు అంటున్నారు ఆడిట్ ఎకౌంట్సులో కష్టం వస్తుంది ఆకౌంట్సు తయారుచేసేటప్పుడు కంబర్సం బడ్జటుగా కాకుండా—ఇకనామిక్ క్లాసిఫికేషన్ ఆఫ్ బడ్జట్ అని మదరాసు గవర్నమెంటు అబ్జర్వు చేసింది. ఈ సంవత్సరం, నిరుడుకూడ సెంట్రలు గవర్న

మెంటుకూడ తీసుకుంది. దీనివల్ల ఇన్‌వెస్ట్‌మెంటు, ఖర్చు, ఆదాయం, నష్టం, లాభం ఏంతెంత అనేది ఖచ్చితంగా తెలుతుంది. వారి బడ్జటు రెండువేల కోట్ల రూపాయల వరకు ఉంది. మొత్తం 12 పేజీలలో గ్లింప్సెస్‌గా ఇవ్వగలిగిన స్థితిలో తయారు చేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియన్సీలో వేస్ట్ జరుగుతోంది, మార్పు చేయాలి అనుకొన్నాము. సెంట్రలు గవర్నమెంటువారు ప్రాజెక్టు కమిటీ స్కీమ్ ఆన్ కాస్ట్ రిడక్షన్ అని ఒక కమిటీ వేశారు

"It is difficult to dissociate the pattern of organisation of the construction or productive agency from the scheme of cost-reduction"

ఈ నాడు క్రియేట్ చేస్తున్న ఆర్గనైజేషన్స ఆన్ని హెవీహెడ్స్‌తో ఉండి ఓవర్ హెడ్ ఛార్జస్ ఎక్కువ ఆయేటప్పటికి కన్‌స్ట్రక్షన్‌లో వచ్చే ఖర్చుకూడ ఎక్కువ అవుతున్నట్లుగా కనబడి—ఇది తప్పు అవుతోందని చెపుతున్నాను. సెంట్రలు గవర్నమెంటు ఇంకొక కమిటీ వేసింది. స్పెషల్ సబ్ కమిటీ The Sub-Committee constituted to go into the question of ensuring economy submitted its recommendations and the State Governments have been requested to act on those recommendations: The Committee made the following recommendations:

సెంట్రలు గవర్నమెంటు ఇరిగేషన్ అండ్ పవర్ వారి ఈ సంవత్సరపు నివేదిక చదువుతున్నాను, అందులో 11 ప్రపోజల్స పెట్టారు.

1. Coordinated Basin-wise development.

2. Adequate investion before taking up a project.

3. Relaxation in specifications and designs criteria.

4. Improvements in design with the assistance of model tests.

5. Designs of all components of a project to be consistent with the useful life of the scheme

6. Proper planning of the method and programme of construction.

7. Proper choice of agency for construction.

8 Procuring and stock-piling of stores and equipment.

9. Introduction of cost-control and quality-control units in projects under construction,

10. Relaxation of the diverse conditions and specifications of contract and ensuring quick payment.

11. Profitably utilising the knowledge gained in other projects.

ఆ 11 పాయింట్సులో ఏ విధంగా కన్‌స్ట్రక్షనల్ ఇకానమీ ప్రారంభించాలో చెప్పారు. అది మనం ఆరంభించవలసిన అవసరంవుంది. ఇప్పుడున్న బడ్జెటింగ్ క్లాసిఫికేషన్‌లో మార్పు తెచ్చారుకాని మిసిలేనియస్‌గా వున్నది. తమరు గుర్తించే వుంటారు, మిసిలేనియస్ అక్కౌంటుగా ఒక భాగం ప్రస్తుతం తేమరవస్తే అప్పొప్పుడు ఒకసారి, ప్లానింగు మంత్రిగారు ఒకసారి జవాబులు చెప్పవలసి వచ్చింది. ప్రోపర్ - కండెన్సింగ్ లేకుండా ఇష్టంవచ్చినట్లు పాయింటు బ్లాంక్‌గా అమ్నిబస్‌గా—అక్కౌంటులో వస్తున్న పొరపాటు దీనిని సెంట్రలు గవర్నమెంటు బడ్జటు ప్రపోజల్స్‌మీద చాల కమిటీలు వేసారు వారిచ్చిన సజెస్టియన్స్ వర్క్ అవుట్ చేసి ఆలోచించకపోతే బడ్జటు బరువు వుంటుందితప్ప చదివే వారుండడంలేదు. సింపిల్, అండర్ స్టాండింగ్ గల బడ్జటు కావాలి. Appropriation కు వచ్చేసరికి ఓన్లీ అప్పులు వుంటున్నాయి. Re-appropriation కు ఇచ్చిన లెక్కలు చూస్తే sanctity of the budgeet. sanctity of the legislature sanction లేకుండా పోతోందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు శిస్తుల వ్యవహారం చూచినా, వచ్చే శిస్తులు వసూలు చేయకుండా. ఎంతవసూలు చేసేది అర్థం చేసుకోకుండా అదనంగా వేస్తే సామాన్య ప్రజానీకానికి భారమైపోతుంది Public Accounts Committee లో వస్తూంటాయి. Government undertakings అనేకం ఉన్నాయి వాటిని గురించి సమగ్రమయిన రిపోర్టు ఇవ్వడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చేస్తోంది. అదేవిధంగా ఇక్కడ చేయాలంటున్నాము. ఏఏ కంపెనీలలో ఎన్ని భాగాలున్నాయి, ఏ సంవత్సరంలో ఎంతలాభం, లేదా నష్టం వస్తున్నది. ఇవన్నీ తెలియజేయాలి, నేషనలైజేషన్ సిద్ధాంతంగా ఉన్నప్పుడు దానిని encourage చేయకపోతే నష్టం వస్తుంది. బడ్జటు విధానాలు మార్చి waste తీసేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బి. నరసప్ప (పత్తికొండ) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన Appropriation Bill ను సమర్థిస్తూ నాకు తోచిన సూచనలను చేయదలుచుకున్నాను మొన్న నేవారు పదవీ స్వీకారం చేసిన తరువాత ఆంధ్రప్రజానీకానికి రేడియోద్వారా సందేశం ఇస్తూ administration లోని inefficiency ని red tapism ను ఆరు నెలలలోనో సంవత్సరంలోపలనో రూపుమాపుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న administration లో కొన్ని అవకతవకలు ఎట్లా జరుగుతాయో వారి దృష్టికి తమద్వారా తీసుకురాదలుచుకున్నాను. సెక్రటేరియట్‌లో రివెన్యూ డిపార్టుమెంటులో ఒక Faked G.O. issue అయినది.

Faked G.O. Ms. No 1258 Revenue dated 10—8—1962. By this G.O. all the Ministerial Head-clerks were upgraded to Deputy Tahsildar's grade.

అది issue అయిన నాలుగు నెలల తరువాత Accountant General దానిని కమన్కాని నోటీసులోనికి తీసుకురాగా రెండవ G.O. Ms. 1902 dated 4—12—62 issue అయినది.

Again G O. Ms. No 1902 Revenue dated 4--12--1962. This is a faked G.O. All the M.H.Cs. posts were downgraded to U.D.Cs. Luckily this is applied to only Andhra area

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఏవిధంగా చూచినా అంతకు ముందున్న తెలంగాణాలోనే efficient గా బాగా పరిపాలన ఉంది అని చెప్పుకొంటున్నమనం ఇటువంటి జీ.ఓ. ఎట్లా create అయినదో ఆలోచించాలి. జీ ఓ issue కాగానే U.D.C. మొదలు మినిస్టరు వరకు పోవాలిగదా. ఈ జీ వో. ఎట్లా issue అయినదో ఊహించాలని చెబుతున్నాను. మన efficiency ని గురించి కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను. Chief Secretariat బ్రహ్మాండమైన ఆఫీసుగా తయారు అవుతోంది దినదినానికి బ్రాంచిలు, పోస్టులు ఎక్కువ అవుతున్నాయి. ఒకే Chief Secretary ఉంటున్నారు. వారికి ఎన్నో పనులు ఉండడంవల్ల అన్నీ [illegible] కంట్రోలు చేయడంలేదు. వారికి తోడుగా additional Chief Secretary post ను create చేసి వారికి కొంత work allot చేసి ఇంకొక Chief Secretary మాకుండాలంటే బాగుంటుంది. రెవెన్యూబోర్డు abolish చేస్తామంటున్నారు. [illegible] Regional Commissioner's post

create చేసి అక్కడకూడ efficient administration ను పెడితే బాగుంటుందని నా suggestion. వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ఒక నెలలో మూడుసార్లు సామర్లకోట విశాఖపట్నం, రాజమండ్రి ఒక బోర్డు మెంబరు tour వేసుకున్నాడంటే దుబారా ఖర్చుకాదా అన్నారు. ఈ దుబారా ఖర్చును అవినీతిని రూపుమాపడానికి అక్కడక్కడే కొన్ని posts create చేసినట్లయితే బాగుంటుంది. కోఆపరేటివ్ డిపార్టుమెంటులో Joint Registrars for regions ఏర్పాటుచేశారు. అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో కూడ create చేశారు. అట్లాగే రెవెన్యూ బోర్డుకు బదులుగా Regional Commissioners ను create చేసి area కు ఒకరిని పెడితే వ్యయం తగ్గుతుందని నా సలహా. ఇక anti-corruption డిపార్టుమెంటు ఉంది. ఈ డిపార్టుమెంటును పెట్టి రెండు మూడు సంవత్సరాలైనప్పటికి వారు చేసిన ఘనకార్యాలు కనబడడంలేదు వారు ఎవరో చిన్న ఆఫీసర్లను book చేస్తున్నారే కాని పెద్ద ఆఫీసర్లు వారికంటికి కనిపించడంలేదు. కర్నూలు జిల్లాలో రెండు సంవత్సరాలక్రితం అక్కడ R.T.O. మీద corruption case book చేయబడ్డది ఇంతవరకు enquiry జరుగలేదు ఇంత slow గా కాకుండా book చేయగానే dispose చేయాలని ముఖ్యమంత్రిగారికి సలహా ఇస్తున్నాను మాజీ ముఖ్యమంత్రిగారైన సంజీవరెడ్డిగారు పదవి స్వీకారం చేసిన తోడనే కులమత వర్గ రహితమైన నిష్కల్మషమైన పరిపాలన ఇస్తామని హామీ ఇచ్చారు. వారిలో వం ఉండదనుకుంటాను. వారు ఎన్నోవిధాల busy గా వుండవచ్చును. జిల్లాలలో జరిగే administration చూస్తే మాత్రం ఒక గ్రూపు లీడర్ల చేతులలో చిక్కిపోయిందా, ఒక జిల్లా ఒక గ్రూపులీడరుకు ఇచ్చారా అనిపిస్తున్నది. ఒక గ్రూపుకు చెందిన వారికే పనులు జరుగుతున్నాయి. మిగిలిన వారికి పనులు జరగటంలేదు. ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తెస్తున్నాను

Mr Speaker :— So far as your own groups are concerned you can raise all these things in your own party meeting. You could have brought these to the notice of your Leader or the Congress Party or something like that. Why bring in those things here.... I can understand if it only belongs to one party and not the other parties. There is a point in the Opposition Parties claiming representation in the Committees. Very good. Go on ...

శ్రీ కె. వి. నరసప్ప :—Director of Industries office పెద్ద బ్రహ్మాండమైన ఆఫీసు అక్కడకు వెడితే మాట్లాడేవారు లేరు. పరిశ్రమలను డెవలప్ చేసే బదులు ఉద్యోగాలు ఎక్కువ create అతున్నాయి. Stainless steel distribution గురించి మద్రాసు హైకోర్టులో ఒక writ petition file చేయవలసి వచ్చింది అక్కడ writ admit అయినది. త్వరలో విచారణ జరుగుతుందేమో ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. Social Welfare department లో 1—4—64 నుంచి backward classes పట్టికను తీసివేశారు. సంవత్సరానికి రు. 1500 లు లోపు ఆదాయంగల వారికి merit పై స్కాలర్ షిప్పులు ఇస్తాము అన్నారు దానివల్ల పేదవర్గం చాలా దెబ్బతింటోంది Backward classes కు చెందిన ఒక head constable కూతురు 60% మార్కులు తెచ్చుకుని తిరుపతి విశ్వవిద్యాలయంలో M. A. చదువుతోంది ఆమెకు స్కాలర్ షిప్పు లేదు. నేను Director of Social Welfare ఆఫీసుకు పోయి అడిగితే in-come మాత్రె రు 1500 లు లోపే ఉంది కదా, మార్కులు వచ్చాయి కదా అంతే ఉన్న funds నే adjust చేయాలి కదా, అందువల్ల రు. 30 లు లోపు ఆదాయం ఉన్నవారికే స్కాలర్ షిప్పులు వస్తున్నాయి అని చెప్పారు అంటే కనీసం విరుపేదలైన వారికి కూడా కాలేజీలలో చదువుకునే అవకాశం లేకుండా పోతోంది. వీటివన్నింటిని ముఖ్యమంత్రిగారు బాగా ఆలోచించి సరిదిద్దవలసిందిగా మనవి చేసుకుంటూ విరమిస్తున్నాను

شری سلطان صلاح الدین اویسی (پتھر گھٹی) - اسپیکر سر - آج تصرف بل کے اُوپر سب سے پہلے مجھے جو کہنا ہے وہ یہ ہے کہ سب سے بڑی چیز ہمارے پاس جو حیدرآباد میونسپل کارپوریشن ہے اس کے ڈیمانڈس پیش ہی نہیں کئے گئے حالانکہ یہ شہر کا ایک ایسا اہم مسئلہ ہے جسے تمام شہر حیدرآباد کے لوگ جانتے ہیں - آج کل میونسپل کارپوریشن کی جو حالت ہے وہ کسی سے ڈھکی چھپی نہیں ہے - بجائے اس کے کہ وہاں عوامی مسائل کو حل کیا جائے ایسا معلوم ہوتا ہے کہ میونسپل کارپوریشن پہلوانوں کا ایک اکھاڑا بن چکا ہے - جہاں پر ڈنڈے چلتے اور کشتیاں ہوتی ہیں - اگر آپ اخبارات دیکھیں تو معلوم ہوگا کہ کارپوریشن کا کیا عالم ہوگیا ہے - عوام

نے اگر ممبروں کو منتخب کیا تھا تو اُن کے مسائل کو حل کرنے کے لئے کیا تھا نہ کہ پہلوانوں کا دنگل بنانے کے لئے کیا تھا ۔ آج جو حالت ہو رہی ہے خود اگر ہم دیکھیں تو معلوم ہوگا کہ حکومت ہر سال دس لاکھ روپیہ میونسپل کارپوریشن کو دے رہی ہے لیکن سنہ ۱۹۵۸ ع کے بعد سے آج تک میونسپل کارپوریشن نے اس میں سے صرف ڈھائی لاکھ روپیہ خرچ کیا اور ہر سال وہ روپیہ لیپس (Lapse) ہوتا جارہا ہے ۔ ہر سال اُس روپیہ کا صرفہ نہیں ہوتا حالانکہ شہر میں عوام کی ضروریات بڑھ گئی ہیں ۔ اس تعلق سے خود گورنمنٹ کا جی ۔ او آچکا ہے کہ کارپوریشن اس روپیہ کو خرچ کرے لیکن نہایت افسوس کی بات ہے کہ خود کانگریس کی آپس کی گروپ بالیٹکس اتنی بڑھ چکی ہے کہ وہاں کوئی کام نہیں ہو رہا ہے ۔ عوام نہایت پریشان اور انتظار کے عالم میں مبتلا ہیں ۔ اگر ایک گروپ برسراقتدار آتا ہے تو پہلے کے گروپ کے کاموں کو منسوخ کرتا ہے ۔ ان کے جتنے بھی رزولیشن ہوتے ہیں وہ ختم کردے جاتے ہیں ۔ پہلے کے کمشنر کے کاموں کو بھی منسوخ کردیا جاتا ہے ۔ سب سے پہلے میں یہ کہونگا کہ کارپوریشن کی اصلاح کے لئے جتنے کونسلرس ہیں اُن کی تنخواہ مقرر کردی جائے ۔ ایک حد مقرر کردی جائے کہ اس سے زیادہ کسی کو تنخواہ نہیں دی جائیگی ۔ یہ ایک اہم چیز ہے جس کے لئے خود گورنمنٹ نے بھی جی ۔ او نکالا اور یہ کہا ہے کہ پچاس روپیہ سے زیادہ نہیں دئے جائینگے ۔ یہ گورنمنٹ کا جی ۔ او آیا گزٹ میں بھی شائع ہوا ۔ لیکن اس تعلق سے آج تک اس پر کوئی عمل نہیں کیا گیا ۔ گورنمنٹ کو چاہئے تھا کہ اس پر فوری عمل کرواتی ۔ لیکن آج یہ بہانہ تراشی ہے کہ کارپوریشن ایکٹ میں امنڈمنٹ کیا جائیگا ۔ اس کے بعد ان تمام چیزوں پر عمل کیا جائیگا ۔ یہ ایک ایسی تکلیف دہ بات ہے کہ گورنمنٹ جو دس لاکھ روپیہ دیرہی ہے اس کے باوجود بھی ان دس لاکھ روپیوں کو خرچ نہیں کیا جاتا ۔ اسی طریقہ سے شہر کی بیروزگاری کے تعلق سے جو دس لاکھ روپیہ

سالانہ رکھا گیا وہ بھی خرچ نہیں کیا جاتا بلکہ وہ روپیہ بھی اسی طرح لیپس ہورہا ہے ۔

دوسری چیز جو ہمارے شہر میں ہے مجھے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ کانگریس بنچس سے تو یہ کہا جاتا ہے کہ فرقہ واریت کو دبادیا جائیگا اور ایسے الفاظ استعمال کئے جاتے ہیں " کچل دیا جائیگا " ۔ لیکن تھوڑے دنوں سے ہم خود دیکھتے ہیں کہ کانگریس ۔ جن سنگھ اور آریہ سماج ہی کے پلیٹ فارم سے مسلمانوں کے خلاف تقریریں کی جاتی ہیں ۔ کسی واقعہ کا اشتعال دیا جاتا ہے ۔ کیا یہ فرقہ واریت کانگریس کی نہیں ہے ؟ خود جن سنگھ کے جلسوں میں بیٹھکر کہتے ہیں کہ ان کو پاکستان چلے جانا یا شدھی ہوجانا چاہئے ۔ یہ تمام چیزیں ہو رہی ہیں اور شہر کی فضاء کو خراب کرنے کی کوشش کی جارہی ہے ۔ اگر خود ان کی اسپیچس کو منگوا کر دیکھیں تو معلوم ہوگا کہ کس طرح سے اشتعال اور انتشار پیدا کرنے کی کوشش کی جارہی ہے ۔ اگر کسی دوسری سمت سے ہوتا تو خیر کوئی اہم بات نہ تھی ۔ لیکن کانگریس ایک رولنگ پارٹی ہوتے ہوئے ایسے لوگوں کے جلسوں میں جاکر — جن سنگھ کے لوگوں کے جلسوں میں جاکر کانگریسی تقریر کرتے ہیں اور مسلمانوں کو یہ کہہ رہے ہیں کہ آج ہم ان کو ختم کردیں گے ۔ میں نام لیکر کہہ سکتا ہوں ۔ پرسوں گھانسی بازار کا جو جلسہ ہوا اس میں کتنے کانگریسی شریک تھے ۔ اگر اس تقریر کو اٹھا کر دیکھا جائے تو معلوم ہوگا کہ سکیولرازم کا دعوی کرنے والے ۔ قوم پرستی کا دعوی کرنے والے ۔ قوم پرستی کا لبادہ اوڑھ کر فرقہ واریت خود مچارہے ہیں اور شہر میں جاکر انتشار پھیلا رہے ہیں ۔ ان کی تقاریر کو دیکھیں تو معلوم ہوگا کہ کس قدر برا اور نازیبا سلوک ان کے ساتھ (مسلمانوں کے ساتھ) کیا جارہا ہے ۔ کسقدر گالی گلوج ان کے ساتھ کیا جاتا ہے ۔ میں کہوں گا کہ ان تمام چیزوں کا انسداد ہونا چاہئے ۔ میں یہ نہیں کہتا کہ سب لوگ ایسی تقاریر کرتے ہیں لیکن جو کرتے ہیں ان کو سخت ترین سزا دینا چاہئے ۔ اگر

ایک جھگڑا ہوجائے تو آپ جانتے ہیں کہ کیا صورت حال ہوتی ہے - آج ہندوستان میں جو صورت حال ہو رہی ہے آپ جانتے ہیں - آندھرا پردیش میں حیدرآباد ایک پر امن شہر رہا ہے - یہاں اشتعال پیدا کرنے کی کوشش کی جارہی ہے - اس تعلق سے میں کہونگا کہ حکومت سخت اقدام کرے اور ان تمام چیزوں پر غور کرے کہ کیا ہو رہا ہے - پاکستان سے جو لوگ یہاں آرہے ہیں ان سے مجھے ہمدردی ہے - ان کے خلاف مجھے کچھ کہنا نہیں ہے - واقعی اُن سے مجھے ہمدردی ہے - ناگرجونا ساگر وغیرہ میں آن کے دو کمپس کھولے جا رہے ہیں - اس سے مجھے اختلاف نہیں ہے - لیکن آج اخبارات میں میں نے دیکھا کہ ان کو عادل آباد میں بھی رکھا جائیگا - میں پہلے حکومت کے سامنے یہ چیز رکھوں کہ عادل آباد میں آج بھی اطلاعیں مل رہی ہیں کہ وہاں ٹنشن باقی ہے - اس لئے کسی اور جگہ آپ اُنہیں بسائیے - مجھے اُن سے ہمدردی ہے - مجھے اختلاف نہیں ہے - لیکن عادل آباد میں اُنکو رکھا جائیگا تو پھر اشتعال پیدا ہوگا اور ہماری ریاست آندھرا پردیش میں جہاں امن و سکون قائم ہے اوس امن و سکون کا تہہ و بالا ہوجائیگا - اس لئے میں کہونگا کہ کسی دوسری جگہ پر اُنہیں رکھیں تو زیادہ بہتر ہوگا -

اس کے بعد حیدرآباد سٹی کے تعلق سے خاص طور پر میں کہونگا کہ فائیو ایر پلان کے تحت سٹی میں کتنا روپیہ خرچ کیا گیا - میں آندھرا تلنگانہ کی اصطلاح میں سوچنے کا عادی نہیں ہوں - لیکن پھر بھی یہ کہوں گا کہ یہاں پایہ تخت بننے کے بعد - آندھرا پردیش کا کیپٹل بننے کے بعد یہاں پر پانی کی قلت ہوگئی کیونکہ آبادی زیادہ بڑھ گئی - یہاں کا ڈرینج سسٹم فیل ہوگیا - لائٹ کے لئے تکلیف ہے - یہ سب اس لئے ہوا کہ آبادی زیادہ ہوگئی - اس لئے آپ کو سونچنا چاہئے تھا کہ سٹی کے تعلق سے - یہاں کے مسائل کو حل کرنے کے لئے زیادہ رقم خرچ کی جاتی - لیکن فائیو ایر پلان میں دیکھتے ہیں کہ حیدرآباد سٹی کے لئے کچھ نہیں ہے - حیدرآباد کارپوریشن کو صرف

دس لاکھ روپیہ کی امداد دی جاتی ہے حالانکہ کرنول کو پایہ تحت بنانے کے لئے چار کروڑ روپیہ رکھا گیا تھا سوشیلزم کا نعرہ لگانے والے یہ دیکھیں جلسے اور جلوس تو بہت نکلتے ہیں لیکن عملی طور پر دیکھیں کہ کیا ہو رہا ہے ۔ سکندرآباد کے کٹہ کو خوشنما بنانے کے لئے (۳۵) لاکھ روپیہ خرچ کر رہے ہیں لیکن وہاں پرانے شہر میں کتنا روپیہ خرچ کر رہے ہیں ۔ صرف « اولڈ سٹی » کا پکارا ہوتا ہے لیکن اس پر کوئی توجہ نہیں دیتے ۔

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, ఈ మధ్యన జరుగుతున్నటువంటి చర్చలను మనం చూచినప్పుడు అనేక మంది గౌరవసభ్యులు అన్నివైపుల నుంచి మన ప్రభుత్వంలో ఏ విధముగా అవినీతి పెరిగిపోతున్నదో దృష్టాంతాలు తీసుకు రావడం జరిగింది ఇవాళ మనం ఒకటి చెబితే అతిశయోక్తి కాదనుకుంటాను. ప్రభుత్వ యంత్రాంగం అంటే అవినీతికి లంచగొండి తనానికి మారుపేరు అయి పోయిందనే పరిస్థితి ఈనాడు కనబడుతోందంటే అతిశయోక్తి ఏమాత్రం లేదని అనుకుంటున్నాను ఒక ఉదాహరణ యివ్వదలచుకొన్నాను నేను ఒక ప్రశ్న 1961 మార్చిలోనో ఏప్రిల్ లోనో పంపించాను అది విశాఖపట్నం జిల్లాలో హెడ్ క్వార్టర్సులో ఉన్నటువంటి జిల్లా అగ్రికల్చర్ ఆఫీసుకోసం భవనం అద్దెకు తీసు కున్నారు దానికి ఓనరు ఎవరు, ఎంత అద్దె చెల్లిస్తున్నారు అని ప్రశ్న వేశాను. ప్రశ్న వేస్తే రెండు సంవత్సరాలనుంచి సమాధానం లేకపోయింది. 1967వరకైనా సమాధానం వస్తుందా లేదా అనే అనుమానంలో పడిపోవలసిన పరిస్థితి ఏర్పడిందని చూచినప్పుడు దానికి ప్రబలమైన కారణం వుంటుందని అనిపిస్తోంది. నిజానికి మన ప్రభుత్వంలో రివిన్యూ శాఖలో చాల ఉన్నత ఉద్యోగి ఒకాయనకు సంబంధించిన ఇల్లు కావడం వల్ల పనికి రానిదైనప్పటికీ వంద, రెండు వందలకంటె అద్దె చెల్లించ డానికి అవకాశం లేనప్పటికీ పాడైపోతోన్న ఇల్లు, leak అయిపోతున్నప్పటికీ, కరెంటు రిపేర్సుకూడా లేదు. ఫాన్సు తిరగవు, అటువంటి యిబ్బందులు ప్రభు త్వోద్యోగులకు వున్నప్పటికీ వారు దాని గురించి నోరెత్తలేక పోతున్నారు. మార్పించలేక పోతున్నారు. 200 రూపాయలు అద్దె చెల్లించేచోట 800 రూపా యలు ఒక పెద్ద వుద్యోగికదా అనే పద్ధతిలో యివ్వడం చూసినప్పుడు అనేకసార్లు అసెంబ్లీలో చెప్పినప్పటికీ తగిన విచారణ సమగ్రమైన పద్ధతిలో జరగకపోతే ఎవరికీ భయంలేకుండా పోతుంది. ఎన్ని జరిగిపోయినా బాధలేదని అధికారులలో భావం వ్యాపిస్తుందని మనవి చేస్తున్నాను. విజిలెన్సు కమిటీ వేయాలంటే

Anti-Corruption Bureau వుంది కదా అని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చెప్పారు. వారు ఏ పేరు పెట్టినప్పటికీ అభ్యంతరం లేదు. డిస్ట్రిక్టు లెవెల్ లో లోయర్ లెవెల్ లో ఈ రకమయిన కమిటీలు వేసి అనధికారులకు ప్రాతినిధ్యం యిచ్చి ఎందుకు వీరి సహకారం తీసుకోరని అడుగుతున్నాను సరియైన యాక్షన్ జరుగుతుందా లేదా అని అనుమానం లేని పరిస్థితి వుండాలి. అసెంబ్లీలో చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోయినప్పుడు అనుమానాలు వస్తాయని గమనించి ఏమాత్రం అవకాశం వున్నప్పటికీ fresh effort ముఖ్యమంత్రిగారు చేస్తారని ఆశిస్తున్నాను. ధరల పెరుగుదల గురించి ఆందోళన పరిస్థితి ఆంధ్రప్రజలకు బాధాకరంగా పరిణమించిన సమస్య చెప్పవలసిన అవసరముంది, ఒకవైపున N. G. Os. 5-6 రూపాయలు చాలడంలేదని అన్ని నగరాలలో మీటింగులు పెట్టి పది రూపాయలు కావాలంటున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఏమి చెప్పారంటే ధరలు పెరిగిపోతున్నప్పుడు ఏదో కొంత అడుగుతున్నమాట వాస్తవం, ఎంతవరకు ఈ విధముగా Exchequer నుంచి ఖర్చుపెట్టడం, అని బదులు చెప్పారు. ధరలు తగ్గించడమైనా చేయాలి. డియర్ నెస్ అలవెన్సు యివ్వడమైనా చేయాలి. రెండూ చేయకపోతే ఏమీ లాభంలేదు. ధరలు తగ్గించాలని మాకంటె గట్టిగా బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. నిర్దుష్టంగా కావలసిన చర్యలు ఏమీ కనపడడం లేదు. మాట వరసకు Fair Price Shops పెట్టాలని ప్రతివారు అనుకుంటారు. కన్స్యూమరు డిపోలు అక్కడక్కడ లేవా అంటే నూటికి కోటికి ఒకటివున్నాయి కాని కన్స్యూమరు డిపోలలో గాని Fair Price Shops గాని అక్కడి ధరలకి మార్కెట్టు రేటుకి ఏమాత్రం తేడా లేకపోతున్నదని వేరే చెప్పవలసిన అవసరం లేదు అందరికీ తెలిసిన విషయమే. కాబట్టి ఇవాళ కోరుతున్నదేమంటే, అనేక అనవసర ఖర్చులు పెడుతున్నారు లోక్ కార్య క్షేత్రాన్ గురించి ఒక స్కీము వుందని మంత్రిగారు చెప్పారు Utilization of rural manpower స్కీముకి కొన్ని లక్షలు ఖర్చు పెట్టటం ఈ రకంగా చేస్తున్నప్పుడు faird price shops పెట్టి అత్యవసరంగా వున్న జీవితావసర వస్తువులకు సబ్సిడీస్ చేసి ధరలు పెరిగే tendency ని తగ్గించడం చేతకాదా? ఎందుకు అవకాశంలేదు? కనీసం ముఖ్యమైన కేంద్రాలలోనైనా ఈ రకమైన fair price shops పెట్టి ప్రజలజీవితం దుర్భరం అయ్యే పరిస్థితి లేకుండా ఎందుకు కాపాడకూడదు, ఎందుకు ప్రయత్నం చేయకూడదు అని అడుగుతున్నాను.

ఈ మధ్య నేను భారత సేవకసమాజ్ కార్యక్రమం చూడడం తటస్థించినది. కోయిలసాగర్ ప్రాజక్టు ప్రాంతానికి వెళ్ళాను అక్కడ ఒక రోడ్డును 8 సంవత్సరాల క్రితము భారతసేవక సమాజ్ వారికి కంట్రాక్టుకు ఇచ్చారు వారు ఎవరో నాకు తెలియదు మొత్తముమీద 8 సంవత్సరాలనుంచి ఆరోడ్డు వేయడము జరగలేదు. మంచి కంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే జరుగుతాయి డబ్బు దుబారా కాదు. అత్యవసర ఖర్చులను పెట్టడానికి ప్రభుత్వము ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ విషయములో ప్రభుత్వ విధానాన్ని జాగ్రత్తగ గమనిస్తే ప్రభుత్వముయొక్క చేతుల్లోవున్న under takings private sector కి ఏవిధముగా పోతున్నదో మనందరకు తెలుస్తుంది. రాజమండ్రి పేపరు మిల్లు విషయము అందరికి తెలుసు. Nationalisation అని, సోషలిజము అని భువనేశ్వర్ లో ఏవో తీర్మానాలు చేసుకొని క్రమముగా reverse gear లో పోతే ప్రయోజనమేమిటని అడుగుతున్నాను హైదరాబాదు కెమికల్ ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ వుంది. మన ప్రభుత్వానికి దానిలో 49 శాతము షేర్లు వున్నవి. అది ఏవిధముగా వున్నది. ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? అక్కడున్న అధికారులు ఏవిధముగా ప్రవర్తిస్తున్నారో చూస్తున్నదా? ఆర్థిక పరిస్థితులు ఏవిధముగా వున్నవీ చూస్తున్నదా అనేది ఆలోచించాలి. అక్కడ అనేక irregularities జరుగుతున్నట్లు నాకు తెలుస్తున్నది Appointments విషయములో అయితేనేమి, ఇతర విషయాలలో అయితేనేమి అనేక అవకతవకలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది Extension తలపెట్టిన సందర్భంలో board approval లేకుండా estimate expenditure కి మించి మేనేజింగ్ డైరక్టరు 7 లక్షలు ఖర్చు పెట్టటం జరిగింది. దానిలో audit objections వచ్చినవి. అలాగే Board of Directors approve చేయలేదు. ఆ పరిస్థితులలో 7 లక్షలు ఖర్చు పెట్టారు అది ఎంతవరకు genuine ఎంతవరకు పోయినది నాకు తెలియదు 80 వేల రూపాయల విలువచేసే stocks miss అయిపోయినట్లు enquiry జరుగుతున్నట్లు వింటున్నాము Goods ని deliver చేసుకొన్న తరువాత payment చేస్తారు లేకపోతే ముందుకొంత advance ఇచ్చి మిగిలిన డబ్బు తరువాత ఇవ్వడము వుంటుంది. కాని K.C.P. limited నుంచి goods deliver చేసుకోకుండానే డబ్బుఅంతా ఇవ్వడము జరిగింది. దానివల్ల అక్రమమైన పద్ధతిలో ఖర్చు అయిపోతోంది అని మనవిచేస్తున్నాను. అందువల్లనే ఆ concern ప్రభుత్వ చేతుల్లోనుంచి అమ్మకము అయిపో [illegible]. ఇప్పటికైనా జాగ్రత్తగా ఆలోచించి సరియైన పద్ధతిలో వెంటనే [illegible] కోరుతున్నాను.

కార్మిక సంక్షేమం గురించి ఎంత తక్కువ చెపితే అంత మంచిదనుకొంటాను. అనేకమంది సభ్యులు మాట్లాడారు. లేబరు డిపార్టుమెంటు వుండాలేదా అనే పద్ధతిలో మాట్లాడారు. Private undertakings లో భద్రత కల్పించక పోతేమానె State undertakings లోను Cooperative undertakings లోను కార్మికుల సంక్షేమం జాగ్రత్తగా కాపాడుతున్నామా అనేదానికి ఒక ఉదాహరణ మనవి చేస్తాను మా జిల్లాలో 4 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలున్నవి అందులో తాండవా షుగర్ ఫ్యాక్టరీ వంటి అన్ని షుగర్ ఫ్యాక్టరీస్ ఒకరకమైన cooperative estates అని ఎప్పటినుంచో చెబుతున్నాము. ఎవరో ఒకరి స్వంతము అయిపోతున్నవి. ప్రజలనుంచి కొన్ని లక్షల రూపాయలు వసూలు చేయడము, ప్రభుత్వం కొన్ని లక్షలు ఇవ్వడము జరుగుతుంది ఇంత జరిగిన తరువాత ఆ ఫ్యాక్టరీ సెక్రటరీ గారో, ప్రెసిడెంటుగారో తన స్వంతము అనుకొనే పరిస్థితికి పోతుంది. అక్కడ కార్మికులను పాలేళ్ళను చూస్తున్న మాదిరిగా చూస్తున్నారు అని చెప్పడానికి విచారపడుతున్నాను గౌరవ శాసన సభ్యులు ఒకరు ఫ్యాక్టరీకి వైస్-ప్రెసిడెంటుగా వున్నారు వారు సమర్థులని అందరికి తెలుసు. అక్కడవున్న కార్మికులను పాలేళ్ళ మాదిరిగా చూస్తున్నారని అనుమానము కలగడానికి ఆస్కారము ఇస్తున్నది. 3 సంవత్సరాలయినాసరే అక్కడ Standing orders లేవు. Provident Fund Act అమలు జరగడములేదు. గవర్నమెంటు చట్టాలకు అక్కడ వున్న పరిపాలనకు సంబంధములేదు ఇది ప్రజలకోసం పనిచేస్తున్న ప్రభుత్వం అని ఏ విధముగా అనుకోవాలో ఆలోచించాలని కోరుతున్నాను

లక్ష్మణదాసుగారు Assessment Act గురించి చెపుతూ రైతులలో అసంతృప్తిని రెచ్చగొట్టటము మంచిదికాదని చెప్పారు వారు ఎప్పుడూ రైతుల గురించి మాట్లాడుతూ వుంటారు. రైతులపట్ల వారికి వున్న అభిమానానికి కన్నీరు కారుస్తూ ఉంటారు. వాటన్నింటికి సంతోషము ఆచరణలోకి వచ్చేసరికి అఖిల పక్ష కార్యాచరణ సమితివారు అసంతృప్తి కల్గిస్తున్నారని అంటున్నారు. మా జిల్లాలోని పాతపట్నం, పాలకొండ, పార్వతీపురం మొదలైన ప్రాంతాలలో శిస్తు ఏ విధముగా పెరిగినది అనేది ఆలోచిస్తే వారు ఆ మాట అనివుండరు ఒకవేళ వారికి తెలిసినప్పటికి అంటున్నారేమో అని మేము అనుకోవలసి వస్తున్నది నారాయణపురం ప్రాజక్టుక్రింద శిస్తులు చాలా పెరిగిపోయినవి. అక్కడ నీరు రావడములేదు. అలాంటి ప్రదేశాలు first category లోకి పోయినవి దానివల్ల విపరీతంగా శిస్తు పెరిగింది. పార్వతీపురం తాలూకాలో కొన్నిగడ్డలున్నవి. అంతే

cross-bunding జరుగుతున్నవి ఆభూములకు కూడ ఈ ఆక్టు ప్రకారము రు 7/- లు. వసూలు చేయాలి. దానికి బదులు రు 15/- ల నుండి రు 20/- లు వసూలు చేస్తున్నారు, పాలకొండ తాలూకా వుంది. ఇనాము భూములలో compound rate in double crop wet lands అనిచెప్పి Inam Assessment Act ప్రకారము categorise చేశారు, అదనపు శిస్తు చట్టము ప్రకారము రు 27/- లు. వసూలు చేయవలసి వుంటే ఈ రోజున రు 43/- లు వసూలు చేస్తున్నారు సీతంపేట ఏజన్సీవుంది ఆ agency partially excluded area అంటారు. Plains లో వున్నదానికి దీనికి తేడావుంది. ఈ ఏజన్సీ ఏరియాలో కొన్ని ప్రత్యేకతలున్నవి అక్కడ incremental remissions అని వున్నవి కొన్ని సెస్సులులేవు. అటువంటి పరిస్థితులలో అదనపు శిస్తు చట్టాన్ని ఆ ఏజన్సీ ఏరియాకు వర్తింపచేయడం జరుగుతోంది ఇది చాల అక్రమము ఈ రకమైన పరిస్థితులున్నప్పుడు వారు అసంతృప్తి కలిగిస్తున్నారు వీరు అసంతృప్తి కలిగిస్తున్నారని లక్ష్మణదాస గారు అనడంకన్న వారు ప్రభుత్వానికి చెప్పి ఈ ఆక్టు రద్దు చేయించడం మంచిదని చెబుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, బడ్జటు సమావేశములో అనేక demands పైన చర్చలు జరిగి చివరకు Appropriation bill పైన చర్చ జరుగుతున్నది ప్రభుత్వ పరిపాలనలో వున్న లోపాలను గురించి అనేక విధాలుగా బడ్జటు చర్చల సందర్భంలో చెప్పడము జరిగినది మేము చెప్పిన విషయాలన్నింటిని కేవలము ప్రభుత్వము వినడము జరుగుతున్నది కాని వాటిని ఎంతవరకు అమలు చేస్తున్నామనేది గాని, సభ్యులు విమర్శిస్తున్నారనే విషయాన్ని గాని పట్టించుకొన్నట్టు కన్పించడంలేదు. ప్రభుత్వము ఈ మధ్య పంచాయతీ ఎన్నికల గురించి పాతనిర్ణయానికి విరుద్ధముగా ఇంకో నిర్ణయం తీసుకొన్నది ఆ సందర్భంలో చర్చ కావాలని కోరితే తమరు చర్చకు అవకాశమిచ్చారు మేము న్యాయమైన విషయాలు చెప్పినప్పటికి ప్రభుత్వము అదే వైఖరిని ప్రదర్శించినది కాని ఎంత మాత్రం ఆలోచించలేదు నరసంపేట తాలూకాలో 20 మైళ్ళ దూరమున్నవున్న గ్రామాలను కలిపి 1951 జనాభా లెక్కల ప్రకారము పంచాయితీ కమిటీలను నిర్మాణము చేయడము జరిగినది. అవి regrouping జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. Regrouping జరిగినదని కలెక్టర్లు notification ని issue చేశారు. మరల అవన్నీ withdraw చేసుకొనడం జరిగింది. 1951 జనాభా లెక్కల ప్రకారము ఎన్నికలు జరిపితే ఎంత దారుణమో ఆలోచించాలి. ముఖ్యమంత్రి

గారికి, ప్లానింగ్ మంత్రిగారికి చెప్పాము, చెప్పినప్పటికి వెనుకటి stand మీదనే వున్నారు. ఆలోచించడానికి సిద్ధముగా లేరు, Regrouping basis పైన ఎన్నికలు జరపాలని మాటవరసకు వాదనను అంగీకరించినట్లయితే టైము కావాలన్నట్లయితే పంచాయితీ సమితి ఎన్నికలను నవంబరు వరకు వాయిదా వేయవచ్చు. మునిసిపాలిటీల ఎన్నికలను వాయిదా వేశారు అదే ప్రకారము వీటి ఎన్నికలను కూడ వాయిదా వేయండి Regrouping basis పైన ఎన్నికలను జరపడం న్యాయమని మనవి చేస్తున్నాను

ఇకపోతే, ఎడిషనల్ ఎసెస్‌మెంట్ గురించి ప్రభుత్వమునకు అనేక రూపాల్లో విజ్ఞాపనలు చేయటం జరిగింది అలా చెప్పినప్పటికీ, 4.80 లక్షలకు పైనవుంటే ఆలోచిస్తామని, కాని దానికిమించి ఏమీ లేదని, ఏమైనా ఎనామలీస్ వుంటే దానిని చూడటానికి రెవెన్యూబోర్డు మెంబర్‌తో ఒక కమిటి వేశామని, వారి రిపోర్టు వచ్చాక కాని తెలియవని, అందులోకూడ కొన్ని కన్సెషన్స్ తప్పితే అంతకు మించి వుండదని చెప్పారు. ఆంధ్రదేశం అంతటా పెద్ద ఎత్తున సత్యాగ్రహం జరిపి తమ అసమ్మతి తెలియచేసినా ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రభుత్వ యంత్రాంగంలో వున్న లంచగొండితనం అనండి అసమర్థత అనండి, పరిపాలనలో జరుగుతున్న దుబారా అనండి వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొంటే ఎడిషనల్ ఎసెస్‌మెంటు యాక్టు ఏవిధంగా కూడా సమంజసం కాదని చెప్పటానికి ఆధారాలు వున్నాయి ప్రతి సంవత్సరం వచ్చే ఆడిటు రిపోర్టుల్లో ఎన్నో ఇరెగ్యులారిటీస్ జరుగుతున్నట్లు చెప్పబడుతున్నది ప్రభుత్వం వాటిని ఎంతవరకు రెక్టిఫై చేసిందని అడుగుతున్నాను. ఉదాహరణలు చెప్పాలంటే అనేకం ఉన్నాయి. కోఆపరేటివ్ సొసైటీ విషయం తీసుకొంటే ముఖ్యమంత్రిగారు మూడు ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేక పోయారు బైపాస్ చేయటానకి ప్రయత్నం చేస్తారు. ఒక సొసైటీలో 30 వేలు, ఒక సొసైటీలో 25 వేల రూపాయలు, మరొక సొసైటీలో 15 వేల రూపాయలు మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగిందని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాము ప్రభుత్వం ప్రెసిడెంట్లనుండి కాష్ బ్యాలెన్స్ రాబట్టడానికి కనీసం ప్రయత్నిస్తామని చెప్పలేక పోయారు. కేవలం ఇంకా ఎంక్వయిరీలో ఉందని మాత్రమే సమాధానం చెబుతున్నారు తెలంగాణా బ్యాంకుల్లో కొన్ని కోట్ల రూపాయల ఓవర్‌డ్యూస్ ఉన్నాయి. కొన్ని సొసైటీలలో మిస్‌ఎప్రాప్రియేషన్ జరుగుతున్నది ఆడిటింగ్ జరగటంలేదు. ఓవర్‌డ్యూస్ పెరగటం వల్ల బ్యాంకులు సరైన సమయంలో లోన్స్ ఇవవ్వటంలేదు కోఆపరేటివ్ సొసైటీలకు

సంబంధించి రెండు సంవత్సరాల క్రిందటి వరకు ప్రత్యేక డిమాండు ఉండేది. కాని ఈ సంవత్సరం అలా జరగలేదు ములుగులోని కోఆపరేటివ్ సొసైటీ యొక్క పరిస్థితిని అడిట్ రిపోర్ట్‌లో వ్రాశారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. అయినా ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోలేదు

This institution which received from the Government a grant of rupees 7,500 in 1956 and an interest free loan of Rs 7500 in the same year has been working at a loss from the inception and the instalment of the loans which have fallen due for each year have not yet been recovered so far. అని చెప్పబడింది నిన్న ముఖ్యమంత్రిగారు చెబుతూ ఈ సొసైటీ బాగా నడుస్తుందని చెప్పారు. కాని అడిట్ రిపోర్టులో దిస్ సొసైటీ ఈజ్ అన్‌డర్ లిక్విడేషన్ (This Society is under liquidation) అని వ్రాశారు. ఆడిట్ రిపోర్టు 1953 సంవత్సరంలో వ్రాసింది. కాని ముఖ్యమంత్రిగారు బాగా నడుస్తున్నదని చెప్పారు.

పి డబ్లుయు.డిలో జరుగుతున్న దుబారాను అనేకవిధాల ఆడిట్ రిపోర్టులో చూపించటం జరిగింది వరంగల్లు జిల్లాలో నర్సంపేట తాలూకాలో ఘనాపురం బ్రిడ్జి నిర్మాణంకు ప్రభుత్వం శాంక్షన్ చేసింది. కంట్రాక్టర్లు టెండర్ కట్టుకోటానికి కూడా సూపరింటెండింగ్ ఇంజనీర్ అవకాశం ఇవ్వలేదు ఒకరికి 30 పర్సెంటు ఎస్టిమేటెడ్ కాస్టుకు ఎక్కువగా ఇవ్వడం జరిగింది. తూము కన్‌స్ట్రక్షన్‌కు కూడ 30 పర్సెంటు ఎక్కువకు ఇవ్వటం జరిగింది ఇంత దుబారా ఎందుకు చేయవలసి వస్తున్నది ? 2 లక్షలు అయ్యే బ్రిడ్జికి 3 లక్షలు ఇవ్వవలసివస్తున్నది. ఆ విషయాలన్నీ ఆడిట్ రిపోర్టులో వ్రాయటం జరిగింది మూసి ప్రాజక్టు విషయంలో కూడ అదేవిధంగా జరిగింది According to the Department, rupees 6 62 lakhs are tobe recovered from the contractor : towards liquidated damages Rs 5 33 lakhs : cost of consumable stores such as petrol, oils 1.2 lakhs. The contractor has also to return tools and plant costing rupees 1.18 lakhs మైనింగ్ కార్పొరేషన్‌కు సంబంధించిన రిపోర్టు ఇప్పుడే సబ్‌మిట్ చేయడం జరిగింది దానికి సంబంధించి రిపోర్టులో The Committee recommends that extra payment of Rs. 1,61,830 upto 31—8—63 made to the contractor as incentive be recovered from the person or persons responsible for

payment అని అన్నారు. ఈవిధంగా అన్ని డిపార్టుమెంటులలోను చాలా ఉదాహరణలు ఉన్నాయి. యానిమల్ హస్బెండ్రి డిపార్టుమెంటులో ముర్రా బఫెలోస్‌కు8 లక్షలు రు. అదనంగా పేమెంటు జరిగింది. ఇట్లా లక్షలు, కోట్ల రూపాయలు దుబారా జరుగుతున్నది వాటిని అరికట్టే ప్రయత్నం చేయకుండా పేద ప్రజలపై ఎడిషినల్ ఎసెస్‌మెంట్ వేసి రాబట్టటానికి ప్రయత్నిస్తున్నారు. ఫలానా సంవత్సరంలో తీసుకొన్న అబ్జెక్షన్స్ ఇంతవరకు రెక్టిఫై చేయడం జరగలేదని లేటెస్ట్ ఆడిట్ రిపోర్టులో చెప్పారు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పునరాలోచించాలని మనవి చేస్తున్నాను టూ మాన్ కమిటి గురించి, కొన్ని ఎనామలీస్ గురించి ఇక్కడే చెప్పటం జరిగింది తెలంగాణాలోని నరర్ స్కేల్ ఆంధ్రవారితో ఈ సంవత్సరం అయినా సమానం చేసినందుకు లా మినిష్టరుగారిని అభినందిస్తున్నాను. జి.ఎ డి కేర్‌టేకర్, గవర్నమెంట్ గెస్ట్‌హౌస్ రిసిప్షనిస్ట్ స్కేల్ 250 టు 500 ఉంటే ఎమ్ ఎల్ ఏస్ క్వార్టర్సు. జూబ్లిహాల్ కేర్ టేకర్స్ స్కేల్ 180—375 వుంది. వీరిద్దరి స్కేలు సమానంచేయాలి

గవర్నమెంటు సర్వీసులో రిటైరింగ్ ఏజ్ 55 అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 58 వరకు పెంచాలని రికమెండ్ చేశారు దానిని అన్ని స్టేట్స్ అంగీకరించటం జరిగింది, మన ప్రభుత్వం కూడ 58 కి పెంచితే బాగుంటుంది కేవలం ఎక్స్‌టెండ్ చేయకుండా సెంట్రల్ గవర్నమెంటు రికమెండ్ చేసినప్పుడు మన ప్రభుత్వం కూడ దానిని ఒప్పుకొని 58 చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక ఎగ్రికల్చర్ వర్కర్స్‌కు, లేబరర్స్‌కు మినిమమ్ వేజెస్ యాక్టు ఎప్లయి చేయలేదు జి వో రూపంలో మినిమమ్ వేజెస్ ఏర్పాటు చేస్తామని చెప్పటం జరిగినా ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు గ్రామాలలో వారికి సెక్యూరిటీ లేదు ప్రభుత్వం వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని తొందరగా చర్య తీసికోవాలని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ రోజుతో మనబడ్జెటు సమావేశం పూర్తి అవుతుందండి బడ్జెటుకు సంబంధించినటువంటి కార్యక్రమంకూడ పూర్తిఅవుతుంది. గత 40 రోజులుగా గౌ. సభ్యులు, ముఖ్యంగా తమరు ఎంతో ఓపికతో ఈ కార్యక్రమాన్ని నడిపించారు. మన సభ్యులందరు, వ్యక్తిగతంగా కాకుండా సభకు, మనకు కూడాను, గౌరవప్రదంగా ఉండేటట్లు చర్చలు జరగడం, విమర్శలు ఉన్న

ప్పటికినికూడ (Bell) అందరు,— రాష్ట్రప్రభుత్వంలో యంత్రాంగం కాని, శాసన సభయొక్క కార్యక్రమంగాని జయప్రదముగా చేయవలెననేటటువంటి ఉద్దేశంతోనే చేసినటువంటి విమర్శలకు కూడాను నా కృతజ్ఞత తెలియబుచ్చుతున్నాను ఇది ముఖ్యంగా ప్రప్రథమంగా పెద్దలు విశ్వనాథంగారు చర్చను ప్రారంభిస్తూ ఈ Corruption అనేటటువంటి దానిని deal చేయడంలో delays ను మనం cut short చేయాలని చెప్పినారు అదే నేను నిన్న సమాధానంలో కూడ చెప్పినాను Corruption అనేక రూపాలలో అనేక కారణాల వల్ల ఉంటూఉన్నది. దానిలో ఒక ప్రబలమైనటువంటి కారణం ఈ delays దీనికోసం మనం ఇదివరకు కొన్ని చర్యలు తీసికొన్నాం. ఆ delaysను cut short చేయడానికి దానితోబాటు— నేను చెప్పినట్లుగా మళ్ళీ నేను మనవిచేస్తున్నాను Opposition సభ్యులనుకోండి, లేకపోతే ప్రభుత్వ పార్టీయొక్క సభ్యులనుకోండి non-officials తో ఇది కొంతవరకు వీరికి సహాయంగా ఉండడానికి కొంతమంది officials ను కూడ పెట్టి మన Administrative Reforms Committee ని వేసుకొని—అయితే ఆ Committee కూడ కొన్ని సంవత్సరాల తరబడి ఉండకుండా కొన్నిమాసాలలోనే వారు సమగ్రంగా ఆలోచించుకొని రిపోర్టుఇస్తే దానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు చేసుకుని, ఏవైతే delays మనలను బాధపెడుతున్నాయో లేకపోతే సామాన్య ప్రజలయొక్క కార్యక్రమాలకు కొంచెం ఆటంకం కలుగుతున్నదో లేకపోతే కొంతమందికి నిస్పృహ కలిగిస్తున్నదో అది తొలగించడానికి వీలవుతుందని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను ఈ సందర్భంలోనే corruption విషయంలో దానిని ప్రభుత్వం ఏదో లూక్‌వరమ్‌గా చేస్తున్నదనే అభిప్రాయం చాల పొరబాటు. తప్పకుండా ఎంతవరకు చేయడానికి అవకాశం ఉంటుందో దొరికినటువంటి వాటిని వదలిపెట్టకుండా మరి దొరకనటువంటివాటిని దొరికేటట్లు ప్రయత్నం చేయడంలో ఏమాత్రం అశ్రద్ధ చేస్తుందనికాని దానిలో ఒక లూక్‌వరమ్ ఏటిట్యూడ్ చూపిస్తుందనికాని ఎంచవద్దు. కఠినమైనటువంటి చర్య తీసుకుంటుందనే దానిలో ఏమాత్రం సందేహం ఉండవలసిన అవసరంలేదని కూడాను మనవిచేస్తున్నాను ఆ సందర్భంలో నిన్న నేను చెప్పినట్లు కొన్ని సాధక బాధకాలను నేను మీముందు పెట్టానేతప్ప వేరేదానిలో ఒక లూక్‌వరమ్ ఏటిట్యూడ్ లేకపోతేకూడ indifferent గా ఉన్నది అనేటటువంటి భావం ఎక్కడైనా ఉంటే అది చాల పొరపాటు అనికూడ మనవిచేస్తున్నాను దాని సందర్భంలోనే Anti-corruption Department ఇదివరకు వున్నది. పనిచేస్తున్నది.

అయితే కేంద్ర ప్రభుత్వంవారు విజిలెన్సు కమిషన్‌ను వేయమని సలహా ఇచ్చినపుడు వారు ఒక చక్కని కారణంకూడ చెప్పినారు దానిలో కొంతబలం ఉన్నది ఎప్పుడైతే మనం విజిలెన్సు కమిషన్ అనిపెట్టి ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఎంత ఉన్నత అధికారి అయినప్పటికిని ప్రభుత్వ ఉద్యోగి రేపు ప్రొద్దున్న ప్రమోషన్‌కో లేకపోతే ఏదో ప్రభుత్వానికి ఎదురుజోడు చూచుకోకుండా ఉండేటటువంటి ఒక retired High Court Judge మళ్ళా ప్రభుత్వ సర్వీస్‌లోకిగాని ఏరకంగానైనాసరే అపేక్షించనటువంటి సందర్భంలో వారియొక్క నిర్ణయాలు ఏవైనా ప్రభుత్వం ఒప్పుకోనటువంటిపరిస్థితివస్తే దానికి సర్వీసెస్ కమిషన్‌లో ఒకవైతే కార్యక్రమం జరుగుతున్నదో ఎవరైతే, ఎప్పుడైతే ప్రభుత్వం ఒప్పుకోకపోతే లెజిస్‌లేచర్‌కు రావలసినటువంటి అవసరం వున్నదో అటువంటి పద్ధతులలోనే వారుచేస్తే బాగుంటుందని అనేటటువంటి కేంద్రప్రభుత్వ సలహావున్నది దానిలో కొంతబలం లేకపోలేదు. అదికూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవిచేశాను, మనవిచేస్తున్నాను కూడ. ఇంకా తక్కినచర్యలు ఏవైనా సంప్రతింపులు చేసుకొని కఠినచర్యలు తీసుకొని దానిని తగ్గించడానికి చాల ప్రయత్నాలు చేయవలసి వుంటుందనికూడాను నేను మనవిచేస్తున్నాను.

తరువాత questions విషయం మళ్ళీ చెప్పినారు అధ్యక్షా. Information మళ్ళీ కావాలంటే మరి డిపార్టుమెంటుకు, అందరకుకూడాను, మళ్ళీ ఉత్తర్వులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము ఈ time లో రావాలని, వచ్చేటప్పుడు information ఇచ్చేకూడాను possible supplementaries ను కూడ anticipate చేసి తగినటువంటి material ను పంపించవలసినదని కూడాను తిరిగి మీరు కావాలనేటటువంటి పరిస్థితి అనుకుంటే తప్పకుండా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము ఇప్పటికిని supplementaries కు అవకాశం ఇస్తూనే వున్నారు. Department supply చేసేటప్పుడు కొంత insufficient గా అప్పుడప్పుడు questions సందర్భంలో కొంతవరకు అప్పుడప్పుడు no information అని చెప్పవలసినటువంటి పరిస్థితి ఏర్పడినటువంటిమాట వాస్తవమే. అది బహుశః supply చేసినప్పుడు information వారు anticipate చేయకపోయి వుండవచ్చు అయినప్పటికిని సాధ్యమైనంతవరకు దాని complete information ఇవ్వవలసినదని కూడా నేను చెప్పాలని అనుకుంటున్నాను.

Mr. Speaker:—Without placing the answers on the Table of the House, the Minister was saying "that answers are

placed on the Table of the House" Such things should be avoided in future Without placing the answers on the Table of the House, the Minister was saying openly in the House that "answers are placed on the Table of the House."

Shri K Brahmananda Reddy:— That, of course, will be avoided. I do know whether the defect was the with the Legislature Secretariat or ourselves. We do not know

Mr Speaker :— I do not know why only in the case of one Minister such things are happening. I cannot understand why the Legislature Secretariat is wantonly doing in the case of one particular Minister.

Shri K. Brahmananda Reddy:— I will certainly look into the matter, Sir.

Mr. Speaker :— For two questions he said that answers were placed on the Table of the House; they were not placed on the Table of the House at all. That was misleading the House and misleading the Chair.

Shri K. Brahmananda Reddy :— Our intention is not to mislead the House or the Chair. I will find out why that incorrect information is made here.

అధ్యక్షా, ఎక్సైజ్ ఎరియర్సుకు సంబంధించినంతవరకు విశ్వనాథంగారు చెప్పారు. నేను చెప్పగలను గత 4,5 సంవత్సరములలో excise arrears అంటూ చాలలేనవి 98—9% కూడ collection జరిగింది ఇది కొంత మనకు పూర్వం నుంచి వచ్చినది కొంతవున్నది. దానిలో కూడ మనం ఎంతో stiff attitude తీసుకోవాలని కొంతమంది officers ను special గా వేసి ప్రయత్నం చేస్తున్నాము. కాని మాకు notice కు వచ్చినటువంటిది ఏమిటంటే ఏదైనా కొంత బకాయీలు వుంటే వాళ్ళదగ్గర insufficient security లో ఆవెనక రోజులలో తీసుకోవడం, ఆ insufficient security అసలు బకాయికన్న, మరి వస్తూలు చేసేటటువంటి collection కు ఏమాత్రం సంబంధంలేకుండా వుండడం దానిలో కొన్ని డిఫికల్టీస్

experience చేసినాము ఆఖరకు కొన్నిచోట్ల కొంత combine అయి bids ఏదైనా property వాళ్ళది auction చేస్తే bids లేకుండాకూడ చేస్తున్నప్పుడు ప్రభుత్వంవారి దృష్టికి తీసుకొనివచ్చి ప్రభుత్వమే దానిని purchase చేయించాలనేటటువంటి instructions కూడ ఇచ్చినాము దానికి కొన్ని సాధక బాధకాలున్నాయి Court లో stay orders వున్నాయి ప్రభుత్వానికి సంబంధించినంతవరకు Board కు సంబంధించినంతవరకు మేము ఎక్కడా collection of arrears లోగాని జోక్యం పుచ్చుకొని ఈ arrears ను stay చేయవలసినదనే టటువంటి సందర్భం లేదండి తరువాత Board of Revenue కి కూడ ఇది deal చేస్తున్నటువంటి వారిని పిలిచి మనవిచేసినాము సాధ్యమైనంతవరకు legal గా ఏదైనా పరిస్థితి వుంటే తప్ప మామూలుగా దీనికి discretion exercise చేయకూడదు అనేటటువంటి సందర్భంకూడ సంప్రతింపులలో చెప్పుకోవడం జరిగింది

అలాగే harassment in sales tax అని చెప్పారు అది నేను ఒప్పుకోవడంలేదు ఎందుకంటె, ముఖ్యంగా తమకు తెలుసు మనము Act చేసుకొన్న తరువాత, ప్రత్యేకంగా Commissioner of Commercial Taxes, accompanied by the Joint Secretary, Board of Revenue, వారిని ప్రతి ఒక Regional Centre కు పంపించి, అక్కడ Merchants Associations ను, ఇతరులను meet అయి, వాళ్ల difficulties ను తెలుసుకొని, వాళ్ల అనుమానాలు తీర్చి వాళ్లకు తగిన instructions అక్కడకూడ ఇచ్చేటటువంటి కార్యక్రమం చేస్తున్నాము. మనము చట్టము చేసుకొని కొద్దిరోజులే అయినప్పటికినీ, ఇప్పటికే రాష్ట్రం మొత్తంమీద రెండుసార్లు, వాళ్లు ఆ Association ను meet కావడానికి వెళ్ళి, అప్పటికప్పుడే instructions ఇవ్వడం జరిగినటువంటి విషయం తమకు మనవి చేసుకొంటున్నాను

తరువాత, ఒక చిన్నవిషయము ఏదో Legislature Hostel లో ఒక hall లో కుర్చీలు లేవని అన్నారంటె అది చాలా చిన్నవిషయము ఎప్పుడు కావాలంటే అప్పుడు కుర్చీలు ఇస్తాము మేము ఏమీ దానికి వెనుకాడడంలేదు ఇదివరకు అనేకమైనటువంటివి, తమకు తెలుసు, agree అయినను ఇది చిన్న విషయము House Committee ఎప్పుడు దృష్టికితెస్తే, అప్పుడు ఈ ఖర్చును భరాయించడానికి ప్రభుత్వము ఏమీ వెనుకాడదని మనవిచేస్తున్నాను.

తరువాత ఇప్పుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఏదో జరిగితే, కొంత ఆలస్యంగా వచ్చిందని చెప్పారు దానికి సంబంధించి instructions కూడా ఇచ్చాము అంటె తమరు చదివినటువంటి instructions 1955 వంటె బహుశ అవి పాతబడినాయేమో, బహుశా కొంతమంది కొత్త Magistrate కు అవి notice కు వచ్చినాయో లేదోనని, Registrar కు notice draw చేసి, ప్రతి Magistrateకు కూడా as soon as conviction కానివ్వండి, arrests కానివ్వండి లేకపోతే remand కానివ్వండి, ఏమైనప్పటికీ, వెంటనే telegraphic instructions Speaker గారికి ఇవ్వాలనేటటువంటి instructions కూడా జారీ చేస్తున్నాము. Advocate general సంగతి నిన్ననే చెప్పివాను. దానికి High Court consultation వగైరా కాగానే త్వరలోనే appoint చేస్తామని మనవిచేస్తున్నాను. Public representations విషయం చెప్పారండి Prime Minister గారు వారానికి ఒకరోజు అంటె వారు చాల heavily worked man in the world, Sir మేముమాత్రము వారానికి కొన్నిరోజులు వింటూనే ఉన్నాము, representation తీసుకొంటూనే ఉన్నాము ఎక్కడకూడ మేము ఒక representation తీసుకోకుండా ఉండే పరిస్థితి మా tours లో గాని ఎక్కడకూడా లేదు. ఇదివరకు ఉన్నటువంటి కార్యక్రమాన్నే ముందుకూడా చేస్తామని మనవిచేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ Journal విషయంలో కూడా ఎవరినో తీసివేశారని చెప్పారు. వారు నాకుకూడా letter వ్రాశారు వారికి నేను సమాధానంకూడా వ్రాశాను. దాంట్లో ఒక temporary hand ఉండడం తటస్థించింది. దాంట్లో ఇదివరకుఉన్న ఒక permanent hand ను provide చేయవలసిన పరిస్థితి ఏర్పడింది తరువాత, Pensioners విషయం నేను ప్రశ్నల సందర్భంలో చెప్పాను. అది A G తో consult చేస్తున్నాము, దాని financial commitments ఎంత ఉన్నదనీ ఆ D. A విషయంకూడా ప్రభుత్వము యొక్క consideration లో ఉన్నదని మనవిచేస్తున్నాను రాజమల్లుగారు తెలంగాణా services విషయము, కొన్ని instances of corruption చెప్పినట్లు ఉన్నది. లక్ష్మణదాసుగారు additional land revenue ను సమర్థించారు వారికి నా కృతజ్ఞత. అనంతరామన్ కమిటీ యొక్క powers ను enhance చేయమని చెప్పారు అది మనకు ఇదివరకు ఉన్నటువంటి terms of reference లోనే ఉన్నది. ఒక ఏలేరు సిస్టమే కాదు, ఆటువంటి major systems లో ఉన్నటువంటి వాటికి మరేదైనా ఇటువంటి

misinterpretations జరుగుతూ ఉంటె, చూడవలసిందని వారికి ఇదివరకే reference ఉన్నదని మనవిచేస్తున్నాను పిచ్చయ్యగారు minor irrigation sources విషయం చెప్పారు దానికి మనము ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామనే సంగతి నేను వేరే చెప్పనక్కరలేదు. పంచాయితీ సమితిక్రింద కానివ్వండి, P.W.D. క్రింద కానివ్వండి, నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు compound interest on loans విషయం చెప్పారు Compound interest లేదండి ఒక నిర్ణీతకాలమైన తరువాత ఒక penal interest అని ఉన్నది. దానిలో కూడా డబ్బుగనుక కట్టేటటువంటి [illegible]ప్పుడు, కొన్ని కేసులలో, ordinary interest కూడా తీసివేయడం జరుగుతున్నది కాని అటువంటి భయంకూడా లేకపోతే అసలు కట్టడంలో కొంత ఆలస్యం అవుతుందనే విషయంకూడా జ్ఞాపకం పెట్టుకోవాలి జాలిరెడ్డిగారు opposition వారిని committees లో వేయడంలేదు అన్నారు. నేను చెప్పినటువంటి కొన్ని committees లో తప్పకుండా opposition వారికి అవకాశము ఇస్తాము అని నేను ఇదివరకు చెప్పాను, ఇప్పుడుకూడా చెప్పుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— Opposition group కు representation ఇవ్వలేదని వారి complaint.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—అదేమీలేదండి. ఎక్కడ district administration లో ఎవరో ఒకవిధంగా ప్రవర్తిస్తున్నారని వారు చెప్పినారు

మిస్టర్ స్పీకర్ :— Committees లో representation ఇవ్వలేదని that was the complaint, ఇక్కడ House లో చెప్పారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— అదేమిలేదండి ఇప్పుడు మన Estimates Committee చూచిన ఇంకొకటి చూచినా, మాకు group అనేది లేదండి. సత్యనారాయణగారు ఏదో హరిజనుల విషయమై చెప్పారు. ఎక్కువ details లోకి పోవడానికి నాకు వ్యవధిలేదు తరువాత గోపాలకృష్ణయ్యగారు receipts కు కూడా audit suggest చేసినారు. ఇదివరకే మేము steps తీసుకొన్నాము. Government have already agreed for the audit of receipts and have requested the Accountant General to undertake the audit, to begin with sales tax. He is getting the staff trained also for the purpose. తరువాత వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ audit సందర్భంలో కూడా

చెప్పారు ముఖ్యంగా నేను Act సందర్భంలోనే చెప్పాను. మన Audit separate wing గా ఉండాలని, ఊరికే general superintendence and control of the Registrar తప్ప, ఊరికే మామూలుగా ఉండకూడదని, ఆ Chief Auditor ఎవరైతే ఉన్నారో, వారిని direct గా recruit చేయాలని, సాధ్యమైనంతవరకు వారిని assist చేసేటటువంటి staff కూడా independent గా ప్రవర్తించాలనే టటువంటిది ఇదివరకే చెప్పాను. మళ్ళీ తిరిగి చెప్పుతున్నాను వరపప్పగారు ఒక తప్పుడు G.O సృష్టించబడిందని చెప్పారు. నిజమే, అది C.I.D. కి refer చేయడం జరిగింది ఆ information వచ్చినతరువాత, దానిపైన తగిన చర్యతీసుకొంటాము ఆవిధంగా G.O. లు సృష్టించేటటువంటి అవకాశము గనుక కలుగజేస్తే అది ప్రమాదమైనటువంటి పరిస్థితులకు దారితీస్తుందని వేరే చెప్పనవసరంలేదు తరువాత, Regional office in the place of Board of Revenue అన్నారు. మేము ఇదివరకే ఆలోచించాము. ఇదివరకు Bombay experiment కూడా try చేయడం జరిగింది Bombay experiment లో Board of Revenue ను Regional offices గా మార్చినారు, మరల Board of Revenue ను చేశారు ఈ రోజున ఉన్న పరిస్థితి Board of Revenue ఉన్నది Regional offices ఉన్నాయి Regional offices ఉన్నంతమాత్రాన staff తగ్గుతుందనిగాని, లేకపోతే ఒక link పోతుందనిగాని ఏమీనాకు ప్రోత్సాహం కలగడంలేదు మనం ఏదో అనుకొంటున్నాము తప్ప మళ్ళీ ఈ staff అంతా తీసుకొనిపోయి, మళ్ళీ Regional offices లో పెద్ద establishment create చేసి మళ్ళీ కలెక్టరు దగ్గరనుండి Regional offices కు, మళ్ళీ అక్కడనుంచి Secretariat కు వస్తే అదేమీ సుళువు అని నేను అనుకోవడంలేదు. ఈ Board of Revenue గురించి మేము చాలాసార్లు ఆలోచించాము. మనకు ఏదైనా satisfactory solution ఉంటేతప్ప, ఉన్నటువంటి instruction ను sentimental reasons తో తీసివేయడం సాధ్యపడదు. We should not stick to that slogan Sir But that must be considered in greater detail, and greater emphasis and then only a decision can be taken. But for the present, Sir, there is no proposal to abolish the Board of Revenue. తరువాత stainless సంగతి నిన్న సభ్యులు చెప్పారు. దీనిసంగతి కూడా విచారిస్తాము. తరువాత జనసంఘ్ activities కు హైదరాబాదులో తబ్బు ఖర్చు కావడంలేదని అన్నారు. నాకు వచ్చిన report బట్టి, 1962—లోతో 18 లక్షలు మనము sanction చేసినప్పుడు 9.68 లక్షలు ఖర్చుఅయిందని కూడా నాకు information వచ్చింది. కాబట్టి హైదరాబాదు corporation కు [illegible]

కంగా ఇస్తున్నటువంటి ఈ 10 లక్షలు ఖర్చు కావేదనేటటువంటి అపోహగాని లేక ఆ అభిప్రాయముగాని ఉండవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో ముఖ్యంగా ఎక్కడ ఏమి ఉన్నప్పటికికూడ, మంచి communal harmony ఉన్నది. దీంట్లో ఇత్తేహాదుల్ ముస్లిమీన్ కానివ్వండి, లేక ఇంకొకటి కానివ్వండి, ఏదైనా ప్రత్యేక మైనటువంటి పరిస్థితుల్లో ఉద్రేక మైనటువంటిపనులుచేస్తే, కఠిన మైన చర్యతీసుకోడానికి ప్రభుత్వం ఏమాత్రం సంకోచించదని చెప్పుచున్నాను. మన రాష్ట్రములో ఇదివరకు ఏదైతే harmony ఉన్నదో దానిద్వారానే మనదేశానికి [illegible]ల్లము. ఈ సందర్భంలోనే, నిన్నగాక మొన్న చేసిన broadcast ను ష్టిలో పెట్టుకొని మనమందరము వ్యవహరిస్తే మనరాష్ట్రానికి ఎంతో గౌరవమని నేను మనవిచేస్తూ, ఏదో religious sentiment నైన, లేక ఏదో లేనిపోని umours ను మనస్సులో పెట్టుకొని, ఏదో ఉద్రేక పరిస్థితులు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టి శేమట్టుకు, అది భరించకూడదని నేను ఖచ్చితంగా మనవిచేస్తున్నాను గోవిందరావుగారు rented houses విషయం గురించి చెప్పారు I shall certainly look into it తరువాత వెంకటేశ్వర్లుగారు grouping of villages చెప్పినారు. మేము ఇదివరకు మొట్టమొదట చెప్పిన ప్రకారంగా, mid term elections అంటే 1964–65లో కూడా elections జరుపుతామని శాసనసభలో వాగ్దానం చేయడం జరిగింది. కనుక మళ్లీ ఈ regrouping of villages కానివ్వండి, creation of villages కానివ్వండి, ఇకపైన ఇప్పుడు తీసుకొనివస్తే, వాటికి చాలాకాలము పడుతుంది సంవత్సరం 1 1/2 సంవత్సరం కూడా వాటి కొరకు ఈ ఎన్నికలు వాయిదా వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అది మంచిది కాదు. మనము మొట్టమొదట, ప్రజానీకానికి శాసనసభకు ఏదైతే హామీఇచ్చామో అది మనము నెరవేర్చుకోవలసిన అవసరం ఉన్నదనేటటువంటిది మనస్సులో పెట్టుకొని ఈ elections జరపాలని చెప్పినాము. నవంబరు వరకు వాయిదా వేయమని కోరుతున్నారు, సుందరయ్యగారు చెప్పారు

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—రీగ్రూపింగులో తగాదా లేనిచోట చేయండి. Disputes ఉంటే అంగీకరించకండి అని చెప్పాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మీరు చెప్పకపోయినా సుందరయ్యగారు చెప్పారు If necessary Panchayat elections could be post-poned అని తమరు (గౌ. సభ్యులు) విన్న చెప్పారు. Postponement అనే సందర్భం arise

కావడంలేదు. మైనింగ్ కార్పొరేషన్ విషయం నిన్న సమాధానం చెప్పలేదుగాని పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు పదేపదే ఈ శాసనసభలో raise చేశారు అవి నోటీసులో పెట్టుకొని తగుచర్యలు తీసుకుంటారనేదానిలో సందేహం లేదు 58 రూలు విషయం చెప్పారు—కొన్ని రాష్ట్రాలలో చేశారని. చేస్తే చేసిఉండవచ్చును దక్షిణాదిన మైసూరులోగాని, మద్రాసులోగాని, కేరళలోగాని, దీనిపైన నిర్ణయం చేయుట జరగలేదు.Two sides of thequestion for and against ఉన్నవి ఇవి ప్రభుత్వం సుదీర్ఘంగా ఆలోచించుకొని తగునిర్ణయం వచ్చేనెలలో తీసుకొంటుందని మనవిచేస్తున్నాను ఈ 40 రోజులుగా ప్రశాంత వాతావరణంలో శాసనసభా చర్చలు జరిపినందుకు అందరినీ అభినందిస్తూ సెలవుతీసుకొంటున్నాను

Mr. Speaker :— The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1964 be read a first time"

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :— Sir, I beg to move: "That the Andhra Pradesh Appropriation Bill, 1964 be read a second time."

Mr. Speaker : — Motion moved.

(Pause)

Mr. Speaker : The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1964 be read a second time."

The motion was adopted.

Mr. Speaker :— I shall now put the clauses to vote of the House. The question is:

"That Clause 2, Schedule, Clause 1 and preamble do stand part of the Bill.

The motion was adopted.

Clause 2, Schedule, Clause 1 and preamble were added to the Bill.

Sri K Brahmananda Reddy:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 1964, be read a third time."

Mr. Speaker —Motion moved

(Pause.)

Mr. Speaker:— The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1964 be read a third time."

The motion was adopted

Mr. Speaker:— The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1964 be read a first time."

The motion was adopted.

Sri K. Brahmananda Reddy:— Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1964 be read a second time."

Mr. Speaker:— Motion moved

(Pause.)

Mr. Speaker.— The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1964 be read a second time"

The motion was adopted.

Mr. Speaker:— I shall now put the clauses to the vote of the House. The question is:

"That Clause 2, schedule, clause 1 and preamble do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, schedule, clause 1 and preamble were added to the Bill.

Sri K. Brahmananda Reddy :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1964 be read a third time.

Mr Speaker :— Motion moved

(Pause.)

Mr. Speaker — The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill 1964 be read a third time.

The motion was adopted

Statistics regarding the business transacted during the meetings held in Feb-March 1964.

Mr. Speaker:— For the information of the Hon. Members, I would like to give the following information :

Number of Days for which the Assembly sat	28
Number of hours for which the Assembly worked	136 hrs. & 18 mts.
Number of starred questions answered	853
Number of supplementaries answered	2441
Number of unstarred questions answered	164
Number of speeches made	
(a) Ministers	85
(b) Congress Members	160
(c) Communist Members	129
(d) Other Members	132
Number of Short notice questions	2
Number of call attention notices (Rule 74)	47
Short discussion on matters of public importance (Rule 70)	2

Half an hour discussion on answers to questions (Rule 62/2)	1
Number of bills passed	4
Composition of the House.	
Congress	179
Communists	57
United Democratic Front	28
Swatantra party	17
National democrats	9
Independents unattached	8
Nominated	1
Vacant	2
	301

House adjourned for want of quorum .. Twice.

1-25 P M The House then adjourned *sine die*.